అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 18-02-2025
సమగ్ర తెలుగు దినపత్రిక

సీఈసీగా జ్ఞానేశ్ కుమార్..

రాష్ట్రపతి ఆమోదంతో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్

ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషి నియామకం

సుప్రీం తీర్పు వచ్చేవరకు ఆగండి : కాంగ్రెస్

వివరాలు 6లో



సంపుటి : 11 సంచిక : 48 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

విదేశీ నిధులు బ్యాన్ చేయాలి

దృఢమైన వైఖరి తీసుకోవటంలో కేంద్రం విఫలం

అమెరికాలో మన పౌరుల పట్ల వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరం



తొక్కిసలాట ఘటనలపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రాజీనామా చేయాలి : సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్

జమ్మూ : దేశం తన ప్రజాస్వామ్య వ్యవస్థలో విదేశీ నిధులను కోరుకోవటం లేదని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్ అన్నారు. దానిని వెంటనే నిషేధించాలని తెలిపారు. యూఎస్‌ఏ నుంచి భారత పౌరులను తరలించటంలో భాగంగా వారి పట్ల అక్కడి యంత్రాంగం ప్రవర్తిస్తున్న తీరుపై ఒక దృఢమైన వైఖరి తీసుకోవటం లో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు విఫలమైందని ...5లో

కలెక్టర్లదే బాధ్యత

ప్రణాళిక ప్రకారమే పంటలకు నీటి సరఫరా చేయాలి

టెలిమెట్రీ ద్వారానే ఏపీ, తెలంగాణ నీటి వాటాల లెక్కింపు : సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



వచ్చే మూడునెలలు అప్రమత్తంగా ఉండండి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ ఇబ్బందులు ఎక్కువగా వస్తాయనీ, వాటన్నింటినీ ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంటలకు నీటి విడుదల విషయంలో జిల్లా కలెక్టర్లే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. పంటల్ని, రైతుల్ని కాపాడాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు. నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు వచ్చే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. సోమవారంనాడిక్కడి కమాండ్ కంట్రోల్‌రూంలో నీటిపారుదలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించి, దానికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లోని నీటి నిల్వలు, వినియోగం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు. వచ్చే మూడునెలల్లో సాగునీటితో పాటు తాగునీటికీ డిమాండ్ పెరుగుతుందని హెచ్చరించారు. దానికితోడు విద్యుత్ వినియోగం కూడా భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్లు వారి స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రణాళికలు తయారు ...5లో

అర్హులందరికీ రేషన్‌కార్డులు

ఎలక్షన్ కోడ్ లేని జిల్లాల్లో ఇచ్చేయండి

పౌరసరఫరాలశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాల్లో వెంటనే కార్డులు ఇచ్చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన వెంటనే ఇతర జిల్లాల్లోనూ సత్వరం రేషన్‌కార్డుల జారీకి ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు, కులగణన సందర్భంగా ఇచ్చిన సమాచారం, గ్రామ సభలు, మీ-సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ వేగంగా పరిశీలించే ప్రక్రియను పూర్తిచేయాలని చెప్పారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. సోమవారంనాడిక్కడి కమాండ్ కంట్రోల్ రూంలో పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ-సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డుల కోసం ఎందుకు రద్దీ ఉంటుందని ఆయన అధికారుల్ని ప్రశ్నించారు. దీనిపై వారు స్పందిస్తూ దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయనీ, ...5లో

త్రిసభ్య బెంచ్‌కి ప్రార్థనా స్థలాల చట్టం కేసు

కొత్త పిటిషన్ల విచారణకు సుప్రీం నిరాకరణ

తదుపరి విచారణ ఏప్రిల్‌కు వాయిదా

న్యూఢిల్లీ : 1991వ సంవత్సరపు ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి దాఖలైన కేసుల విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేసింది. దీనిపై త్రిసభ్య బెంచ్ విచారణ జరుపుతుందని ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి సంజయ్ కుమార్‌తో కూడిన ...13లో



భూ ప్రకంపనలు

గంటల వ్యవధిలోనే ఢిల్లీ, బీహార్, ఒడిశాలో ఘటనలు

వణికిన ఢిల్లీ.. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 4.0గా నమోదు



ఢిల్లీ/పాట్నా : వరుస భూ ప్రకంపనలతో ఉత్తరాది వణికిపోయింది. సోమవారం తెల్లవారు జామున ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది. కొన్ని గంటల వ్యవధిలోనే బీహార్, ఒడిశా రాష్ట్రాల్లోనూ భూప్రకంపనలు సంభవించాయి. మొదటగా ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో ఉదయం 5.36 గంటల ప్రాంతంలో భూకంపం ...13లో

2061 నాటికి భారత్ జనాభా 170 కోట్లు

చైనా జనాభా 120 కోట్లు

2100 నాటికి ఇండియా జనాభా 150 కోట్లకు తగ్గుముఖం

చైనా జనాభా 63 కోట్లకు పరిమితం

ఐక్యరాజ్యసమితి అంచనా

జెనీవా : ప్రపంచ జనాభా ధోరణులపై ఐక్యరాజ్య సమితి(ఐరాస) అంచనాలు విడుదల చేసింది. 2061 నాటికి భారత్ జనాభా 170 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. 2100 నాటికి 150 కోట్లకు తగ్గుతుందని పేర్కొంది. చైనా జనాభా 2061 నాటికి సుమారు 120 కోట్లకు తగ్గుతుందని.. 2100 నాటికి మరింత తగ్గి 63 కోట్లకు పరిమితం అవుతుందని ఐరాస అంచనా వేసింది. చైనా జనాభా 2021 నుంచి క్రమంగా తగ్గుముఖం పట్టినట్టు ఐరాస వెల్లడించింది.

2100 నాటికి చైనా కంటే రెండున్నర రెట్లు ఎక్కువ

2100 నాటికి చైనా జనాభా కంటే భారత జనాభా రెండున్నర రెట్లు ఎక్కువ ఉంటుందని ఐరాస నివేదిక తెలిపింది. మరోపక్క 2024-54 మధ్య ...13లో

ఆ టారిఫ్ సమర్థనీయం కాదు

అదానీ గ్రీన్‌పై లంక అధ్యక్షుడు దిసనాయకే

దేశాన్నీ, కంపెనీని బట్టి ప్రత్యేక సౌకర్యాలు ఉండబోవని స్పష్టీకరణ



కొలంబో : అదానీ గ్రీన్‌కు 8.26 సెంట్ల డాలర్ల అధిక టారిఫ్‌తో ఇంధన ప్రాజెక్టులు కట్టబెట్టడం సమర్థనీయం కాదని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే అభిప్రాయపడ్డారు. పోటీ టారిఫ్ ఆధారిత ఇంధన పెట్టుబడులను ఆయన స్వాగతించారు. ఏదో ఒక కంపెనీకి కానీ లేదా దేశానికి కానీ శ్రీలంక ప్రత్యేక సౌకర్యాలు కల్పించదని స్పష్టం చేశారు. అయితే ఆయన అదానీ లేదా భారత్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. శ్రీలంక పార్లమెంటులో ఆయన సోమవారం బడ్జెట్‌పై ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీలంకలో వివాదాస్పద పునరుద్పాదక ఇంధన ప్రాజెక్టు నుంచి



వైదొలుగుతు న్నామంటూ అదానీ గ్రీన్ సంస్థ ప్రకటించిన కొద్ది రోజులకు అధ్యక్షుడి రూపంలో ఆ దేశం తొలిసారిగా అధికారికంగా స్పందించింది. అదానీ గ్రీన్ సంస్థ తన నిర్ణయాన్ని ఈ నెల 12న శ్రీలంక బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్‌కు ఓ లేఖ ద్వారా తెలియజేసింది. మరో ప్రాజెక్టుకు సంబంధించి ఒక స్థానిక కంపెనీతో ...13లో

ఇసుక అక్రమార్కులపై కఠిన చర్యలు

రీచ్‌లు, స్టాక్ పాయింట్ల వద్ద నిరంతర నిఘా : ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓవర్‌లోడ్, నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుక సామాన్యులకు అందుబాటులో ఉండేందుకు 24 గంటల పాటు బుకింగ్ అందుబాటులో ఉంచామనీ, ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకుని కొంతమంది ట్రాన్స్‌పోర్టర్లు అక్రమాలకు పాల్పడుతున్న నేపథ్యంలో తగు చర్యలు చేపట్టినట్టు వివరించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన బృందాలు ఇసుక రీచ్‌లు. స్టాక్ యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నాయని తెలిపారు. ప్రధాన ఇసుక రీచ్‌లకు వెళ్లే రహదారులను గుర్తించి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సంబంధిత అధికారులు నిత్యం వీటిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఇసుక కాంట్రాక్టర్లు 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెట్టింపు ఆదాయాన్ని పెంచడంలో ప్రభుత్వానికి సహకరించాలనీ, అదే సందర్భంగా నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల నేపథ్యంలో నెల రోజుల్లో టీజీఎండీసీలో ఐటీ సేవలను పూర్తి స్థాయిలో అమల్లోకి తెచ్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదులు చేసేందుకు 98480,94373, 7093914343 నెంబర్లను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.



ఈ నెల 2 నుంచి 12 వరకు రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్లను తనిఖీ చేసి నమోదు చేసిన కేసుల వివరాలు

తనిఖీ చేసిన వాహనాలు	1,222
కేసుల నమోదు	136
వాహనాలు సీజ్	111
డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దు	21
జరిమానా	రూ 14.28 లక్షలు

భారత్ ఎగుమతులు డీలా

జనవరిలో పెరిగిన వాణిజ్య లోటు



వివరాలు 13లో

ఇంటర్ విద్యార్థినిపై అధ్యాపకుడి అసభ్య ప్రవర్తన

కాలేజీ ఎదుట తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన

లెక్చరర్‌ను కాపాడే ప్రయత్నంలో కళాశాల సిబ్బంది!

సదరు లెక్చరర్‌పై గతంలో పలు ఫిర్యాదులు

వెస్ట్ మారేడుపల్లిలోని ఓ కళాశాలలో ఘటన

వివరాలు 13లో

మీ వ్యాఖ్యలు అవాస్తవం

ప్రజలు పని చేయడం లేదనడం సరికాదు

ఉచిత రేషన్‌పైనే మనుగడ సాధ్యమా? : జస్టిస్ గవాయ్‌కి 300 మందికి పైగా ప్రముఖుల లేఖ



వివరాలు 3లో



నిరుద్యోగం అధిక ధరలు



ఇవే మోడీ ప్రభుత్వ అతిపెద్ద వైఫల్యాలు

ఆర్థిక వృద్ధిపై పెదవి విరుపు

సర్కారు విధానాలు బడా వ్యాపారులకే అనుకూలం

అదానీ గ్రూప్‌నకు వత్తాసు.. కేంద్ర సంస్థల దుర్వినియోగం :

'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో భారతీయుల మనోగతం

నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, అధిక ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయని మెజారిటీ భారతీయులు అభిప్రాయపడ్డారు. మోడీ ప్రభుత్వ హయాంలో ఇవే అతి పెద్ద వైఫల్యాలని ఎత్తిచూపారు. ఇండియా టుడే, సీ-ఓటర్ సంయుక్తంగా ఈ నెలలో నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వే ప్రకారం దేశంలో నాలుగింట మూడొంతులకుపైగా ప్రజల నిరుద్యోగ పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నదనో లేదా కొంతమేర తీవ్రంగా ఉన్నదనో కుండబద్దలు కొట్టారు. 55 శాతం మంది చాలా తీవ్రంగా ఉన్నదని చెబితే 21 శాతం మంది కొంత వరకూ తీవ్రంగా ఉన్నదని తెలిపారు. కేవలం ఐదు శాతం మంది మాత్రమే తీవ్రంగా లేదని అన్నారు. సర్వే ప్రకారం ఈశాన్య ప్రాంతంలో 64 శాతం మంది, తూర్పు ప్రాంతంలో 60 శాతం మంది నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉన్నదని స్పష్టం చేశారు. దక్షిణాదిలో 48 శాతం మంది ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ : గత 11 సంవత్సరాల మోడీ పాలనలో అతి పెద్ద వైఫల్యమేమిటని ప్రశ్నించగా 21 శాతం మంది నిరుద్యోగం, అధిక ధరలను ప్రస్తావించారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య ఏమిటని ప్రశ్నిస్తే 24 శాతం మంది నిరుద్యోగాన్ని, 17 శాతం మంది అధిక ధరలు, ద్రవ్యోల్బణాన్ని ఉదహరించారు. రాబోయే ఆరు నెలల్లో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణిస్తుందని లేదా ఇలాగే ఉంటుందని 57 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఈ సంవత్సరం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని కేవలం 34 శాతం మంది మాత్రమే ఆశాభావం వ్యక్తం చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది దినసరి ఖర్చులను భరించడం కష్టంగా ఉన్నదని 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో పాల్గొన్న 64 శాతం మంది నిట్టూర్పు విడిచారు. ఖర్చులు పెరిగినప్పటికీ ఎలాగోలా నెట్టుకొస్తున్నామని 27 శాతం మంది చెప్పారు.

తక్కువ ఆదాయాన్ని పొందుతున్న వారిలో 70 శాతం మంది ప్రస్తుత ఖర్చులను భరించడం కష్టంగా ఉన్నదని వాపోయారు. 82 శాతం మంది యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ పథకానికి మద్దతు ఇవ్వగా 14 శాతం మంది మాత్రమే వ్యతిరేకించారు. ఇది కేంద్ర ...13లో

చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని తెచ్చారు

కేసీఆరే మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఘనంగా కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తెలంగాణ దార్శనికుడు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేదు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుంది. చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించారు" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు ...13లో



దండలు మార్చుకున్న కేసీఆర్ దంపతులు

వివరాలు 5లో

స్పెషల్ డ్రైవ్‌లో 1,771 కేసుల నమోదు

- 21,148 కిలోల బెల్లం, 8,718 లీటర్ల నాటుసారా సీజ్ : ఎక్సైజ్ న్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నాటుసారా కట్టడికి జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నెలరోజుల పాటు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో 1,771 కేసులు నమోదు చేసినట్టు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని అబ్కారీ భవన్‌లో ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీఎఫ్) అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలనే లక్ష్యంతో తెలంగాణలోని 13 జిల్లాల్లోని 23 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా 21,148 కిలోల బెల్లం, 8,718 లీటర్ల నాటుసారా సీజ్ చేసినట్టు వివరించారు. 1,720 మందిని నిందితులను అరెస్ట్ చేసి 1,10,660 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని తెలిపారు. అలాగే 295 వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు రూ.14.99 లక్షల జరిమానాలు విధించినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలపై నిఘాను మరింత పెంచుతున్నట్టు వెల్లడించారు. ఈ మహమ్మారిని అరికట్టడానికి పూర్తి సహకారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ కులానికి అన్యాయం జరగదు

- మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ కులానికి అన్యాయం జరగదని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. వర్గీకరణ అమలు ద్వారా మాదిగ, దాని అనుబంధ కులాల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో అవకాశాలు పెరుగుతాయన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో జరిగిన ఎస్సీ వర్గీకరణపై మాదిగ, మాదిగ అనుబంధ కులాల శాసన సభ్యులు, సంఘాల ముఖ్యనాయకులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుకు రాష్ట్రంలో శ్రీకారం చుట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. మాదిగ సమాజం తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన కులాల్లో అసమానతలు రూపుమాపటానికే ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో శాసనసభ్యులు వేముల వీరేశం, తోట లక్ష్మీ కాంతారావు, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రులు మోత్కుపల్లి నరసింహులు, చంద్రశేఖర్, మాజీ పార్లమెంట్ సభ్యులు పసునూరు దయాకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, ప్రొఫెసర్ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజగల విజయ్ కుమార్, మాదిగ ఉపకులాల ఐక్యవేదిక చైర్మెన్ మేడి పాపయ్య, ప్రజా సంఘాల జేఏసీ నేత గజ్జలకాంతం, ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, కృపాకర్ మాదిగ, మేరీ మాదిగ, తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు గోపి, బుల్లెట్ రాజు తదితర ముఖ్య నాయకులతో పాటు రాష్ట్రంలోని మాదిగ, మాదిగ అనుబంధ కులాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కోర్టుకు కేజ్రీవాల్ గైర్హాజరు



'యమున'పై వ్యాఖ్యల కేసు మార్చి 20కి వాయిదా

సోనీపట్ : యమునా నదీ జలాలు విషతుల్యం అవుతున్నాయంటూ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హర్యానాలోని సోనీపట్ కోర్టుకు సోమవారం హాజరు కాలేదు. కోర్టుకు హాజరు కావాల్సిందిగా న్యాయస్థానం నోటీసు జారీ చేసినప్పటికీ కేజ్రీవాల్‌కు బదులు ఆయన న్యాయవాది భువేష్ మాలిక్ వచ్చారు. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా చేసిన క్రిమినల్ ఫిర్యాదుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తమకు ఎలాంటి ఆధారాలు అందించలేదని మాలిక్ కోర్టుకు తెలిపారు. దీంతో కేజ్రీవాల్ వ్యాఖ్యలకు సంబంధించిన రుజువులు, ఇతర ఆధారాలను ఆయనకు ఓ పెన్ డ్రైవ్‌లో అందజేశారు. యమునా నదీ జలాలను హర్యానా విషపూరితం చేస్తోందని కేజ్రీవాల్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనపై హర్యానా నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆశిష్ కౌశిక్ ఫిర్యాదు చేశారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. కాగా కేసు విచారణను సోనీపట్ కోర్టు మార్చి 20వ తేదీకి వాయిదా వేసింది.

మీ వ్యాఖ్యలు అవాస్తవం



ప్రజలు పని చేయడం లేదనడం సరికాదు

ఉచిత రేషన్‌పైనే మనుగడ సాధ్యమా?
జస్టిస్ గవాయ్‌కి 300 మందికి పైగా ప్రముఖుల లేఖ

న్యూఢిల్లీ : ఉచితాలపై న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. రాజ్యసభ మాజీ సభ్యురాలు, సీపీఐ (ఎం) నేత బృందా కరత్ తప్పు పట్టిన విషయం విదితమే. తాజాగా 300 మందికి పైగా ప్రముఖులు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యలను 300 మందికి పైగా ప్రముఖులు ఖండిస్తూ..ఇది జాతికి సిగ్గుచేటని అభివర్ణించారు.

'ఉచితాల'పై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను 300 మందికి పైగా ప్రముఖులు ఖండిస్తూ బహిరంగ లేఖ రాశారు. వీరిలో హక్కుల కార్యకర్తలు, న్యాయవాదులు, పాత్రికేయులతో పాటు గూడు లేని, అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్న పలు సంఘాల ప్రతినిధులు ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో గృహవసతి లేని పేదల కోసం షెల్టర్లు నిర్మించాలంటూ ఈఆర్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ గవాయ్, జస్టిస్ ఏజీ మసిహ్‌తో కూడిన బెంచ్ విచారణ జరుపుతోంది. ఆ సందర్భంగా జస్టిస్ గవాయ్ ఉచితాలు పరాన్నజీవులను సృష్టిస్తున్నాయని వ్యాఖ్యానించారు. దీనిపై పలువురు ప్రముఖులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ 'ఆయన వ్యాఖ్యలు





న్యాయ వ్యవస్థలో పేదల వ్యతిరేక పక్షపాత ధోరణికి అద్దం పడుతున్నాయి. పట్టణ పేదల్లో గూడు లేని వారు అత్యంత దుర్బలురు. అయితే పట్టణ అనధికారిక ఆర్థిక వ్యవస్థకు వారు వెన్నెముక వంటి వారు. నిర్మాణ పనులు, బరువులు మోయడం, పారిశుధ్య పనులు, వివాహ కార్యక్రమాల్లో క్యాటరింగ్ వంటి కష్టతరమైన విధులు నిర్వర్తిస్తుంటారు' అని వారు ఆ బహిరంగ లేఖలో వివరించారు.

'నిరాశ్రయులను పరాన్నజీవులు అని పిలవడం నిర్దయకు, బండబారిన మనస్తత్వానికి సంకేతం. పౌరులు...ముఖ్యంగా దుర్బలులైన వారి హక్కులు, స్వేచ్ఛను రక్షించే బాధ్యత కలిగిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి నుండి ఈ వ్యాఖ్యలు ఆశించలేదు. బాధితులను నిందించడమో లేదా అవమానించడమో కాకుండా వారి జీవితాలను రక్షించడం సమాజం, ప్రభుత్వ సంస్థల బాధ్యత. నగర నిర్మాతలైన బడుగు జీవుల మరణాలను నివారించే అవకాశం ఉన్నప్పటికీ ఆ పని చేయక పోవడం జాతికి సిగ్గుచేటు' అని ఆ బహిరంగ లేఖలో ప్రముఖులు విమర్శించారు.

ధిక్కార చర్యలు ఎందుకు తీసుకోకూడదు ?

మసీదు కూల్చివేతపై యూపీ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని కుషీనగర్‌లో ఉన్న మదీనా మసీదులో ఓ భాగాన్ని కూల్చివేసిన ఘటనలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై ధిక్కరణ చర్యలు చేపట్టాలంటూ దాఖలైన పిటిషన్‌ను పురస్కరించుకొని సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. గత సంవత్సరం నవంబర్ 13న సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా ముందస్తు నోటీసు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారంటూ పిటిషనర్ ఆరోపించారు. దీనిపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసిహ్‌తో కూడిన బెంచ్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ ఆ ప్రదేశంలో ఎలాంటి కూల్చివేతలు జరపరాదని కూడా ఆదేశించింది. 'పిటిషనర్ల అధీనంలో ఉన్న ప్రైవేటు భూమిలో మసీదును నిర్మించారని చెబుతున్నారు. ఆ నిర్మాణానికి 1999లో మున్సిపల్ అధికారులు అనుమతి మంజూరు చేశారు. మసీదు నిర్మాణానికి అధికారులు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని 2006 ఫిబ్రవరి 12న హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవి అమలు కాలేదు. కాబట్టి మున్సిపల్ అధికారులు ఇచ్చిన అనుమతులు ఇప్పటికీ అమలులోనే ఉన్నాయి' అని సుప్రీంకోర్టు తన ఆదేశాలలో తెలిపింది. 'ఫిర్యాదు ఆధారంగా సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ విచారణ జరిపారని ఫిర్యాదుదారు చెబుతున్నారు. అనుమతించిన ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరిగిందని మెజిస్ట్రేట్ తన విచారణలో తేల్చారు. అనుమతి లేని నిర్మాణాలను పిటిషనర్లే స్వయంగా తొలగించారని కూడా ఆయన గుర్తించారు' అని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ మసీదును కూల్చారని సుప్రీంకోర్టు నిర్ధారించింది. ఇందుకు బాధ్యులైన వారిపై ఎందుకు కోర్టు ధిక్కార చర్యలు చేపట్టకూడదో చెప్పాలంటూ రెండు వారాల సమయం ఇచ్చింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేంత వరకూ నిర్మాణాన్ని కూల్చివేయరాదని ఆదేశించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ కూల్చివేతకు సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి నోటీసు ఇవ్వలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇది కోర్టు ధిక్కారమే అవుతుందని చెప్పారు. పోలీసులు, అధికారులు కూల్చివేతలు జరపడానికి ముందు విచారణ జరిపిన సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్‌ను బదిలీ చేశారని తెలిపారు.

చరిత్రలో అతిపెద్ద స్కాం

యూఎస్‌ఎయిడ్‌పై ప్రధాని మోడీ సలహాదారు ఘాటు వ్యాఖ్యలు
డోజ్ ఇండియా ఓటర్ ఫండ్ ప్రకటనపై కౌంటర్

న్యూఢిల్లీ : యూఎస్‌ఎయిడ్ ఏజెన్సీపై ప్రధాని మోడీ సలహాదారు సంజీవ్ సన్యాల్ ఘాటుగా స్పందించారు. మానవ చరిత్రలో అది అతిపెద్ద స్కాం అని అభివర్ణించారు. 'భారత్‌లో ఓటింగ్ పెరుగుదల'కు ఉద్దేశించిన 21 మిలియన్ డాలర్ల యూఎస్ ఫండ్స్‌ను రద్దు చేస్తున్నట్టు యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్) ఇటీవల తెలిపిన విషయం తెలిసిందే. దీనికి స్పందనగానే ప్రధాని సలహాదారు పైవిధంగా స్పందించారు. డోజ్‌కు ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్ నేతృత్వం వహిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ వచ్చిన తర్వాత ఈ డోజ్‌కు యూఎస్‌ఎయిడ్ టాప్ టార్గెట్‌గా ఉన్నది.

భారత్‌లో ఓటింగ్‌ను పెంచే నిధులుగా చెప్పబడిన యూఎస్ ఫండ్స్ రద్దు విషయం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మెడకు చుట్టుకుంటున్నది. భారతదేశ ఎన్నికల ప్రక్రియలో విదేశీ శక్తుల జోక్యాన్ని ఇది తెలియజేస్తున్నదనే పలు ఆరోపణలు కేంద్రంపై వచ్చాయి. దీంతో ఈ అంశంపై బీజేపీ స్పందిస్తోంది. డోజ్ వ్యాఖ్యలను కొట్టి పారేస్తున్నది. అందులో నిజం లేదని అంటున్నది. ఇప్పుడు ప్రధాని మోడీ ఎకనామిక్ అడ్వైజరీ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్న సంజీవ్ సన్యాల్ స్పందించారు. 21 మిలియన్ డాలర్ల నిధులు భారత్‌లో ఎవరికి అందాయో తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. అలాగే, బంగ్లాదేశ్‌కు అందాయని చెప్పబడుతున్న 29 మిలియన్ డాలర్లు, నేపాల్ 'ఆర్థిక సమాఖ్య' మెరుగుదలకు ఖర్చు చేశామన్న 29 మిలియన్ డాలర్ల సాయం గురించి కూడా ఆయన ప్రశ్నించారు.

ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. భారత్‌తో సానుకూలంగా వ్యవహరిస్తారనే ఆశలను బీజేపీ పెట్టుకున్నది. కానీ వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. పౌరసత్వం, వలసదారులు, టారీఫ్‌ల హెచ్చరికలతో వాణిజ్యం, నిధుల సహాయంపై డోజ్ వ్యాఖ్యలు.. ఇలా ట్రంప్ తీసుకున్న ప్రతి నిర్ణయమూ భారత్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.





అమెరికాను ముంచెత్తిన భారీ వర్షాలు
9 మంది మృతి

కెంటుకీ : అమెరికా భారీ వర్షాలతో అతలాకుతలమైంది. వరదలు కారణంగా ఇప్పటి వరకు 9 మంది చనిపోయారు. కెంటుకీలో కార్లు నీటిలో చిక్కుకుని మునిగిపోవడంతో అత్యధికంగా ప్రాణనష్టం జరిగింది. ఈ ఘటనపై కెంటుకీ గవర్నర్ ఆండీ బెషీర్ మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వందలాది మందిని రక్షించాల్సి ఉందని అన్నారు. తల్లి, ఏడేండ్ల బిడ్డతో సహా ఎక్కువ మంది మరణాలు కార్లు వరద నీటిలో చిక్కుకోవడం వల్ల సంభవించాయని బెషీర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలెవరూ రోడ్లపైకి రావొద్దని గవర్నర్ కోరారు. తుపాను వలన దాదాపు 39,000 ఇండ్లకు విద్యుత్తు సరఫరాను నిలిచిపోయిందని తెలిపారు. మరికొన్ని ప్రాంతాలలో కఠినమైన గాలులు అంతరాయం ఏర్పడవచ్చని బెషీర్ హెచ్చరించారు. కెంటుకీ, టేనస్సీలోని కొన్ని ప్రాంతాల్లో 15 సెంటీమీటర్ల వర్షం కురిసిందని నేషనల్ వెదర్ సర్వీస్ సీనియర్ ఫోర్కాస్టర్ బాబ్ ఒరావెక్ తెలిపారు. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. భారీగా గాలులు వీచడంతో ఆస్తులు ధ్వంసమయ్యాయి.

రాష్ట్రాలదే బాధ్యత | మాకు సంబంధం లేదు

ఆర్టీఐ దరఖాస్తుకు ఎన్ఎంసీ సమాధానం
స్టైఫండ్ చెల్లించని ప్రయివేటు మెడికల్ కాలేజీల విషయంలో కమిషన్ తీరిది



న్యూఢిల్లీ : అండర్‌గ్రాడ్యుయేట్ ఇంటర్న్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెంట్స్, సీనియర్ రెసిడెంట్స్‌కు ఉపకార వేతనాలు(స్టైఫండ్) చెల్లించని ప్రయివేటు మెడికల్ కాలేజీల విషయంలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నది. ఈ విషయంలో ఎన్ఎంసీ భారాన్నంతా రాష్ట్రాలపై నెట్టి చేతులు దులుపుకుంటున్నది. దీంతో ఎన్ఎంసీ తీరు వివాదాస్పదమవుతున్నది.

విద్యార్థులకు 198 మెడికల్ కాలేజీలు, ఇన్‌స్టిట్యూట్‌లు ఇలా స్టైఫండ్‌లు చెల్లించలేదు. ఈ అంశంలో దాఖలైన ఆర్టీఐ దరఖాస్తుకు ఎన్ఎంసీ స్పందించింది. ఈ విషయంలో మెడికల్ కాలేజీలు, ఇన్‌స్టిట్యూట్‌లు ఎక్కడ ఉంటే అక్కడి రాష్ట్రాలదే బాధ్యత అని వివరించింది. విద్యార్థులకు స్టైఫండ్ చెల్లింపులతో పాటు ఏదైనా నిబంధన ఉల్లంఘన జరిగితే, తప్పు చేసిన మెడికల్ కాలేజీపై చర్యలు తీసుకోవచ్చని ఎన్ఎంసీ నిబంధనలు చెప్తున్నాయి. ఉల్లంఘించిన సదరు సంస్థ అక్రిడిటేషన్ నిలుపుదల, ఐదేండ్ల పాటు రద్దు, రూ.కోటి పెనాల్టీని విధించొచ్చు. అయినప్పటికీ, ఎన్ఎంసీ ఈ బాధ్యతను రాష్ట్రాలపై నెట్టివేయటంపై సర్వత్రా చర్చనీయాంశమవుతున్నది. కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి నడ్డా సైతం ఇదే విషయాన్ని చెప్పారు. రెసిడెంట్లకు స్టైఫండ్‌లు చెల్లించే బాధ్యత రాష్ట్రాలదే అని అన్నారు. చెల్లింపులు జరగని విషయాన్ని రాష్ట్రాల దృష్టికి తీసుకొస్తే, అవి దానిపై చర్యలు తీసుకుంటాయని ఆయన చెప్పటం గమనార్హం. ఆర్టీఐ దరఖాస్తును డాక్టర్ కె.వి బాబు వేశారు. దీనికి ఎన్ఎంసీ ఈనెల 10న స్పందించింది. "ఎన్ఎంసీ అనేది ఒక నియంత్రణ సంస్థ. ఇది కాలానుగుణంగా మార్గదర్శకాలు, నిబంధనలను విడుదల చేస్తుంది" అని వివరించింది. వాటిని అమలు చేసే బాధ్యత మెడికల్ కాలేజీలు కేంద్రీకృతమై ఉన్న రాష్ట్రాలదేనని పేర్కొన్నది. అయితే, స్టైఫండ్‌కు సంబంధించిన సమాచార సేకరణ ప్రక్రియ కొనసాగుతున్నదని వివరించింది.

గత నవంబర్‌లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్ఎంసీ.. 115 ప్రభుత్వ, 83 ప్రయివేటు కాలేజీల, ఇన్‌స్టిట్యూట్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయినప్పటికీ.. ఈ నోటీసులకు మెడికల్ కాలేజీలు స్పందించలేదు. ఇటు.. వాటిపై ఎలాంటి చర్యలనూ తీసుకోకపోవటం గమనార్హం. ఇప్పుడు రాష్ట్ర యంత్రాంగాలదే బాధ్యత అని ఎన్ఎంసీ చెప్తున్నదని కేరళకు చెందిన డాక్టర్ కె.వి బాబు అన్నారు.

రెండు వేల మందికి స్టైఫండ్ అందలే

ఎన్‌హెచ్ఆర్సీ ఆదేశాల ప్రకారం..

2023లో యూజీ, పీజీ విద్యార్థులకు అందిన ఉపకార వేతనాల మొత్తాన్ని నిర్ధారించటానికి ఎన్ఎంసీ సర్వే నిర్వహించింది. అయితే, మొత్తం 7000 మంది పీజీ విద్యార్థులకు గానూ 2000 మందికి స్టైఫండ్ అందలేదని ఈ సర్వేలో తేలింది. ఇందులో అధికంగా ప్రయివేటు కాలేజీల నుంచేనని వెల్లడైంది.

- 1228 మందిని.. వారు పొందిన ఉపకారవేతనాలను తిరిగి ఇచ్చేయాలని కాలేజీ యాజమాన్యాలు అడిగినట్టు ఈ సర్వేలో తేలింది.



డేటా ఆధారిత పాలనకు ఎంవోయూ

భట్టి సమక్షంలో ఒప్పందం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

2019-2024 మధ్య జరిగిన సహకారాన్ని కొనసాగిస్తూ, తెలంగాణలో డేటా ఆధారిత పాలన బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన వ్యయాల పనితీరును మెరుగుపరచడంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు, సీఈజీఐఎస్ ఫౌండేషన్‌తో వచ్చే ఐదేండ్లగాను అవగాహన ఒప్పందాన్ని(ఎంవోయూ) పునరుద్ధరించారు. ఈ సమావేశం సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకష్ణారావు, ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెంటర్ ఫర్ ఎఫెక్టివ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కార్తీక్ మురళీధరన్, ప్రాజెక్టు డైరెక్టర్ హరినారాయన్, ప్లానింగ్ డైరెక్టర్ ఓం ప్రకాష్ అవగాహన ఒప్పందం (ఎంఓయూ) పై సంతకాలు చేశారు. సీఈజీఐఎస్ ప్రాథమికంగా రాష్ట్ర ఆదాయం పెంచడంలో విశ్లేషణాత్మక మద్దతు అందిస్తుంది. అంతేకాకుండా, సీజీఎస్ విద్యుత్ వినియోగ సమర్థతను విశ్లేషించడంలో కూడా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వనుంది. దీనిలో భాగంగా సరఫరా వ్యయాన్ని తగ్గించడం, విద్యుత్ కొనుగోళ్ల అగ్రిమెంట్ల సమర్థతను పెంచడం, చివరి వినియోగదారుల కోసం సమర్థవంతమైన విద్యుత్ వినియోగం అందించడానికి తోడ్పడనుంది. 2019 నుంచి సీఈజీఐఎస్ ఫౌండేషన్ తెలంగాణ ప్రభుత్వ ప్రణాళిక, ఆర్థిక విభాగాలతో పాటు విద్య, మహిళాభివద్ధి, శిశుసంక్షేమం, వ్యవసాయం తదితర విభాగాలతో కలిసి, పాలనా పరిష్కారాలను రూపొందించి, సమర్థవంతమైన పాలనను బలోపేతం చేయడంలో సహకరించింది. సీఈజీఐఎస్ ఫౌండేషన్ ప్రస్తుతం తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఢిల్లీ, అస్సాం ప్రభుత్వాలతో కొన్ని భారత ప్రభుత్వ సంస్థలతో సహకరించి పెద్దఎత్తున పాలన సంస్కరణలను తీసుకురావడంలో సహాయపడుతున్నది. ఈ క్రమంలో రాబోయే ఐదేండ్లకుగాను సంయుక్తంగా పనిచేయాలని ఆర్థిక ప్రణాళిక శాఖ అధికారులు సీఈజీఐఎస్ బందం సభ్యుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

సోషలిజమే ప్రత్యామ్నాయం

నిరంకుశ, హిందూత్వ, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతతత్వ ఎజెండాను నిరసించాలి
- లౌకిక, ప్రజాస్వామిక శక్తులు, వామపక్షాల ఐక్యత చాటాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

దేశానికి సోషలిజమే ప్రత్యామ్నాయమని చాటిచెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు ఆ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతతత్వ అజెండాకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. లౌకిక, ప్రజాస్వామిక శక్తులను కూడదీసి వామపక్షాల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో సోమవారం నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పోతినేని, నున్నా మాట్లాడారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల మతతత్వ అజెండాకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్‌కు సహకరించాలని సూచించారు. నయా ఉదారవాద విధాన వైఖరి, హిందూత్వ మతతత్వంతో రాజీపడే విషయాల్లో కాంగ్రెస్‌తోనూ విభేదించాలన్నారు. వామపక్ష ఐక్య కార్యాచరణ, ఉమ్మడి వేదికలను బలోపేతం చేయాలని తెలిపారు. ప్రజాసంఘాలను సైతం బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. రాజకీయ, సైద్ధాంతిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్ఎస్ఎస్, హిందూత్వ శక్తుల కార్యకలాపాలను ఎదుర్కోవటంపై మరింత దృష్టి సారించాలన్నారు. కులాలు, ఉప కులాల్లో పటిష్టం అయ్యేందుకు ఆర్ఎస్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంత పేదల పక్షాన నిలబడి స్థానిక సమస్యలపై ఫలితాలు వచ్చే వరకూ ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆధునిక వస్తు ఉత్పత్తి రంగ కార్మికులు, కీలక రంగాలను సంఘటితం చేయాలన్నారు. కుల, లింగ వివక్ష, అణచివేతలు, సామాజిక సమస్యలపై వర్గ ఉద్యమాలను సమ్మిళితం చేయడంపై దృష్టి సారించాలన్నారు. మహిళా, గిరిజన, దళిత, విద్యార్థి, యువజన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఉద్యమాలకు రూపకల్పన చేయాలని తెలిపారు. ఎన్నికల పొత్తులు, అవగాహనల పేరిట పార్టీ స్వతంత్ర అస్థిత్వం కోల్పోకుండా కార్యకలాపాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, సీనియర్ నాయకులు అలవాల నాగేశ్వరరావు, శాఖల సభ్యులు పాల్గొన్నారు.

ఈ-కార్ రేస్ కేసులో..

ఎఫ్ఈఓ సీఈఓను ప్రశ్నించిన ఏసీబీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో భాగస్వామిగా ఉన్న విదేశీ సంస్థ ఫార్ములా ఈ-ఆఫీస్(ఎఫ్ఈఓ)కు చెందిన సీఈఓ జెఫ్ డాట్‌ను ఏసీబీ అధికారులు సోమవారం ప్రశ్నించారు. లండన్‌లో ఉన్న జెఫ్ డాట్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏసీబీ అధికారులు విచారించారు. నెల క్రితం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఏసీబీ అధికారులు జెఫ్‌కు నోటీసులు పంపించారు. అయితే, ఆ సమయంలో తాను ఆఫీసు కార్యకలాపాలతో బీజీగా ఉన్నాననీ, నెల సమయం కావాలని జెఫ్ ఏసీబీ అధికారులను కోరారు. ఆయన రావటానికి ఆలస్యమవుతున్న నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెఫ్‌ను విచారించాలని కోర్టు అనుమతి తీసుకొని ఏసీబీ సిద్ధమైంది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆన్‌లైన్‌లో విచారణకు జెఫ్ హాజరు కావటంతో అధికారులు విచారణను ప్రారంభించారు. ముఖ్యంగా, ఫార్ములా ఈ-కార్ రేసింగ్ నిర్వహణలో చోటు చేసుకున్న నిబంధనల ఉల్లంఘనలతో పాటు ఇతర ఒప్పందాలపై జెఫ్‌ను అధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. అంతేగాక, ఎఫ్ఈఓ సంస్థ బీఆర్ఎస్ పార్టీకి దాదాపు రూ.45 కోట్ల విలువ గల ఎలక్టోరల్ బాండ్లను ఏ విధంగా సమకూర్చింది? అందుకు బీఆర్ఎస్ నుంచి ఏమైనా ఒత్తిడిలు వచ్చాయా? మొదలైన ప్రశ్నలు కూడా ఏసీబీ సంధించినట్టు సమాచారం. వీటికి ఆన్‌లైన్‌లో జెఫ్ ఇచ్చిన సమాధానాలను, విచారణను ఏసీబీ అధికారులు రికార్డు చేసినట్టు తెలిసింది. అవసరమైతే, మరోసారి విచారిస్తామనీ, అందుకు అందుబాటులో ఉండాలని జెఫ్‌ను అధికారులు కోరినట్టు సమాచారం.

సంపాదకీయం

ఐక్యతంటే...



భిన్నత్వంలో ఏకత్వం ఉంటుందనే సత్యాన్ని హిందూ సమాజం విశ్వసిస్తుంది అంటూనే, ఆరెస్సెస్ ఛీఫ్ మోహన్ భగవత్ 'హిందూ సమాజం ఐక్యంగా ఉండాలి' అని ఉద్బోధ చేస్తున్నారు. కుల, మత, భాషా, సాంస్కృతిక పరంగా వైవిధ్యభరితమైన దేశం మనది. ఇంత భిన్నత్వంలో అందరిని ఐక్యంచేసే ఏకాత్మకతే "భారతీయత"! కానీ, మోహన్ భగవత్ వ్యాఖ్యలు నేడు ఆ ఐక్యతకే విఘాతం కల్గిస్తున్నాయి. "మతమనేది వ్యక్తిగతం. దాన్ని వీధుల్లోకి, విమర్శల్లోకి తీసుకురాకండి." అని దేశ సర్వోన్నత న్యాయస్థానం గతంలో గట్టిగా నిర్దేశించినా వాటిని ఇలాంటి నేతలు పట్టించుకున్న పాపాన పోలేదు.అందుకే ఆర్ఎస్ఎస్ ఛీఫ్ నోట తరచూ ఇలాంటి మాటలే దొర్లుతున్నాయి." గడప లోపలే మతం, కులం

> విశ్వాసాలను, భక్తిని, మతాన్ని ఆసరా చేసుకుని కొందరు ఆధిపత్య రాజకీయ ప్రయోజనాల కోసం వైరుధ్యాలను సృష్టించి, విద్వేషాలకు పాల్పడే వారు పెరుగుతున్నారు. నేడు మనదేశంలో ఇది అత్యంత ప్రమాదస్థాయికి చేరుకున్నది. ఇది ఇండియా హేట్ ల్యాబ్ నివేదిక తెటతెల్లం చేసింది. 2024లో దేశంలో 1,165 విద్వేష ప్రసంగాలు ఇచ్చారని, 2023 కంటే 74 శాతం అధికమని ఈ నివేదిక పేర్కొన్నది. ముస్లింల తర్వాత క్రైస్తవులు లక్ష్యంగానే ఈ విద్వేష ప్రసంగాలు చేసినట్టు ఇండియా హేట్ ల్యాబ్ వెల్లడించింది. బీజేపీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో వీటి సంఖ్య ఘననీయం అని స్పష్టం చేసింది.

గడప దాటితే మనమంతా హిందువులం" అని వల్లె వేస్తూనే...'భిన్నత్వంలో ఏకత్వం ఉందని విశ్వసిస్తున్నాము' అనడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం. ఇలా చెప్పడమంటే కుల,మత విద్వేషాన్ని చిమ్మడమే.

మత స్వేచ్ఛ కలిగిన దేశాన మత విద్వేషం రెచ్చగొట్టటం, దేవుళ్లను ముందు పెట్టి ప్రజలను విభజించటం సహించ రాదని డెబ్బయి ఐదేండ్ల స్వాతంత్య్రం తర్వాత కూడా మళ్లీ మళ్లీ చెప్పుకోవాల్సి రావటం అత్యంత విషాదం. గత పదేండ్ల నుండి మతం పేరుతో జరుగుతున్న అనేక సంఘటనలు మానవత్వానికి, మన రాజ్యాంగ విలువలకి పెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. హత్యలు, లైంగికదాడులు, దాడులు, దహనాలూ, సాంస్కృతిక పరమైన వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్న చర్యలూ సమాజాన్ని కలవర పెడుతున్నాయి.విద్వేష పూరిత వాతావరణాన్ని కొందరు ఎందుకు సృష్టిస్తున్నారంటే కొన్ని అంశాల్లో ప్రజల దృష్టిని మరల్చేందుకు అని అన్నది నూటికి నూరు శాతం యదార్థం. అసలు విషయమంతా అందులోనే ఉంది. సమాజంలోని మానమంతా ఒక్కటే. మనకు కావాల్సింది సమతా ధర్మం. ఎవరు ఏ మతాన్ని విశ్వసిస్తారు. ఏదేవుడ్ని పూజిస్తారన్నది వ్యక్తిగతం. అది ఇంటి లోపలే వుండాలి. గడప దాటితే మనమంతా భారతీయులం. ఎవరి స్వేచ్ఛవారిది. కాదనే హక్కు ఎవరికీ లేదు. అసలైన దేశభక్తి మనషులను మనుషులుగా ప్రేమించడంలో ఉంది.

'అన్నదమ్ములవలెను జాతులు మతములన్నీ మెలగవలెనోయి' అని వందేండ్ల కిందటే మహాకవి గురజాడ చెప్పిన మాటలు ఇంకా మతోన్మాదుల బుర్రకెక్కలేదు.ఒకవైపు ప్రజలు ఆకలి, దారిద్ర్యం, అనారోగ్యం, ఉపాధి లేమితో ఇక్కట్లు పడుతుంటే, పెరుగుతున్న ధరలతో జీవనం కష్టసాధ్యమవుతుంటే, వారి సమస్యలను పరిష్కరించాల్సిన అధికారగణం, వారి దృష్టి మరల్చి భావోద్వేగాలను రెచ్చగొట్టి తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. అందుకోసం ప్రజలను విభజిస్తున్నారు. ద్వేషం అనేది దేవునిలో ఉండదు. అధికార దాహంలో ఉంటుంది. తోటి మనుషుల హృదయాలను గాయపరిచేవాడు, వారిని హతమార్చే రాక్షస హృదయుడు దేవుని భక్తుడు ఎలా కాగలుగుతాడు! ఈ పరివారపు మదినిండా విద్వేషమే కాని ప్రేమకు, భక్తికి తావేవుండదు. అన్యాయాలు, అమానవీయతలు కొనసాగుతూనే ఉంటాయి. సామాన్య ప్రజలు సమిధలవుతూనే ఉంటారు.

ఈ 21వ శతాబ్దంలో మతం పేరుతో ఎక్కడికి పోతున్నాం మనం! దేశం లౌకిక, సౌభ్రాతృత్వ దేశంగా ఉండాలని దేశ రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. దేశ సమగ్రతను కాపాడుకోవాలని, భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలు ఉన్న దేశాన్ని ప్రజాస్వామ్య విలువలతో నిలుపుకోవాలని, అందుకు ప్రభుత్వాలు పూనుకోవాలన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ఇలాంటి నేతల చెవికి ఎప్పుడు ఎక్కుతాయో ఏమో. నిజమైన భక్తి భావన గల వారిలో మూఢత్వాలు, విద్వేషాలు, మత దురహంకారాలు కనపడవు. ఇంకా అనేక సందర్భాల్లో మతాలకతీతంగా పరస్పర సహాయ సహ కారాలు అందించుకున్న ఘటనలే చాలా ఉన్నాయి.కాబట్టి గుర్తించాల్సిన అంశమేమంటే... విశ్వాసాలను, భక్తిని, మతాన్ని ఆసరా చేసుకుని కొందరు ఆధిపత్య రాజకీయ ప్రయోజనాల కోసం వైరుధ్యాలను సృష్టించి, విద్వేషాలకు పాల్పడే వారు పెరుగుతున్నారు. నేడు మనదేశంలో ఇది అత్యంత ప్రమాదస్థాయికి చేరుకున్నది. ఇది ఇండియా హేట్ ల్యాబ్ నివేదిక తెటతెల్లం చేసింది. 2024లో దేశంలో 1,165 విద్వేష ప్రసంగాలు ఇచ్చారని, 2023 కంటే 74 శాతం అధికమని ఈ నివేదిక పేర్కొన్నది. ముస్లింల తర్వాత క్రైస్తవులు లక్ష్యంగానే ఈ విద్వేష ప్రసంగాలు చేసినట్టు ఇండియా హేట్ ల్యాబ్ వెల్లడించింది. బీజేపీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో వీటి సంఖ్య ఘననీయం అని స్పష్టం చేసింది.

వీటి ఫలితాలు అత్యంత అమానవీయంగా ఉంటున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతీయ సామాజిక విలువలను ధ్వంసం చేయపూనుకుంటున్నాయి. వైయక్తిక విశ్వాసాలను, భక్తిని రాజకీయాల్లోకి తీసుకొచ్చి సమాజంలో ఉన్న ఐక్యమత్యాన్ని, సహనాన్ని విచ్ఛిన్నం చేయచూస్తున్న వారి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. విద్వేషాలను నిలదీయాలి, నిలువరించాలి.

విద్యలో మార్పులకు కొన్ని సూచనలు

రాష్ట్ర విద్యారంగంలో ఎంతో అభివృద్ధి కావాల్సిన అవసరం ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మార్పులు చేయడానికి, నవీకరించడానికి ఒక విద్యాకమిషన్ ఏర్పాటు చేసింది. దానికి ఛైర్మన్‌ను కూడా నియమించింది. ఇది మంచి పరిణామం. అయితే ప్రభుత్వ విద్యారంగం దశాబ్దాలుగా వెనుకబాటు గురవుతూనే వుంది. ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించకపోవడం, ప్రయివేటు విద్యపట్ల వారు ఆసక్తి చూపించడం, సర్కార్ సరిగా దృష్టి పెట్టకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. పాఠశాల అనగానే ఓ బందీఖానా అనే విధానం ముందు విద్యార్థుల మెదళ్ల నుంచి పోవాలి. దానికి ప్రాథమిక పాఠశాలల్లో పూర్వవిద్య వికాస కాలంగా ఉండాలి. సమీపంలో ప్లే స్కూల్ అత్యంత పరిశుభ్రమైన పరిసరాల్లో ఏర్పాటు చేయాలి. దీనిలో కేవలం ఆటాపాటలతో విద్యపట్ల ఆసక్తిని పెంచే విధంగా చూడాలి.

ఇక ఏడో తరగతి వరకు అన్ని రకాల విషయ పరిజ్ఞానం సబ్జెక్టుల వారిగా ఉంచుతూనే ఎనిమిది నుండి సామాన్య శాస్త్రాల అధ్యయనమా? సాంఘిక శాస్త్రాల అధ్యయనమా? అనే విధంగా ఎంపిక చేసుకునే వెసులుబాటుతో బోధన ఉండాలి. రెండూ ఇష్టమైన వారు రెండూ నేర్చుకొనేలా బోధన ఉండాలి. ఇష్టంలేని వారు తాము ఏదో ఒక



రంగంలో కొనసాగవచ్చును. అదేవిధంగా వృత్తి విద్యా బోధన కూడా 8వ తరగతి నుండే మొదలు కావాలి. అంటే పై రెండు ఎంపికలు ఇష్టం లేని వారు కూడా ఉంటారు, వారికి వారు ఇష్టపడుతున్న రంగం వీడియోగ్రఫీ, ఎడిటింగ్, కెమెరా, ఆర్ట్, డైరెక్షన్ ఏదైనా కావచ్చు, అనేక రకాల అంశాలు పాఠశాల స్థాయి నుండే ఎంపికల ప్రాధాన్యతకు వీలుండాలి. అప్పుడు పాఠశాలల నుండి వెళ్లిపోవాలనే ఆలోచన రాదు. ఇక క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారు కూడా ఎనిమిదో తరగతి నుండే వారికి ఇష్టమైన క్రీడను ఎంపిక చేసుకుని,సాంఘిక శాస్త్రాల విభాగం, లేదా సామాన్య శాస్త్రాల విభాగంగానీ, ఎంచుకుని పాఠశాల విద్యను పూర్తి చేయవచ్చు.ఇక ఇంటర్ విద్య పాఠశాలల ప్రాంగణంలోనే కొనసాగాలి. అప్పుడే డ్రాపౌట్స్ తగ్గుతారు.పాఠశాలల పిల్లలందరూ కలిసి ఆవిష్కరణలు, ప్రయోగాలు చేసుకోవడానికి, ఆలోచనలు పంచుకోవడానికి మండలానికి ఒక సైన్స్ సెంటర్ ఆధునిక హం గులతో ఉండాలి. దీనిద్వారా గ్రామాల్లో సైంటిఫిక్ టెంపర్ పెరగడానికి దోహదకారిగా పనిచేస్తుంది.

పాఠశాలలో ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డుల ద్వారా మెరుగైన బోధన చేసే వారి పాఠాలను లైవ్ స్ట్రీమ్ ద్వారా ప్రసారం చేయవచ్చు. అదేవిధంగా బోధనలో మాస్టర్ గురుస్‌ను టీచర్ గుర్తించి వారి పాఠశాలలో లేదా కళాశాలలో క్లిష్టమైన అంశాలను చెప్పించవచ్చు.ఇంకా అందుబాటులో నిపుణ కార్యక్రమం అంటే ఒక పాఠశాల నుండి ఇంకో పాఠశాలకు లేదా కళాశాలలో ఒక నిపుణుడు ఉన్నాడనుకొంటే అదే అందుబాటులో ఉన్న జ్ఞాన పరిధి నామకరణం చేయవచ్చును. వారి సేవలకు ఒక ప్రశంస కొద్దిగా గుర్తింపు ఇస్తే ముందుకు వచ్చేవారు ఉంటారు. కొద్దిపాటి ప్రోత్సాహం చాలు ఎన్నోమార్పుల కోసం!

అలాంటివే ఉన్నత విద్యారంగంలో కూడా కొన్ని మార్పులు చేయాల్సి ఉంది. డిగ్రీ కళాశాలలను యూనివర్శిటీలు ఉన్నచోట డిగ్రీ క్యాంపస్‌లను కూడా యూనివర్శిటీ ప్రాంగణాల్లోఉండాలి. దీని ద్వారా డిగ్రీ విద్యార్థులు కూడా తమ తదుపరి పరిశోధన లేదా ఇతర రంగాల్లో స్థిరపడే విధంగా ఆస్కారం ఉంటుంది. గతంలో ఉన్నవి కావచ్చు కోఠి మహిళా కళాశాల ఇదే మాదిరి ఉస్మానియా, కాకతీయ మొదలగు చోట్ల డిగ్రీని కూడా యూనివర్శిటీ ప్రాంగణాల్లోకి తేవాలి.మెడికల్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు ఒకే ప్రాంగణంలో ఉండాలి. ఉస్మానియా లాంటి యూనివర్శిటీలలో మెడికల్ కళాశాల కూడా ఉండాలి. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీరింగ్, మెడికల్ రంగాలలో అనుసంధానత పెరుగుతుంది. ఆవిష్కరణలు కూడా శాస్త్రాల సమన్వయం పెంపొందుతుంది.ఇప్పుడున్న గురుకులాలు పూర్తి రెసిడెన్షియల్ పద్ధతిలో ఉన్నాయి. వీటిలో సెమి రెసిడెన్షియల్ విధానం కూడా ఉండాలి. పిల్లల ఇష్టాన్ని బట్టి బోర్డర్ /నాన్ బోర్డర్ లాగా కొద్ది రోజులు బోర్డర్ లాగా కూడా ఉండాలి. కుటుంబంలో ఉండే సమస్యలను బట్టి విద్యార్థులు ఎంచుకునే వీలుండాలి. అంతేగాకుండా పాఠశాలలో ఓపెన్ లైబ్రరీ వుండాలి. అంటే పుస్తకాలు చదివే వీలుండాలి. పుస్తకాలను అడిగి తీసుకోవడం ఒక రకమైతే వాళ్లకు నచ్చిన పుస్తకం చది వేలా ఉండాలి. ఇంకా ప్రపంచ సాహిత్యం అందుబాటులో ఉండాలి. పోయెట్రీ, ఆర్ట్ క్లబ్‌లు ఉండాలి. ఇంగ్లీష్ వార్తలు విని ఉచ్చారణ, పదజాలం మెరుగు పర్చుకొనే విధానాన్ని తీసుకురావాలి

డా॥ సుంకర రమేశ్, 9492180764

పెట్టుబడిదారీ విధానం నుండి పుట్టే అమానవీయత



ప్రభాత్ పట్నాయక్

'అతి ఉత్తమమైన పెట్టుబడిదారీ వ్యవస్థ కన్నా, అతి చెత్తదైన సోషలిస్టు వ్యవస్థ కూడా మెరుగ్గా ఉంటుంది' అని ప్రముఖ మార్క్సిస్టు తత్వవేత్త జార్జి లూకాక్స్ ఒక సందర్భంలో అన్నాడు. 1969లో ఒకసారి, మళ్లీ 1971లో రెండోసారి అతడు ఈ వ్యాఖ్య చేశాడు. అప్పటికి సోవియట్ యూనియన్‌లో, తూర్పు యూరప్ దేశాల్లో అమలులో ఉన్న సోషలిజం గురించి అతనికి సన్నిహితంగా తెలుసు. పశ్చిమ దేశాల్లోని వామపక్ష బృందాలు ఈ వ్యాఖ్యపై ఒకింత ప్రతికూలంగానే స్పందించాయి. కాని ఇటీవల అమెరికా నుండి భారత దేశానికి వెళ్లగొట్టిన పౌరులను, ముఖ్యంగా మహిళలను, చిన్న పిల్లలను, కాళ్లకు, చేతులకు బేడీలతో, సైనిక విమానాల నుండి దిగుతుండగా చూసినవారికి ఆనాడు లూకాక్స్ అన్నది తప్పకుండా గుర్తుకు వస్తుంది. కనీసం రెండు విషయాల్లో ఆనాటి సోవియట్ యూనియన్ గాని, తూర్పు యూరప్ దేశాలు కాని ఈనాటి ఏ పెట్టుబడిదారీ దేశం కన్నా చాలా మెరుగైన స్థాయిలో ఉన్నాయి.

మొదటిది: అగ్రగామిగా ఉన్న పెట్టుబడిదారీ దేశం అమెరికా తన దేశం నుండి ప్రజలను వెళ్లగొట్టడం వెనుక కనిపించే జాతి విద్వేషం సోషలిస్టు దేశాల్లో అధికారికంగా మచ్చుకైనా కనిపించేది కాదు. దానర్థం సోవియట్ యూనియన్‌లో అప్పుడు ప్రజల మధ్య ఏ జాతి విభేదాలూ లేవని కాదు. వారి మధ్య అక్కడక్కడా పొడచూపిన జాతి విద్వేష భావాలు, అక్కడ సోషలిజం కుప్పకూలిన సందర్భంలో బాహాటంగా వెల్లడయ్యాయి. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లోని అభ్యుదయ వాదులు ఈ మధ్యకాలంలో జాతి విద్వేషాలు లేని వాతావరణం కోసం చేసిన ప్రయత్నాలు మనకు తెలుసు. అమెరికన్ సమాజానికి జాతి విద్వేషం లేదని, ఇప్పుడు వ్యక్తమైన జాతివ్యతిరేక ధోరణి ట్రంప్ వల్ల, అంటే ఇప్పుడు అధికారంలో ఉన్న నయా ఫాసిస్టు మూక వలన వచ్చిందే తప్ప మరొకటి కాదని చాలామంది భావించవచ్చు కూడా.

ట్రంప్ చేసేదంతా పెట్టుబడిదారీ విధానమేనని అనవలసిన పని లేదు. కాని, పెట్టుబడిదారీ విధానంతో నిమిత్తం లేని ఒక ధోరణిగా ట్రంప్ వైఖరిని చూడడం తప్పు. ఆధునిక కాలంలో జాతి దురహంకారం అనేది సామ్రాజ్యవాదం నుండే ఉత్పన్నమైంది. ఇక సామ్రాజ్యవాదం అనేది లేని పెట్టుబడిదారీ వ్యవస్థను ఇప్పుడు ఊహించడం కూడా అసాధ్యం. పెట్టుబడిదారీ విధానంలోని అభ్యుదయ వాదులు కూడా సామ్రాజ్యవాదాన్ని కాలం చెల్లిన ఒక దోపిడీ విధానంగా, తిరస్కరించాల్సిన విధానంగా పరిగణించరు. అది అభివృద్ధికి దూరంగా ఉండిపోయిన వ్యవస్థలకు ఆధునిక తలను, ప్రగతిని తీసుకువచ్చే ఒక విధానమని వారు భావిస్తారు. సామ్రాజ్యవాదమే గనుక లేకుంటే అటువంటి వెనుకబడిన వ్యవస్థలు తమంతట తాముగా అభివృద్ధిని సాధించలేవని, సామ్రాజ్యవాదం వలన ఆ వ్యవస్థలకు ఏ కీడూ జరగదని, సామ్రాజ్యవాదాన్ని విస్తరింపజేసే వారు ఒక ఉన్నత జాతికి చెందిన మానవులవడం మూలంగానే వారు ఈ విధంగా తక్కినవారిని ఉద్ధరించగలుగుతున్నారనే అభిప్రాయం అందులో అంతర్లీనంగా ఉంది. నేటి సంపన్న దేశాల్లోని అభ్యుదయ వాదుల ఉద్దేశ్యాలు ఎంత మంచివైనప్పటికీ, వారు సామ్రాజ్యవాదాన్ని గనుక తిరస్కరించక పోతే, జాతి విద్వేషానికి తాము అతీతంగా ఉన్నట్టు వారు చెప్పుకోజాలరు. ఇటీవల జరిగిన రెండు యుద్ధాలకూ లభించిన విశాల మద్దతును చూస్తే ఈ 'అభ్యుదయ' శక్తులు సామ్రాజ్యవాదాన్ని తిరస్కరించరని స్పష్టమవుతోంది. ఆ రెండు యుద్ధాల్లో ఒకటి ఏకంగా ఒక జాతినే నిర్మూలించే లక్ష్యంతో జరిగితే, రెండవది పశ్చిమ దేశాల సామ్రాజ్యవాద విస్తరణ లక్ష్యంతో జరుగుతోంది.

అంటే జాత్యహంకారం అనేది సంపన్న పెట్టుబడిదారీ దేశలలో అంతర్లీనంగా కొనసాగుతోందని, ఏదో అక్కడక్కడా వ్యక్తమయ్యే వ్యతిరేకత మాదిరిగా కాకుండా, పాలక వర్గాల్లో, ఉదారవాదులతో సహా ఉన్నత స్థాయిలో సైతం వ్యక్తం అవుతోందని గమనించాలి. పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో కూరుకున్నప్పుడు ఈ జాత్యహంకారానికి ఒక కొత్త ఊపు వస్తుంది. గుత్త పెట్టుబడి కొందరు నిస్సహాయులైన వలసదారులను "పరాయివారు"గా గుర్తించి వారి కారణంగానే తమ ఆధిపత్యం దెబ్బతింటోందన్నట్టు చిత్రిస్తాయి. నిజానికి ఇదంతా కార్మికవర్గాన్ని చీలగొట్టేందుకే ఉద్దేశించిన ఎత్తుగడ. సోషలిస్టు సమాజాలు ఇందుకు పూర్తి భిన్నం. అవి జాత్యహంకారానికి పూర్తి వ్యతిరేకంగా ఉండడమే గాక ఎప్పుడైనా తమ దేశాల్లో జాతి విద్వేష ధోరణులు తలెత్తితే వాటిని బలంగా అణచివేశాయి. ఇలా అణచి వేయడం అన్యాయం అని ఎవరైనా వాదించవచ్చు. అది న్యాయమో, అన్యాయమో పక్కనపెడితే అది ఎట్టి పరిస్థితి లోనూ ట్రంప్ మాదిరిగా జాతి విద్వేషాన్ని వ్యక్తం చేసే దశను తలెత్తనివ్వలేదు.

ఇక సోషలిస్టు దేశాలు సంపన్న పెట్టుబడిదారీ దేశాలతో పోల్చితే మెరుగైన ధోరణిని వ్యక్తం చేసిన రెండో అంశం పూర్తి స్థాయిలో ఉపాధిని కల్పించడం. నిరుద్యోగం ఉన్నప్పుడు వెలుపల నుండి వలసలు వచ్చినవారి పట్ల ద్వేషం కలిగే అవకాశం ఉంటుంది. ఆ నిరుద్యోగమే లేకపోతే ద్వేషం కలిగేందుకు ప్రాతిపదికే ఉండదు. సంపన్న పెట్టు బడిదారీ దేశాల్లో నిరుద్యోగం పెరుగుతున్నందువల్లే వలసదారుల పట్ల విద్వేషాన్ని రాజేయడానికి భూమిక ఏర్పడింది.

తమ తమ స్వంత దేశాల్లో నిరుద్యోగం బాగా తీవ్రంగా ఉన్నందువల్లే మూడవ ప్రపంచ దేశాల నుండి ప్రజలు అమెరికా వంటి దేశాలకు వలసలు పోవాలనుకుంటారు. ఇలా వలస పోయేవారందరూ పూర్తి నిష్ట దరిద్రు లేమీ కాదు. అక్రమ మార్గంలో అమెరికాలోకి ప్రవేశించడానికి గాను దళారీలకు వారిలో ఒక్కొక్కరూ 40 నుండి 50 లక్షల రూపాయల దాకా చెల్లించుకుంటున్నారంటే వారికి ఎంతో కొంత స్తోమత ఉందనే భావించాలి. అయినా వాళ్లు వలసలు పోదలచుకున్నారంటే అందుకు రెండు కారణాలు ఉండాలి: మొదటిది: మాతృ దేశంలో తనకు తగిన ఆదాయాన్ని ఇవ్వగల ఉద్యోగం లేకపోవడం, రెండవది: అతని సామాజిక హోదా కారణంగా మాతృదేశంలో తీవ్ర వివక్షతను ఎదుర్కోవలసి రావడం. ఈ రెండు కారణాలకూ వెనుక, తన మాతృదేశంలో పెట్టుబడిదారీ పంథాలో అభివృద్ధి సాధించాలనే విధానాలు అమలు కావడమే మూల కారణం. దేశ జీడీపీ ఎంత వేగంగా పెరిగినా, ఎన్ని లక్షల కోట్ల సైజుకు ఆ దేశపు జీడీపీ చేరుకున్నా, పెట్టుబడిదారీ పంథాను అనుసరించినంత కాలమూ, పైన చెప్పిన రెండు కారణాలూ అలానే కొనసాగుతూ వుంటాయి. అందుచేత ప్రజల్లో ఒక సెక్షన్ ఎప్పుడూ విదేశాలకు వలస పోవాలనే అనుకుంటూ వుంటారు.

75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఇక్కడి నుండి బయటకు వలసలు పోవాలనే ప్రజానీకం ఉన్న సమాజం కొనసాగడం సిగ్గుచేటు. అటువంటి వలసలు పోయినందువలన వారిని జంతువుల మాదిరిగా కాళ్లూ, చేతులూ కట్టేసి వెనక్కి తోలేసే ప్రమాదం ఉందని తెలిసి కూడా అందుకు వారు సిద్ధపడే విధంగా సమాజం వారిని నెడుతోంది. మూడవ ప్రపంచ దేశంలో పెట్టుబడిదారీ పంథాలో అభివృద్ధి సాధించాలనుకుంటే ఇటువంటి పరిస్థితే ఉత్పన్నమవుతుంది.

అసలు అమెరికన్ సమాజం మొత్తంగానే బయటనుండి వచ్చిన వలసదారులతో ఏర్పడినటువంటిది. కాని అక్కడి నుండి ట్రంప్ లాంటివారు తయారై, ఎవరేమంటారో, ఏం పర్యవసానం ఎదురౌతుందోనన్న వెరపు లేకుండా వలసదారులను వెనక్కి పంపేస్తున్నారు. యూరోపియన్ వలసదారులు తమ ఖండంలో తలెత్తిన తీవ్రమైన నిరు ద్యోగాన్ని తప్పించుకోడానికి అమెరికా ఖండానికి పోయి అక్కడి స్థానికుల నుండి భూములను బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. కాని బూర్జువా అర్థశాస్త్ర పండితులు మాత్రం శ్రామికశక్తి ఎంత వేగంతో పెరుగుతుందో, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ కూడా అంతే వేగంతో పెరుగుతుంది అంటూ పూర్తి బోగస్ వాదనలను ప్రచారం చేస్తూంటారు. ఆ వాదనే సరైనదైతే ఇప్పుడు అమెరికాకు వలసలు పోతున్న వారందరి వలనా అక్కడ శ్రామిక శక్తి మరింత పెరిగి, దాని వలన అమెరికా ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందాలి కదా? మరి ఆ వలసదారులను వెనక్కి తోలేయడం దేనికి? అమెరికాలో నిరుద్యోగం ఇప్పుడు ఎంత తీవ్రంగా ఉందంటే, ట్రంప్ మాదిరిగా వలసదారులను నిర్దాక్షిణ్యంగా వెనక్కి పంపడాన్ని కూడా అక్కడ స్థానికులు సమర్థించే పరిస్థితి ఏర్పడింది.



> ఇప్పుడు వాస్తవంగా ఉనికిలో కొనసాగుతున్న సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా కూడా చాలా రాతలు రాస్తున్నారు. వారిలో కొందరు వామపక్షవాదులు కూడా ఉన్నారు. ఈ రచనల వలన పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం లేదు అనే అభిప్రాయం బలంగా కలుగుతోంది. కాని వాస్తవం దానికి పూర్తి భిన్నం. మనం పెట్టుబడి దారీ విధానాలను అమలు చేస్తున్నంత కాలమూ చాలా మంది శత కోటీశ్వరులను తయారు చేయవచ్చేమో కాని సామ్రాజ్య వాదుల పాలన నాటి నుండి మనల్ని వెంటాడుతున్న 'తక్కువ స్థాయి భారతీయులు' అనే అవమానకర ముద్ర మాత్రం మనల్ని వెంటాడు తూనే వుంటుంది. సాధారణ కార్మికులు పశు వుల మాదిరిగానే చూడబడతారు. ఒకవేళ వాళ్లు మన దేశాన్ని విడిచి పెట్టి వేరే దేశాలకు తరలిపోయినా, అక్కడి నుండి వాళ్లుకాళ్లకు, చేతులకు సంకెళ్లతో మళ్లీ వెనక్కి పంపబడతారు. ఒక్క సోషలిస్టు సమాజం మాత్రమే ఈ నిరుద్యోగమన్న శాపం నుంచి మనల్ని విముక్తి చేయగలదు.

ఇప్పుడు పరిస్థితి ఎంత అపహాస్యంగా తయారైందంటే, జర్మనీలో అత్యంత వామపక్ష పార్టీగా పరిగణించబడే సహ్రా వేజెన్‌నెక్ట్ నాయకత్వంలోని పార్టీ కూడా (ఇది తన మాతృ సంస్థ అయిన డై లింక్ నుండి విడగొట్టుకుంది. ఆ పార్టీ నాటో సాగిస్తున్న యుద్ధాలకు మద్దతునివ్వడమే విడగొట్టుకోడానికి కారణం) జర్మనీలోని మితవాద అధికార పార్టీల కంటే వలస కార్మికుల విషయంలో భిన్నంగా ఏమీ లేదు. వలసదారుల స్వదేశాలలోనూ, వాళ్లు వలస పోదలు చుకున్న దేశాల్లో కూడా నిరుద్యోగం సర్వత్రా నెలకొంది. పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగినంత కాలమూ ఈ నిరు ద్యోగం వెన్నాడుతూనే వుంటుంది. పైగా సంక్షోభ కాలాల్లో మరింత ముదిరిపోతుంది.ఆ క్రమంలోనే అమానవీయంగా మనుషుల్ని పశు వులమాదిరిగా వెనక్కి తోలేయడం వంటివి కానవస్తాయి.

సోషలిస్టు దేశాలు ఇందుకు పూర్తి భిన్నంగా ఉండేవి. ఆ దేశాలు నిరుద్యోగాన్ని కాకుండా శ్రామికుల కొరతను ఎదుర్కొన్నాయి. ప్రముఖ హంగేరియన్ ఆర్థికవేత్త జానోస్ కొర్నాయ్ ఎంత మాత్రమూ సోషలిస్టు కాదు. కాలెక్కీ సూత్రాన్ని అనుసరించి అతగాడు "డిమాండ్ కొరతను ఎదుర్కొనే వ్యవస్థ"కి, "వనరుల కొరతను ఎదుర్కొనే వ్యవస్థ"కి మధ్య తేడాను చూపించే ప్రయత్నం చేశాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో డిమాండ్‌కు కొరత ఉంటుందని, అదే సోషలిజంలోనైతే వనరులకి కొరత ఉంటుందని అతడు వాదించాడు. మాజీ సోషలిస్టు దేశాలలో సరుకులకు కొరత, రేషనింగ్, పొడుగాటి క్యూలు దర్శనమిచ్చేవి. దానికి కారణం అక్కడ ప్రజలు ఉత్పత్తి చేసినదాని కన్నా వారి వద్దనున్న కొనుగోలు శక్తి ఎక్కువ. అంటే వారి వద్దనున్న మానవ వనరులతో సహా అన్ని వనరులనూ వారు ఉపయోగించు కున్నా, ఇంకా వారి కొనుగోలు శక్తికి సరిపడా అక్కడ ఉత్పత్తి లేదని మనం గ్రహించాలి. నిజానికి ఆధునిక కాలంలో పూర్తి స్థాయిలో ఉపాధి కల్పన సాధించగలిగినది కేవలం సోషలిస్టు దేశాలు మాత్రమే. అందుకే అక్కడ కార్మికుల కొరత తీర్చడం కోసం మహిళలలో ఉద్యోగాలు చేసేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. దాని వలన బలమైన సామాజిక ప్రభావాలు కలిగాయి. ఉద్యోగాలు పొందడం వలన, అక్కడి ప్రజలు నిరుద్యోగం ఫలితంగా కలిగే అవ మాన భారం నుండి తప్పించుకున్నారు.

ఇప్పుడు వాస్తవంగా ఉనికిలో కొనసాగుతున్న సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా కూడా చాలా రాతలు రాస్తున్నారు. వారిలో కొందరు వామపక్షవాదులు కూడా ఉన్నారు. ఈ రచనల వలన పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం లేదు అనే అభిప్రాయం బలంగా కలుగుతోంది. కాని వాస్తవం దానికి పూర్తి భిన్నం. మనం పెట్టుబడి దారీ విధానాలను అమలు చేస్తున్నంత కాలమూ చాలా మంది శత కోటీశ్వరులను తయారు చేయవచ్చేమో కాని సామ్రాజ్య వాదుల పాలన నాటి నుండి మనల్ని వెంటాడుతున్న 'తక్కువ స్థాయి భారతీయులు' అనే అవమానకర ముద్ర మాత్రం మనల్ని వెంటాడు తూనే వుంటుంది. సాధారణ కార్మికులు పశువుల మాదిరిగానే చూడబడతారు. ఒకవేళ వాళ్లు మన దేశాన్ని విడిచి పెట్టి వేరే దేశాలకు తరలిపోయినా, అక్కడి నుండి వాళ్లుకాళ్లకు, చేతులకు సంకెళ్లతో మళ్లీ వెనక్కి పంపబడతారు. ఒక్క సోషలిస్టు సమాజం మాత్రమే ఈ నిరుద్యోగమన్న శాపం నుంచి మనల్ని విముక్తి చేయగలదు. బోనులోని జంతువుల స్థాయి నుండి మనకి విముక్తి లభించగలదు. గత కాలపు పొరపాట్ల నుండి నేర్చుకుని మెరుగైన పద్ధతిలో సోషలిజం నిర్మాణం వైపు పాటు పడడమే పరిష్కారం.

(స్వేచ్ఛానుసరణ)

ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు

ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో బీజేపీ 45.6 శాతం ఓట్లతో 48 సీట్లు తెచ్చుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 43.6 శాతం ఓట్లతో 22 సీట్లు తెచ్చుకుంది. రెండు పార్టీల మధ్య ఓట్ల శాతం తేడా కేవలం రెండు శాతమే అయినప్పటికీ బీజేపీకి 40 సీట్లు అదనంగా తెచ్చిపెట్టింది.ఢిల్లీ శాసన సభ ఎన్నికల ఫలితాలను వేర్వేరు దృక్కోణాలతో వీక్షించి విశ్లేషించడం జరుగుతున్నది. 27 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత బీజేపీ ఢిల్లీ ఎన్నికలు గెలవడం ఆ పార్టీకి, మోడీ ప్రభుత్వానికి పెద్ద ఊపునిచ్చిం దనడంలో సందేహం లేదు. అదే సమయంలో పది సంవత్సరాలు అధికారం సాగించిన ఆప్ ఓడిపో వడంపై కూడా ఒక ప్రత్యేక తరహాలో భాష్యాలు వినిపిస్తున్నాయి. కార్పొరేట్ మీడియా, అలాగే రాజ్యానికి అనుకూలమైన వ్యాఖ్యాతలు ఆప్ చేసిన తప్పొప్పుల కారణంగానే ఓటర్లు శిక్షించారనే భావాన్ని ముందుకు తెస్తున్నారు.

కారణమేంటి?

అవినీతికి వ్యతిరేకంగా భారతదేశం అనే ఉద్యమం నుంచి ఆవిర్భవించిన ఆప్ ఇప్పుడు అవినీతి ఆరోపణల్లో చిక్కి తన ప్రతిష్ట తనే మసకబార్చు కున్నదనీ, దాని నాయకుడైన అరవింద్ కేజ్రీవాల్ కళంకితుడైనాడని చెప్పడం జరుగుతున్నది. పూర్తికాలం పాలించిన ఆప్ తొలి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం చేసిన వివిధ వాగ్దానాలను నిలబెట్టుకోగలిగింది. ఇంటికి 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, ఉచిత నీటి సరఫరా, మొహల్లా ఆస్పత్రులు, ప్రభుత్వ పాఠశాలల స్థాయి పెంచడం వంటి పనులు చేసిందనేది సాధారణంగా వినిపిస్తున్న మరో మాట. అయితే రెండోసారి అధికారంలోకి వచ్చాక ఆప్ ప్రభుత్వం, మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించడం తప్ప మరేమీ పని చేయలేక విఫలమైంది. లెఫ్టినెంట్ గవర్నర్‌కూ ఆప్ సర్కారుకు మధ్యన తగాదా కూడా ఓటమికి ఒక కారణంగా చూపడం జరుగుతున్నది. అయితే బాధ్యత రెండు పార్టీలపై పెట్టడమే ధోరణిగా వుంది. ఈ విధంగా ప్రభుత్వ వ్యతిరేకత ఉధృతమవడమే ఎన్నికల్లో ఆప్ ఎదురుదెబ్బ తినడానికి కారణమైందనే నిర్ధారణ చేయబడుతున్నది. మోడీ గ్యారంటీలు, డబుల్ ఇంజన్ సర్కార్ అనేవి ప్రజల తీర్పు పొందగలిగాయని తేల్చడం జరుగుతున్నది.

మలి ప్రభుత్వ పనితీరు

రెండోసారి వచ్చాక ఆప్ ప్రభుత్వం (2020-25) కొన్ని కీలక వాగ్దానాలను అమలు చేయలేకపోయిన మాట నిజమే. మౌలిక సదు పాయాలైన రోడ్లు, మురుగునీటి పారుదల, చెత్త నిర్మూలన, నీటి సరఫరా వంటివి క్షీణించిపోవడంతో ప్రత్యేకించి మధ్య తరగతి వర్గాలలో అసంతృప్తి నెలకొన్నది. ఒక సిద్ధాంతపరమైన వైఖరి లేకపోవడం ఆప్ అధికార ముద్రగా మారింది. చివరకు అది ఆ లోపానికే బలైంది. బీజేపీ-ఆరెస్సెస్‌ల హిందూత్వ దుందు డుకు విధానాల ప్రభావాన్ని లేకుండా చేయ డం కోసం నిరంతరం హిందూ మత ప్రతీకలకూ, మనో భావాలనూ సంతృప్తి పర్చే ప్రయత్నమే జరిగింది. దాడులకు గురవుతున్న ముస్లిం మైనారిటీలకు మద్దతుగా ఒక నికరమైన వైఖరి తీసుకుని నిలబడకుండా ఆప్ ఎప్పటికప్పుడు దూరంగా వుండిపోయింది. ఆప్ ప్రభుత్వం అంతకంతకూ అందుబాటులో లేకుండా పోయింది. కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సహా వివిధ తరగతుల ప్రజల సమస్యలను పెడచెవిన పెట్టింది. ఇక చివరగా ఒక స్వచ్ఛమైన, అవినీతి రహితమైన పార్టీగా ఆప్‌కున్న ప్రతిష్ట దెబ్బతిని పోయింది. మోడీ ప్రభుత్వం బనాయించిన తప్పుడు కేసుల కంటే ముఖ్యమంత్రి నివాసం భారీ ఖర్చుతో మరమ్మతులు చేసి పునరుద్ధరించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది. బీజేపీ సాగించిన శేష్‌మహల్ ప్రచారం ఓటర్లలో ఒక భాగంపై ప్రభావం చూపించింది.

మోడీ సర్కారు దాడి

ఈ విషయాలన్నీ నిజమని ఒప్పుకున్నప్పటికీ ఎన్నికల ఫలితానికి ప్రధాన కారణం మాత్రం ఆప్ ప్రభుత్వంపైనా దాని నాయకత్వంపైన మోడీ ప్రభుత్వం, బీజేపీ అదేపనిగా సాగించిన దాడి అనే నిజాన్ని మాత్రం తగ్గించి చూపడం, పట్టించుకోకపోవడం జరుగుతున్నది. జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీలో జరిగింది స్వతంత్ర భారతంలో ఎన్నడూ ఎరగనిది.రాజ్యాంగ విరుద్ధమైన పద్ధతులతో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని దాదాపు హస్తగతం చేసుకున్నది. 1991 చట్టం ప్రకారమైతే ఢిల్లీ ప్రభుత్వం పరిమితమైన అధికారాలు కలిగివుంది. పోలీసులు, శాంతి భద్రతలు, భూమి నిర్వహణ వంటివి లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెట్టబడ్డాయి. అయితే 2020 ఎన్నికల్లో ఆప్‌ను ఓడించలేకపోయిన మోడీ ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వం చేతినుంచి పాలనా సర్వీసులను కూడా లాగేసుకోవడం కోసం మోసపూరితమైన పన్నాగాలకు పాల్పడింది.

అధికారుల నియామకం, బదిలీలను లెఫ్టినెంట్ గవర్నర్ తన చేతిలోకి తీసుకున్నారు. ఉన్నతాధికారులు మంత్రుల మాట వినడం మానేసి లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల కోసం చూడటం ప్రారంభించారు. ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఢిల్లీ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లింది. 2023 మేలో ఇచ్చిన తీర్పులో సుప్రీం కోర్టు లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలను తోసిరాజన్నది. ప్రజా భద్రత, పోలీసు, భూమి వ్యవహారాలు తప్ప మిగిలిన అన్ని ప్రభుత్వ సర్వీసుల్లోనూ ఢిల్లీ ప్రభుత్వానికే అదుపు వుంటుందని చెప్పింది. కేంద్ర హోంమంత్రి ఈ తీర్పును ఆమోదించ లేక పోయారు. లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలోనికే సర్వీసులను చేరుస్తూ ఆర్డినెన్సు తీసుకొచ్చారు. ఉత్తరోత్తరా దీన్నే ఢిల్లీ ఎన్‌సిటి ప్రభుత్వ చట్టానికి సవరణల రూపంలో పొందుపర్చారు.

ఈ మొత్తం కాలమంతటా కూడా ఉన్నతాధికారులు మంత్రుల మాట వినకపోవడమే గాక ఆ మంత్రుల ఆదేశాలకు వ్యతిరేకంగా పనిచేయడం కానవచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్, ఉన్నతాధికారులు కుమ్మక్కై మంత్రుల మీద ఆరోపణలు బనాయించారు. వీటన్నిటికీ పరాకాష్టగా ఒక సీనియర్ మంత్రిని అరెస్టు చేయడం, ఉప ముఖ్యమంత్రి, అంతిమంగా స్వయంగా ముఖ్యమంత్రి అందరినీ జైలుకు పంపించారు. కేంద్రం అధికారాలన్నీ హరించడంతో నీటి సరఫరా వంటి అత్యవసర సర్వీసులు అనేకం దెబ్బతిన్నాయి. ఉదాహరణకు ఢిల్లీ అసెంబ్లీ 2024 బడ్జెట్‌లో ఢిల్లీ జల్ బోర్డుకు రూ.3వేల కోట్లు కేటాయించింది. శాసనసభ చట్టం ద్వారా కేటాయించిన బడ్జెట్ మొత్తం ఇది. అయినా ఆర్థిక శాఖ కార్యదర్శి జల్ బోర్డుకు నిధులు బదలాయింపు కాకుండా అడ్డుపడ్డారు. ఈ విషయంలో ఉపశమనం కోసం ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించవలసి వచ్చింది.కనుక కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిష్టంభనలో పడేయడం, సీనియర్ ఉన్నతాధికారుల సాచివేత చర్యలు ఆప్ ప్రభుత్వానికి నష్టదాయకంగా పరిణమించాయి. మోడీ ప్రభుత్వం తను చేసిన ఈ నేరం వల్లనే లబ్ధి పొందగలిగితే ఆప్ ప్రభుత్వం తన అసమర్థ నిర్వహణకు మూల్యం చెల్లించింది.



PEOPLE'S DEMOCRACY

ఫలితాల పాఠాలు

ఢిల్లీ ఎన్నికల సమరంలో వచ్చిన ఈ ఫలితం బీజేపీని ఓడించేందుకు అన్ని లౌకిక పార్టీలూ ఒక తాటి పైకి రావాలనే పిలుపుకు దారితీసి వుండాల్సిందని ఎవరైనా ఆశిస్తారు. ప్రజాస్వామ్యంపైన, సమాఖ్యతత్వంపైన బీజేపీ చేస్తున్న దుర్మార్గమైన దాడులను వెనక్కు కొట్టడానికి అదే మార్గమని భావిస్తారు. అయితే ఇదే జరగలేదు.ఆప్ కూడా ప్రజల్లో ఈ ప్రచారాన్ని బలంగా తీసుకుపోలేదు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అను సరించిన వైఖరిని 'ఇండియా' వేదిక లోని ఇతర పార్టీలు విమర్శించడం సరైన పనే. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం మొత్తం ఆప్‌ను ఓడించడంపైనా, దాని నాయకుడైన కేజ్రీవాల్‌ను అవినీతిపరుడుగా ముద్ర వేయడంపైనా కేంద్రీకరించింది. ఈ తరహా ప్రచారానికి రాహుల్ గాంధీయే శ్రీకారం చుట్టారు. అంతేగాక గత ఎన్నికల్లో 4.26 శాతం ఓట్లు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో ఎలాంటి అవగాహన సాధ్యం కాని పరిస్థితుల్లో అసెంబ్లీలోని మొత్తం 70 సీట్లకు పోటీ పెట్టి వుండాల్సింది కాదు. ఆప్ నుంచి పెద్ద భాగం ఓటర్లు దూరం కావడం ఒక ప్రధాన కారణమైతే ఆప్ ఓడిపోయిన 13 సీట్లలో దానికి, కాంగ్రెస్‌కు కలిపి ఓటమి తేడా కన్నా ఎక్కువగా ఓట్లు పొందాయి. ఆప్ నాయకులైన కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సురభి భట్టాచార్య అందరూ ఓడిపోగా వారి ఓట్ల తేడా కన్నా కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్ల సంఖ్య ఎక్కువగా వుంది.లౌకిక, ప్రజాస్వామిక ప్రతిపక్షాలకు ఈ ఓటమి కొంత నిరుత్సాహకరమైనదే అయినా ఆప్‌కు 44 శాతం మంది ఓటు వేయడమనే యథార్థం చెరిగిపోదు. వారిలో అత్యధికులు పేద వర్గాలు, మహిళలు కావడం విశేషం.

(ఫిబ్రవరి 12 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)



కలెక్టర్లదే బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవాలన్నారు. నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదలపై కూడా కలెక్టర్లు, ఇరిగేషన్‌శాఖ ఇంజనీర్లు సమీక్షలు చేసుకోవాలన్నారు. నిర్దిష్ట ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సూచించారు.

అప్రమత్తంగా ఉండండి

శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోటాకు మించి ఎక్కువ నీటిని తరలించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. దీనికోసం టెలిమెట్రీ విధానాన్ని ఫాలో కావాలన్నారు. అయితే టెలీమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు రావట్లేదని నీటిపారుదలశాఖ అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ టెలీమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా తెలంగాణ ప్రభుత్వమే చెల్లిస్తుందనీ, దాని అమలు కోసం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (కేఆర్ఎమ్‌బీ)కు లేఖ రాయాలని ఇరిగేషన్‌శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నీటిని తరలించే విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తే, వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, నీటిపారుదలశాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి పాటిల్ ప్రశాంత్ జీవన్, జాయింట్ సెక్రెటరీ భీమ్ ప్రసాద్, ఈఎన్సీ సీ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు

(మొదటిపేజీ తరువాయి)

అందువల్లే రద్దీ ఎక్కువగా ఉంటున్నదని వివరణ ఇచ్చారు. దరఖాస్తులు వచ్చిన వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని సీఎం అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ముఖ్యకార్యదర్శి దేవేందర్ సింగ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ నిధులు బ్యాన్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. మనదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో విదేశీ సంస్థలు అలాంటి జోక్యాలు చేయకూడదని కోరుకుంటున్నామని చెప్పారు. జమ్మూకాశ్మీర్‌లో జరిగిన పార్టీ రాష్ట్ర 13వ మహాసభలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో జరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయంపై కోత పెడుతున్నట్టు అమెరికాకు చెందిన డోజ్ స్పష్టం చేసిన విషయం విదితమే. దీనికి స్పందనగా కరత్ పైవిధంగా మాట్లాడారు.

అమెరికా నుంచి అక్రమ వలసదారులను తరలించే ప్రక్రియలో భారతీయుల చేతులకు బేడీలు వేసి అమానవీయంగా ప్రవర్తిస్తున్న తీరుపై ప్రకాశ్ కరత్ ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ పౌరుల పట్ల ఈ విధంగా వ్యవహరించటం దురదృష్టకరమని అన్నారు. "ప్రధాని మోడీ ఇటీవల తన అమెరికా పర్యటనలో ఆ దేశ అధ్యక్షుడి(డోనాల్డ్ ట్రంప్)తో ఈ విషయం గురించి లేవనెత్తి ఉండాల్సింది. మోడీ పర్యటన తర్వాత మరో రెండు విమానాలు వచ్చాయి. వారు కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నారు. వాళ్ల మన దేశ పౌరులు. అలాంటి ట్రీట్‌మెంట్‌కు అర్హులైన నేరస్థులు కారు" అని తెలిపారు. ఈ విషయంలో బీజేపీ ఒక దృఢమైన వైఖరిని తీసుకోవాలన్నారు. తాము ఈ అంశాన్ని బలంగా లేవనెత్తుతామని చెప్పారు. మహాకుంభ్‌లో భాగంగా యూపీలో, ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ఇటీవల చోటు చేసుకున్న తొక్కిసలాటలపై స్పందిస్తూ.. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహాకుంభ్‌లో, ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో విలువైన ప్రాణాలు పోయాయన్నారు. తగిన ఏర్పాట్లను కల్పించటంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఇది చూపించిందని వివరించారు.

దండలు మార్చుకున్న కేసీఆర్ దంపతులు

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం నమస్తే తెలంగాణ దినపత్రిక ఎడిటర్ తిగుల్ల కృష్ణమూర్తి కుమారుని వివాహం ఆదివారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారం ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం అదే ఫంక్షన్ హాల్‌లో సత్యనారాయణ వ్రతం ఇతర కార్యక్రమాలు నిర్వహించగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా దంపతులిద్దరూ ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడ నిర్వాహకుల కోరిక మేరకు కేసీఆర్, శోభ దంపతులు ఒకరినొకరు దండలు మార్చుకున్నారు. నూతన వధువరులు పుణ్య దంపతులైన కేసీఆర్, శోభలపై పన్నీరు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రాజ్యాంగేతర చర్యలను సాగనివ్వం

రంగరాజన్‌పై మతోన్మాద మూక దాడి దుర్మార్గం

- రామరాజ్యం అంటే హింసాత్మక దాడులా?
- త్రిశూల్ పేరుతో యువతరం చేతుల్లో మారణాయుధాలు
- జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణమూర్తి
- అసమానతలపై ధర్మపోరాటం చేయాలి
- అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి
- మతోన్మాదుల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాలి : కేవీపీఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగేతర చర్యలు ప్రజాస్వామిక సమాజానికి విఘాతమనీ, వాటిని ఎట్టి పరిస్థితుల్లో సాగనివ్వబోమని వక్తలు హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై రామరాజ్య స్థాపన ఆర్మీ పేరిట వీర రాఘవరెడ్డి, 20 మంది మతోన్మాదులు మూకదాడికి పాల్పడటం అత్యంత దుర్మార్గమని వక్తలు విమర్శించారు. రామరాజ్యమంటే హింసాత్మక దాడులు చేయటమేనా? అని ప్రశ్నించారు. మతోన్మాదుల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాలని పిలుపు నిచ్చారు. జై భారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణ మూర్తి మాట్లాడుతూ రంగరాజన్‌ను బెదిరించడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేశారనీ, అడ్డొచ్చిన ఆయన కుమారుడిపై కూడా దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది దుష్ట శిక్షణ శిష్ట రక్షణ అనే పేరుతో రామ రాజ్యాన్ని స్థాపించడానికి సైన్యం కావాలనీ, తెలుగు రాష్ట్రాల్లో 27,800 గ్రామాల్లో ప్రతి ఆలయం నుంచి ఒక యువ సైనికుడు తమ ఆర్మీలో చేర్పించే బాధ్యత అర్చకులదేననీ, తాను ఇక్ష్వాక వంశం శ్రీరాముడి వంశీయుడిని కాబట్టి ఇక్కడి దేవాలయ భూములు తమకు అప్పగించాలనీ, సైన్యం నిర్వహణ కోసం నిధులు ఇవ్వాలని బెదిరించటం ఏ ధర్మరక్షణో చెప్పాలని ప్రశ్నించారు. హిందూ ధర్మం కోసం చంపడానికైనా, చావడానికైనా సిద్ధమని చెప్పడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమేనని చెప్పారు. హిందూ ధర్మం పేరిట యువకులు నిధులు, భూములు విశ్వాసాలు పేరుతో బహిరంగంగా దాడులు చేయటం ఒక సంస్కృతిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని మతసామరస్యం కోరే ప్రతీ ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి మాట్లాడుతూ ఉన్మాదం తలకెక్కిన వీర రాఘవరెడ్డి లాంటి వ్యక్తులు రాష్ట్రంలో, దేశంలో అనేక మంది ఉన్నారనీ, అలాంటి వారిని పౌర సమాజం ఏరేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 128 కుల దురహంకార హత్యలు జరిగితే ఏ ఒక్క హత్యపైనా స్పందించని ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు కేవలం నాగరాజు అనే హిందువుపై ముస్లింలు మత దురహంకార హత్యకు పాల్పడితే ఆ ఒక్కదానిపైనే బండి సంజయ్ ,రాజాసింగ్ విద్వేషాన్ని రెచ్చగొట్టారని గుర్తు చేశారు. టీపీఎస్‌కే రాష్ట్ర నాయకులు జి రాములు, ఎస్వీకే కార్యదర్శి ఎస్ వినయకుమార్ మాట్లాడుతూ రామరాజ్యం, జైశ్రీరామ్ ఇలాంటి పదాలు భౌతిక దాడులు, దౌర్జన్యాలు, లైంగికదాడులు చేయడానికి ఉపయోగిస్తున్న పదాలుగా ఉండటం శోచనీయమన్నారు. హత్యలను దాడులను హిందూ ధర్మం అంగీకరిస్తుందా? అని ప్రశ్నించారు. అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబ్బాస్, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ అండదండలతో దేశంలో మతవిద్వేషాలు హింసాత్మక, మతోన్మాద దాడులు పెట్రేగిపో తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పొద్దున లేస్తే హిందూ మతం ప్రమాదంలో ఉందని చెబుతూ మత రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రంగరాజన్‌పై జరిగిన దాడిని స్వయంగా సీఎం ఫోన్‌లో మాట్లాడి ఖండించినట్టుగానే రాష్ట్రంలో జరిగిన కుల దురహంకారుల హత్యల సందర్భంగా బాధితులకు అండగా నిలబడగలిగితే ప్రభుత్వం పట్ల పేదలకు నమ్మకం కలుగుతుందన్నారు. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, జనవిజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి కృష్ణాజీ, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ చినుకు సంస్థ డైరెక్టర్ పి ఎస్ మూర్తి, కేవీపీఎస్ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎం దశరథ్ బి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కోదండరాంపై చర్యలు తీసుకోండి

గవర్నర్‌కు హెచ్‌ఆర్డీఏ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యం చేసేందుకు అర్హత లేని వారిని ప్రోత్సహించే విధంగా ప్రకటన చేసిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంపై చర్యలు తీసుకోవాలని హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్‌ఆర్డీఏ) రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సోమవారం హెచ్‌ఆర్డీఏ అధ్యక్షులు డాక్టర్ కె.బ్రహ్మేశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.కార్తీక్ ఫిర్యాదును రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు మెయిల్ చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రజారోగ్య వ్యవస్థలోకి అర్హత లేని వారి చేత వైద్యాన్ని (క్వాకరీ) ప్రోత్సహించి కోదండరాం మద్దతు ప్రకటించారని వారు తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ సెక్షన్ 34 ప్రకారం నమోదు చేసుకున్న మెడికల్ ప్రాక్టీషనర్లు మాత్రమే మెడిసిన్ ప్రాక్టీస్ చేయొచ్చని వారు గుర్తు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం ప్రొఫెసర్‌గా పదవీ విరమణ పొంది, ప్రముఖ రాజకీయవేత్తగా క్వాకరీని ప్రోత్సహిస్తే జరిగే పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు.

తెలంగాణ ఉద్యమంలో, ప్రస్తుతం రాజకీయాల్లో ఆయనది గౌరవ నీయమైన స్థానమనీ, అలాంటి వ్యక్తి ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య రంగాన్ని అభివద్ధి చేసేందుకు విశేషంగా కృషి చేస్తున్న సమయంలో ఇలాంటి ప్రకటన చేశారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మెడికల్ కాలేజీలు, మెడికల్ సీట్ల సంఖ్యను పెంచేందుకు చేస్తున్న కృషి ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగు పరచడమే కాకుండా, వైద్యవిద్యను అభ్యసించిన వారికి మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఇలాంటి సమయంలో సామాజిక న్యాయానికి ఛాంపియన్ అని పేరున్న కోదండరాం ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రమాదానికి సంకేతమని తెలిపారు. క్వాకరీతో ఎలాంటి సంబంధం కలిగి ఉన్నా, తప్పుడు సమాచారం ప్రచారం చేసినా, సరైన చికిత్స చేయకపోయినా కూడా ప్రాణాలకే ప్రమాదమని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో నెట్టే

ప్రయత్నాలకు మద్దతా?:టీ జూడా

అర్హత లేని గ్రామీణ మెడికల్ ప్రాక్టీషనర్లు (ఆర్ఎంపీలు), ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్లు (పీఎంపీలు) తమను డాక్టర్లుగా చూపించుకునేం దుకు శిక్షణ సర్టిఫికెట్లను ఇవ్వాలనే డిమాండ్‌ను తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) తీవ్రంగా వ్యతిరేకిం చింది. ఈ మేరకు సోమవారం అసోసియేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ డి.శ్రీనాథ్, అధ్యక్షులు డాక్టర్ కొమ్ము రాహుల్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.ఐజాక్ న్యూటన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ప్రయత్నానికి ప్రొఫెసర్ కోదండరాం మద్దతు ఇవ్వడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వైద్యం అనేది సరదాగా చేసే పని కాదనీ, ఇందుకు సరైన విద్య, శిక్షణ, అవసరమని వారు తెలిపారు. అర్హత లేని వ్యక్తులు డాక్టర్లుగా వ్యవహరించడం న్యాయబద్ధంగా సరైనది కాదనీ, నైతికతకు విరుద్ధమనీ, రోగుల భద్రతగా నేరుగా ముప్పు అని చెప్పారు. ఎంబీబీఎస్ అర్హత లేని వ్యక్తులకు సర్టిఫికెట్లు ఇస్తే ఆరోగ్య వ్యవస్థ దెబ్బతిని అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ ప్రాక్టీషనర్లకు మద్దతుగా నిర్వహించబోయే నిరసన న్యాయ పోరాటం కాదనీ, అది కేవలం ప్రజలను మోసగించే ప్రయత్నమని కొట్టిపారేశారు. ఈ అక్రమ చర్యకు మద్దతిచ్చే వారు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని హెచ్చరించారు. తప్పుడు వైద్యులను సమర్థిస్తున్న వారు ఎవరైనా వారి ఆరోగ్యాన్ని అర్హత లేని వ్యక్తి చేతుల్లో ఉంచుతారా? అని ప్రశ్నించారు. మీ ఆరోగ్యాన్ని వారి చేతికి అప్పగించనట్టైతే వెంటనే మద్దతు ఇవ్వడం ఆపాలని డిమాండ్ చేశారు. వైద్య ప్రమాణాలను కాపాడేందుకు, రోగుల భద్రతను రక్షించడానికి తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని వారు స్పష్టం చేశారు.

నేడు ఉదయ్‌పూర్‌కు మంత్రి సీతక్క


వాటర్‌విజన్-2047 సదస్సులో ప్రసంగం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) మంగళవారం ఉదయం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు వెళ్లనున్నారు. అక్కడ రెండు రోజుల పాటు జరిగే వాటర్ విజన్-2047 సదస్సులో పాల్గొంటారు. తెలంగాణలో అమలవుతున్న గ్రామీణ తాగు నీటి సరఫరా వ్యవస్థపై ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన చర్యలను కేంద్రం, ఇతర రాష్ట్రాల దృష్టికి తీసుకెళ్లనున్నారు. గ్రామీణ తాగు నీటి సరఫరా వ్యవస్థ బలోపేతం కోసం తీసుకున్న చర్యలను, తాగు నీటి వ్యవస్థ స్థిరత్వం కోసం అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నారు. ఇంటింటికీ రక్షిత తాగు నీటిని అందించేందుకు వీలుగా కేంద్ర ఆర్థిక సహకారాన్ని కోరనున్నారు.

గురుకుల టీచర్ల బాధలు తీర్చే బాధ్యత నాదే

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బీసీ, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర గురుకులాల్లోని టీచర్ల బాధలు తీర్చే బాధ్యత తనదేనని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య హామీనిచ్చారు. సోమవారం ఆయన హైదరాబాద్ లో గురుకుల టీచర్లతో మాట్లాడారు. తనను గెలిపిస్తే కాంట్రాక్టు ఉపాధ్యాయుల పర్మినెంట్ కోసం పోరాటం చేస్తానన్నారు. గురుకుల స్కూళ్ల టైమింగ్ మార్పుతో పాటు టీచర్లకు బోధనేతర పనులు లేకుండా అన్ని చోట్ల కేర్ టేకర్లను నియమించే విధంగా ఉత్తర్వులు ఇప్పిస్తానని హామీనిచ్చారు. విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 010 పద్దు కింద సొసైటీ టీచర్లకు జీతాలు చెల్లించాలని కోరారు. కామన్ సర్వీసు రూల్స్‌ను అమలు చేసి వారికి న్యాయం జరిగేలా కొట్లాడుతానని చెప్పారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, గెస్ట్, పార్ట్ టైం టీచర్లకు కనీస వేతనాలు లేవన్నారు.

సీఎం హోదాలో ఉన్న వ్యక్తి హుందాగా ఉండాలి

ప్రధాని మోడీపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం : బూర నర్సయ్యగౌడ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి హుందాగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలనీ, ప్రధాని నరేంద్రమోడీపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మోడీ దేశమంతా తన కుటుంబమే అని చెబుతున్నారని అన్నారు. భవిష్యత్తులో మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్‌లకు కూడా కులాలను అంటగట్టే పరిస్థితి వస్తుందేమో అని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ చదువు, డిగ్రీపై అవాక్కులు పేలిన ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ జైలు పాలయ్యారనీ, అక్కడి ప్రజలు చీపిరి పట్టి ఆయన పదవిని ఊడ్చేశారని చెప్పారు. మోడీ తెలి సామాజిక తరగతికి చెందినవారనీ, తెలంగాణలో గౌండ్ల సామాజిక తరగతి అని తెలిపారు. రాహుల్ గాంధీ ఇల్లీగల్‌గా కన్వర్టెడ్ గాంధీ అని విమర్శించారు. తెలంగాణలో కరీంగనర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో చాలామంది రెడ్డి కులస్తులు.. రెడ్డి గాండ్ల అని పేరు పెట్టుకుని బీసీ సర్టిఫికెట్లు పొందుతున్నారనీ, దానిపై సీఎం రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్‌లో కులగణన చేస్తే బీసీల సంఖ్య 63 శాతంగా తేలిందనీ, తెలంగాణలో బీసీ సంఖ్య ఎలా తగ్గిందని ప్రశ్నించారు. గౌడ్ సామాజిక తరగతి సంఖ్య 23 లక్షల నుంచి 16 లక్షలకు తగ్గిందా? గొల్లకురుమల సంఖ్య 18 లక్షలకు తగ్గిందా? అని నిలదీశారు. రాష్ట్రంలో బీసీల సంఖ్యను తగ్గించడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

ప్రభుత్వ పెద్దలు చెబితే అనుమతులు వద్దా ?

- పేదోడికి ఒక న్యాయం..పెద్దోళ్లకు ఒక న్యాయమా!
- నోటీసులు ఇచ్చారు.. చేతులు దులుపుకున్నారు
- మేడిపల్లిలో హోటల్ అక్రమ నిర్మాణంపై చర్యలేవి?

నవతెలంగాణ-బోడుప్పల్

అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలు ఎవరివైనా ఎలాంటివైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒకవైపు మున్సిపల్ శాఖ చెబుతున్నా.. కొన్నిచోట్ల అవేమీ కనిపించడం లేదు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో అలాంటి చట్టాలు కొందరికి చుట్టంలా మారుతున్నాయి. అనుమతులు లేకుండా నిర్మించిన హోటల్ "తూలిప్స్"పై చర్యలు తీసుకోవాలని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకోకుండా కొందరు ప్రభుత్వ పెద్దలు అధికారుల చేతులు కట్టిపడేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.


హోటల్ తూలిప్స్‌పై వచ్చిన ఫిర్యాదుల మేరకు పీర్జాదిగూడ కార్పొరేషన్ నగర ప్రణాళిక అధికారులు నోటీసులు జారీ చేసి వదిలేశారు. సామాన్య ప్రజలు ఎవరైనా అనుమతులు లేకుండా చేపట్టిన చిన్న చిన్న నిర్మాణాలపై వెంటనే స్పందించే మున్సిపల్ అధికారులు.. ఇలాంటి భవనాల విషయంలో చర్యలు ఎందుకు ఉండటం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.. చర్యలు తీసుకోకపోవడం వెనుక వారు ప్రభుత్వంలోని ముఖ్యమైన వ్యక్తుల బంధువులని చర్చ నడుస్తోంది.



నోటీసులే కాదు.. నిర్మాణాన్ని తొలగించాలి

మేడిపల్లి నుంచి చెంగిచెర్ల వెళ్లే మార్గంలో మొదట హెచ్ఎండీఏ అనుమతులతో బహుళ అంతస్తుల భవనం నిర్మాణం చేపట్టారు. ఆ నిర్మాణం పూర్తి కాగానే పై అంతస్తులో సుమారు 2వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారు. దీనిపై తాజా మాజీ ప్రజాప్రతినిధి ఒకరు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అలాగే కొందరు ఈ నిర్మాణం విషయంలో పీర్జాదిగూడ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శలు వస్తున్నాయి. చర్యలు తీసుకోకపోవడానికి ప్రధాన కారణం సదరు బిల్డర్‌కు ఒక ప్రభుత్వ పెద్దకు సంబంధించి బంధువుల మద్దతు ఉండటమేననే ఆరోపణలు వస్తున్నాయి.

నిష్పక్షపాతంగా వ్యవహరించాలి



ఎన్.సృజన,
సీపీఐ(ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి

పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో అనేక చోట్ల అనుమతులు లేకుండా నిర్మాణా లు సాగుతున్నాయి. దీంతో కార్పొరేష న్‌కు రావాల్సిన ఆదాయం తగ్గుముఖం పడుతోంది. ప్రజలకు అందించాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభావం చూపుతున్నది. ఇప్పటికైనా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి చర్యల విషయంలో అందరూ చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. ముఖ్యమంత్రి బంధువులకు ఒక తీరు మరొకరికి మరో తీరు సరికాదు.

నోటీసులు జారీ చేశాం

సుకన్య, టీపీఎస్, పీర్జాదిగూడ కార్పొరేషన్

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో అనుమతులు లేని నిర్మాణాలకు నోటీసులు జారీ చేశాం. హోటల్ తూలిప్స్‌కు రెండు సార్లు నోటీసులు జారీ చేశాం. త్వరలోనే సదరు నిర్మాణంపై చర్యలుంటాయి.

లక్ష్యం ఘనం...ఆచరణ శూన్యం

ఆవేదనలో పామాయిల్ రైతులు

- పాలినేషన్ వివిల్స్ లేక తయారు కానీ గెలలు
- ఉష్ణోగ్రత పెరిగితే అవి బతకడం కష్టమే
- తేమను పెంచుకోవాల్సిన అవసరం ఉంది
- కొన్ని చోట్ల చెట్లను నరికి వేస్తున్న రైతులు
- ప్రోత్సహించని కంపెనీలు
- ఆయిల్‌ఫెడ్ అధికారులు ఎక్కడ?




నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పామాయిల్ పంట సాగు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను ముందుకు తోసి తర్వాత నిమ్మలంగా ఉన్నది. ఇక ఎటుపోయినా తమకేమీ పట్టనట్టు ఆయిల్‌ఫెడ్, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. తాజాగా రైతులు వ్యక్తం చేస్తున్న ఆవేదన ఇది. అన్ని విధాలా ఆదుకుంటామనీ, యువతకు ఉపాధి కల్పిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి భూములు, ఇతర ఆర్థిక సౌకర్యాలు పొందిన పామాయిల్ మిల్ కంపెనీలు కూడా చేతులెత్తేశాయి. ఆయిల్‌ఫెడ్ కంపెనీకి కేటాయించిన ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ, ప్రయివేటు కంపెనీలకు కేటాయించిన భూముల్లో పెద్దగా పురోగతి లేదు. ఈ క్రమంలో సాగు చేసిన రైతులు, సాగు చేయాలనుకున్న రైతుల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్క మాదిరిగా తయారైంది. మరోవైపు అన్ని నేలలు కూడా అనుకూలంగా ఉండవని గతంలో నిపుణులు హెచ్చరించినా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఒక వైపు రైతు బంధు పథకం, మరోవైపు పామాయిల్ తోటల పెంపకంపై నాటి వ్యవసాయ శాఖ మంత్రి ఊదరగొట్టారు. సమీక్షల పేరిట అధికారులను, రైతులను పరుగులు పెట్టించారు. అంతేకాకుండా పామాయిల్ పంటల సాగు చేయడం వల్ల అధిక లాభాలు వస్తాయని బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పింది. మొక్కలు విరివిగా నాటాలని చెప్పి అవగాహన సదస్సులు పెట్టి రైతులను ఒప్పించింది. ప్రారంభంలో ఎంతో ఆర్భాటం చేసింది. నాలుగేండ్లకు కాపుకొచ్చే పామాయిల్ తోటలకు ఇప్పుడు మూడేండ్లు అయింది. మరో ఏడాది అయితే పంట చేతికొస్తుంది. ఏడాదికి ఎకరాలకు రూ.4,200 నిర్వహణ ఖర్చులు అవుతాయి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నది. దీంతోపాటు అంతర పంటలకు కూడా సహకారం చేస్తున్నది. కానీ ఈ దిశలో తోటలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

వెంటాడుతున్న పాలినేషన్ వివిల్స్

పామాయిల్‌లో మగ, ఆడ పుష్ప గుచ్చాలు ఉంటాయి. తొలి దశ నుంచి కోత దశ వరకు అవి పెరుగుతూనే ఉంటాయి. ఆ గెలలపై వాలే పాలినేషన్ వివిల్స్ (పురుగులు) లేక గెలలు తయారు కావడం లేదు. ఇది ఒక్క ఆయిల్ పామ్ మగ గెలల మీద మాత్రమే బ్రతుక గలుగుతుంది. ఉష్ణోగత 35-40 డిగ్రీలు దాటితే బ్రతకటం చాలా కష్టం. ఐదు కిలోమీటర్లు పరిధిలో ప్రయాణించగలదు కూడా. అక్కడక్కడ కొద్దీ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ నాటిన చోట ఈ సమస్య తీవ్రంగా ఉంటుంది. ఈ వివిల్స్‌ను ఆయిల్ పామ్ తోటలు బాగా విస్తరించిన ప్రాంతం నుంచి లేని ప్రాంతాలకు తీసుకువెళ్లి అక్కడి తోటలో వదిలి పెట్టాలి. అదే సమయం అక్కడ మగ గెలలు ఉండి, వేడి తక్కువగా ఉంటే వృద్ధి చెందుతాయి. ఆయిల్ పామ్ విస్తీర్ణం ఆ ప్రాంతంలో పెరిగితేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. నిరంతరం తోటలల్లో తేమ శాతాన్ని పెంచడం ద్వారా వాటిని రక్షించుకోవాల్సి ఉంటుంది. వేసవిలో మధ్యాహ్న సమయంలో రెండు, మూడు గంటల పాటు చిన్న చిన్న తుంపర్లుగా నీటిని వెదజల్లగలిగితే గాలిలో తేమ పెరిగి ఈ పురుగులు వృద్ధి చెందుతాయి. లేకుంటే ఆ సమయంలో ఓపెన్ అయిన ఆడ పుష్ప గుచ్చాలు పాలినేషన్ అవ్వక ఎండిపోతాయి. ప్రస్తుతం ఈ సమస్య ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఎక్కువగా ఉంది. కానీ రైతులకు దీనిపై సరైన అవగాహన కల్పించి, తగు సూచనలు చేసే నాథుడే లేడు. తోటలు నరికివేతకు ఇదో కారణంగా కనిపిస్తోంది.

లక్ష్యం ఘనమే

గత బీఆర్ఎస్ ప్రభుత్వమైనా, నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా పామాయిల్ సాగు లక్ష్యాన్ని ఘనంగా నిర్దేశించుకుంది. మొత్తంగా 20 లక్షల ఎకరాల సాగు నిర్దేశించుకుంది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి చేసింది మాత్రం 8.24 లక్షల ఎకరాలే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 12, 488 ఎకరాలే లక్ష్యం పెట్టుకుంది. మొత్తం రైతులు 27,792 మంది ఉన్నారు. పామాయిల్ సాగును దేశ వ్యాప్తంగా కేంద్రం ప్రోత్సహించాలని భావిస్తున్నది. అందుకను గుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సాగును ప్రోత్సహించాలని భావించింది. ప్రారంభంలో ఆర్భాటంగా ప్రోత్సహించిన రాష్ట్ర ప్రభుత్వం క్రమేణా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో తప్ప.. మిగతా జిల్లాల్లో తోటల పెంపకం నత్తనడక సాగుతున్నది. నేల స్వభావం, పుష్కలమైన నీటి వసతి, నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండాల్సిందే. నీటి వసతి లేకుంటే పూత ఎండిపోవడంతో పాటు రైతుకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది. గెల ముల్లుగా తయారై ఆయిల్ రాదు. ముఖ్యంగా నర్సరీల్లో పెరుగుతున్న మొక్కలు కూడా బలంగా లేకపోవడంతో అవి పెరిగి పెద్దవైన తర్వాత కాపు మీద ప్రభావాన్ని చూపుతాయి. వీటన్నింటినీ పట్టించుకోవాల్సిన ఆయిల్‌ఫెడ్ అధికారులు అందుబాటులో ఉండటం లేదని రైతులు వాపోతున్నారు.

పామాయిల్ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలో పామాయిల్ సాగు పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. సాగుపై మెలవకులు, సలహాలు ఇచ్చేందుకు నిపుణులను నియమించాలి. సాగు విస్తీర్ణానికి తగిన సిబ్బంది లేరు. ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తప్ప మిగతా జిల్లాల్లో నిపుణులు లేరు. దీంతో రైతులకు సరైన సమయంలో సలహాలు అందడం లేదు. రైతులను అన్ని విధాలా ప్రోత్సహించాలి.

- తంబూరు మహేశ్వర్‌రెడ్డి, అధ్యక్షులు, అశ్వారావు పేట జోన్ ఫార్మర్ సొసైటీ

ఖతార్ అమీర్‌కు మోడీ ఘన స్వాగతం



న్యూఢిల్లీ : ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘనస్వాగతం పలికారు. రెండురోజుల భారత పర్యటన కోసం సోమవారం వచ్చిన తమీమ్ కోసం న్యూఢిల్లీ విమానాశ్రయానికి మోడీ స్వయంగా వెళ్లి స్వాగతం పలకడం విశేషం. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును తమీమ్ కలుసుకోనున్నారు. అదే రోజు ప్రధానమంత్రి మోడీతోనూ చర్చలు జరపనున్నారు. మన దేశంలో కతర్ అమీర్ పర్యటించడం ఇది రెండోసారి. 2015 మార్చిలో ఆయన తొలిసారి భారతదేశాన్ని సందర్శించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

'వందేండ్ల ముందుచూపు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ రచించిన 'వందేండ్ల ముందుచూపు' పుస్తకాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో ఆవిష్కరించారు. దశాబ్ది కాలంపాటు కేసీఆర్ కృషితో రాష్ట్ర పునర్నిర్మాణంలో నీళ్లు, నిధులు, నియామకాలకు సంబంధించి బలమైన పునాదులు వేశారని రచయిత తెలిపారు. ఆర్బీఐ నివేదిక గణాంకాలతో ఆ పుస్తకాన్ని రచించి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆయనకు కానుకగా అందించారు. చితికిపోయిన తెలంగాణ పల్లెను తిరిగి చిగురించేటట్టు చేశారని పేర్కొన్నారు. నీళ్లెక్కని ఎగువ భూములకు నీళ్లందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. అనేక రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణను పదేండ్లలో దేశానికే మోడల్‌గా చేశారంటూ ఆర్బీఐ చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఒద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, తక్కెళ్లపల్లి రవీంద్రరావు, మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, వి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ కలెక్టర్ టీచర్ అయిన వేళ..

- పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి.. : కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి సందర్శించారు. తరగతి గదిలో పదో తరగతి విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. అనంతరం బోర్డుపై రాస్తూ, గణిత సబ్జెక్టులో వారి సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులతో లెక్కలు చేయించారు. పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ వెంట డీఈఓ పి.రామారావు, కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, తహసీల్దార్ మల్లేష్, ఎంపీడీఓ సురేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రాహుల్‌గాంధీ మతం, అభిమతం కులగణనే

- ఆయనపై బండి వ్యాఖ్యల్ని ఖండిస్తున్నా : మంత్రి డాక్టర్ సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాహుల్‌గాంధీ మతం, అభిమతం కులగణన చేయాలన్నదేనని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. సోమవారం ఆమె సచివాయంలో మీడియాతో మాట్లాడారు. రాహుల్‌గాంధీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలనే రాహుల్ గాంధీ కుల గణన కోసం డిమాండ్ చేస్తున్నారన్నారు. కుల గణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. 30ఏండ్లుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా రాహుల్‌గాంధీ పని చేస్తున్నారని గుర్తు చేశారు. విద్వేషాలు రెచ్చగొట్టడం, విధ్వంసాలను సృష్టించడం బీజేపీ విధానమని విమర్శించారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పని చేస్తున్నారని చెప్పారు. బీజేపీ విద్వేష పూరిత రాజకీయాలు కావాలా? కాంగ్రెస్ తపిస్తున్న శాంతి, సమానత్వం అభివృద్ధి కావాలా? అన్న దాన్ని ప్రజలే తేల్చుకోవాలన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని విమర్శించారు. త్యాగాల వారసత్వంతో సమాజాభివృద్ధి కోసం, సమసమాజం కోసం రాహుల్‌గాంధీ పని చేస్తున్నారని కొనియాడారు. మోడీలా అదానీ ఆస్తుల పెంపకం కోసం రాహుల్ గాంధీ పనిచేయటం లేదన్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే ఈరోజు దేశాన్ని నిలబెడుతున్నాయని నొక్కిచెప్పారు.

ఆలయం వద్ద పసికందు

- వదిలివెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు
- అల్వాల్ పీఎస్ పరిధిలో ఘటన



నవతెలంగాణ-అల్వాల్

అప్పుడే పుట్టిన శిశువును గుర్తు తెలియని వ్యక్తులు ఓ ఆలయం వదిలి వెళ్లిన హృదయవిదారక ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ పీఎస్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూదేవినగర్ సమీపంలోని పోచమ్మ దేవాలయం వద్ద ఓ పసికందు(మగ శిశువు)ను గుర్తు తెలియని వ్యక్తులు వదిలిపెట్టి వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున పసికందును గమనించిన స్థానికులు అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని శిశువుకు ప్రథమ చికిత్స కోసం వెంటనే నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు బాబును పరీక్షించి ఆరోగ్యంగా ఉన్నట్టు నిర్ధారించారు. పోలీసులు ఈ విషయాన్ని చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయగా వారు శిశువు సంరక్షణ బాధ్యతలు తీసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో విద్యారంగం

- బడ్జెట్‌లో సరిపడా నిధుల కేటాయింపుల్లేవ్
- మతోన్మాదాన్ని జొప్పించే యత్నాలను తిప్పి కొడదాం
- విద్యారంగాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 7వ మహాసభ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో/దుండిగల్

దేశంలో విద్యారంగం ప్రమాదంలో ఉందని, ఈ రంగానికి బడ్జెట్ కేటాయించకుండా గాలికొదిలేసి ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 7వ మహాసభ సోమవారం ప్రారంభమైంది. మొదటి రోజు ప్రగతినగర్ బతుకమ్మ ఘాట్ నుంచి సుందరయ్య భవన్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గు చేటన్నారు. విద్యారంగంలో మతోన్మాదాన్ని తీసుకురావాలనే నిర్ణయాన్ని తిప్పికొడతామన్నారు. పాఠ్యపుస్తకాల్లో శాస్త్రీయమైన విద్య కోసం ప్రయత్నించకుండా మతోన్మాద విద్య కోసం ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని పట్టించుకోవడమే మానేసిందని అన్నారు. విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేసిన ఏచూరి లాంటి మేధావులైన నాయకులను ఆదర్శంగా తీసుకుని పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి వైపు అడుగులు వేయాలని, లేదంటే రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలను పట్టించుకోవడం లేదన్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. మండలానికో జూనియర్ కాలేజీ, నియోజకవర్గానికో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో షిఫ్ట్ వైజ్‌గా నడుస్తున్న జూనియర్, డిగ్రీ కాలేజీలను పూర్తిస్థాయిలో నడపాలని డిమాండ్ చేశారు. గుర్తింపు లేని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై విద్యాధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లా ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రోత్సహించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలుగు యూనివర్సిటీ, జేఎన్టీయూ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్స్, పర్మినెంట్ వీసీలను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్, జిల్లా ఆఫీస్ బేరర్స్ అవినాష్, అరుణ్, వంశీ, జిల్లా కమిటీ సభ్యులు భగత్, సుబ్బు, మహేశ్వర్, నాయకులు నందీశ్వర్, వాసు, అజయ్, కీర్తన, కృష్ణవేణి, శివ, శ్రీకాంత్, పల్లవి, శ్రీను పాల్గొన్నారు.

డిగ్రీ సైన్స్ కోర్సుల్లో మ్యాథ్స్

- ఆర్థమెటిక్, రీజనింగ్ ఉండాలని ఉన్నత విద్యామండలి సమాలోచన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీలో బయాలజీ, బాటనీ, మైక్రోబయాలజీ వంటి సైన్స్ కోర్సుల్లో మ్యాథ్స్ కూడా ఉండాలని ఉన్నత విద్యామండలి సమాలోచన చేస్తున్నది. సైన్స్ విద్యార్థులకు ఆర్థమెటిక్, రీజనింగ్ ఉంటే బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చింది. అందులో భాగంగానే బీఎస్సీ (బీజెడ్‌సీ) కోర్సులో మ్యాథ్స్ సబ్జెక్టును చేర్చాలని భావిస్తున్నది. ఈ దిశగా డిగ్రీ సిలబస్‌ను మార్చాలని ఉన్నత విద్యామండలి అధికారులు కసరత్తు చేస్తున్నారు. డిగ్రీ పూర్తయ్యాక పోటీ పరీక్షల కోసం విద్యార్థులు సన్నద్ధమవుతున్న విషయం తెలిసిందే. గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల్లో మ్యాథ్స్‌కు సంబంధించిన ఆర్థమెటిక్, రీజనింగ్ అంశాలపై ప్రశ్నలుంటాయి. వాటిని అర్థం చేసుకుని మార్కులను సంపాదించడం కోసం సైన్స్ అభ్యర్థులు కోచింగ్‌ల బాట పడుతున్నారు. రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ విషయం ఉన్నత విద్యామండలి, విశ్వవిద్యాలయాల దృష్టికి వచ్చింది. అందు కోసమే డిగ్రీ స్థాయిలోనే సైన్స్ విద్యార్థులకు మ్యాథ్స్‌పైనా అవగాహన కల్పిస్తే బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చాయి. ఈ దిశగా సిలబస్‌లో మార్పులు చేసే అవకాశమున్నది.

సోమవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో బీఏ ఆర్ట్స్, సోషల్ సైన్స్, బీఏ ఆనర్స్ (తెలుగు) సిలబస్‌పై సబ్జెక్టు నిపుణుల సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించేలా సిలబస్‌లో మార్పులు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్లు ఈ పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు వచ్చే కార్మికులకు డబుల్‌డ్యూటీ సొమ్ము చెల్లించాలి

- టీజీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ యాజమాన్యం కార్మికులు, ఉద్యోగులకు 'పవర్ శిక్షణ' పేరుతో వివిధ అంశాలపై ఒక్కరోజు శిక్షణ ఇవ్వాలని నిర్ణయం చేసిందనీ, దీనికి హాజరయ్యే సిబ్బందికి డబుల్‌డ్యూటీ అమౌంట్ చెల్లించాలని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) డిమాండ్ చేసింది. ఈ శిక్షణకు తమ సంఘం వ్యతిరేకం కాదనీ, అది కార్మికుల నైపుణ్యాలు పెంచే విధంగా ఉండాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్‌రావు పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణల ద్వారా నిజంగానే డ్రైవర్లు, కండక్టర్లలో ఏ నైపుణ్యాలను పెంచుతున్నారో యాజమాన్యానికి అర్థం కావల్సిన అవసరం ఉందన్నారు. సంస్థలో పెరిగిన పని భారం, డ్యూటీల్లో పని గంటల పెంపు, సింగిల్ క్రూ పేరుతో 12 నుంచి14 గంటల పాటు పనిచేయిస్తున్నారని వివరించారు. కుటుంబ అవసరాలకు కూడా సెలవులు దొరక్క కార్మికులు ఇబ్బంది పడుతున్నారనీ, ఆ పనుల్ని స్పెషల్ ఆఫ్ లేదా శెలవురోజు చేసుకొందామని ప్లాన్ చేసుకుంటారని వివరించారు. ఆ రోజుల్లోనే యాజమాన్యం నిర్వహించే క్లాసులకు హాజరు కావాలనీ, దానికి రూ.200 మాత్రమే ఇస్తామని నోటీసు బోర్డులు వేయడాన్ని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. శిక్షణ కోసం కార్మికులను బలవంత పెట్టవద్దని, కుటుంబ అవసరం ఉందన్న వారిని మినహాయించాలని డిమాండ్ చేశారు. ఆఫ్ / స్పెషల్ అఫ్‌లో శిక్షణకు హాజరయ్యేవారికి ఆ రోజును డబుల్‌డ్యూటీగా పరిగణించి, ఆ సొమ్ము చెల్లించాలని కోరారు.

పీసీసీ అధ్యక్షుడికి టీజీయూఈఈయూ వినతి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీఎస్‌యూఈఈయూ) పీసీసీ అధ్యక్షులు బీ మహేష్‌కుమార్ గౌడ్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు యూనియన్ ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ వీ గోవర్ధన్, జాయింట్ సెక్రెటరీ జే ప్రసాద్‌రాజు, ఎన్పీడీసీఎల్ కంపెనీ ఉపాధ్యక్షులు కర్నాల అనిల్‌కుమార్ ముదిరాజ్, శ్రీకాంత్, పండుగ స్వామి తదితరులు సోమవారం పీసీసీ అధ్యక్షుడిని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ వంటి పలు దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు. అనంతరం ఏఐసీసీ ఓబీసీ విభాగం కోఆర్డినేటర్ రుద్ర సంతోష్‌కు కూడా వినతిపత్రం సమర్పించారు.

సీఈసీగా జ్ఞానేశ్ కుమార్..



న్యూఢిల్లీ : భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్‌ను నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయనతోపాటు ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషిని నియమించారు. అంతకుముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా సీఈసీ నియామక తగదని, సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఆగమని కాంగ్రెస్ పార్టీ నేతలు అభిషేక్ మను సింఘ్వి , అజయ్ మాకెన్ మీడియాకు వివరించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో భేటీ అనంతరం నూతన సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గుచూపింది. స్వల్పవ్యవధిలోనే నూతన సీఈసీ నియామకానికి ఆమోదముద్ర వేయటం గమనార్హం.

కేరళ కేడర్‌కు చెందిన జ్ఞానేశ్ కుమార్ ప్రస్థానం

జ్ఞానేశ్ కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. అంతకుముందు ఆయన హోం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలోని సహకార, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖల కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌తోసహా అయోధ్య కేసుపై సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించిన విషయాలను చూసేందుకు హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి ఆయన నేతృత్వం వహించారు. 2029 జనవరి 26 వరకూ ఆయన సీఈసీగా కొనసాగనున్నారు. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీ కాలం మంగళవారంతో ముగియనుంది.

ఏపీఎఫ్ఆర్ఏను రద్దు చేయాలి

- అరుణాచల్‌లో ఏసీఎఫ్ 8 గంటల నిరాహారదీక్ష
- పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేల, వేలాది మంది నిరసనకారులు

ఈటానగర్ : అరుణాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద చట్టం అక్కడి క్రైస్తవ గ్రూపులకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నది. అరుణాచల్ ప్రదేశ్ మత స్వేచ్ఛ చట్టం(ఏపీఎఫ్ఆర్ఏ), 1978 అమలుకు అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. అయితే, ఈ చట్టం అమలును అరుణాచల్ క్రిస్టియన్ ఫోరమ్ (ఏసీఎఫ్) వ్యతిరేకిస్తున్నది. ఇందులో భాగంగా పిలుపునిచ్చిన ఎనిమిది గంటల నిరాహార దీక్షను విజయవంతంగా ముగించింది. ఈటానగర్‌లో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. ఇందులో పలువురు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.ప్రభుత్వం తీరును, నిర్ణయాన్ని నిరసనకారులు వ్యతిరేకించారు. ఈ మేరకు పలు పోస్టర్లు ప్రదర్శించారు. 'ఏపీఎఫ్ఆర్ఏ రద్దు మా డిమాండ్', 'మమ్మల్ని ఒకరికి ఒకరిని వ్యతిరేకంగా మార్చొద్దు', 'ఏపీఎఫ్ఆర్ఏ అమలులో గౌరవం లేదు' అనే సందేశాలున్న పోస్టర్లను నిరాహారదీక్షలో పాల్గొన్నవారు చూపెట్టారు. మత విశ్వాసాన్ని అంగీకరించే స్వేచ్ఛ, నమ్మకాన్ని ఉల్లంఘిస్తుందని ఏసీఎఫ్ అధ్యక్షులు తార్హ్ మిరి అన్నారు. " మేము ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాం. మత మార్పిడి నిరోధక చట్టం 11 రాష్ట్రాల్లో అమలులో ఉన్నది. ఇది క్రైస్తవ మతానికి మాత్రమే వ్యతిరేకం" అని ఆయన ఆరోపించారు. 2018లో, ఈ క్రూరమైన చట్టాన్ని వ్యతిరేకిస్తానన్న రాష్ట్ర సీఎం పెమా ఖండూ, దానిని అమలు చేస్తామని గతేడాది చెప్పాడనీ, ఇది ఆయన ద్వంద్వ విధానమని తెలిపారు. ఏపీఎఫ్ఆర్ఏ అమలు ప్రజల్లో ద్వేషాన్ని రగులుస్తుందని ఏసీఎఫ్ సెక్రెటరీ జనరల్ జేమ్స్ టెకి తారా అన్నారు.

మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం

ప్రయాగ్‌రాజ్ : ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం జరిగింది. అయితే సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈరోజు మధ్యాహ్నం సెక్టార్ -8 ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అధికారులు వెంటనే అప్రమత్తమై.. అక్కడి నుండి యాత్రికులను ఖాళీ చేయించారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు.కాగా, మహాకుంభమేళాలో 30 రోజుల వ్యవధిలో అగ్నిప్రమాదం జరగడం ఇది ఏడోసారి కావడం గమనార్హం.

వివాహిత అదృశ్యం



నవతెలంగాణ-నాగోల్

ఇంటి నుంచి బయలుదేరిన ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శివ నాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ డివిజన్ పరిధిలోని అజయ్ నగర్‌లో నివాసముంటున్న 23 ఏండ్ల బొల్లు వైష్ణవి ఈనెల 16న సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో బట్టలతోపాటు బంగారం నగలు కలిగిన బ్యాగుతో బయలుదేరి తిరిగిరాలేదు. ఆమె ఆచూకీ కోసం భర్త బొల్లు రంజిత్ పరిసర ప్రాంతాలతో పాటు బంధుమిత్రుల వద్ద విచారించిన ఫలితం లేకపోయింది. దాంతో భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన వైష్ణవి ని 2023 అక్టోబర్‌లో ప్రేమ వివాహం చేసుకున్నట్లు భర్త ఫిర్యాదులో పేర్కొన్నట్టు పోలీసులు తెలిపారు.

భవన నిర్మాణ కార్మిక రంగం బలోపేతానికి కృషి

- కేతరాజు నర్సింహా



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాడుతూ కార్మిక సంఘం బలోపేతం కోసం కృషి చెస్తానని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి కేతరాజు నర్సింహా అన్నారు. జూబ్లీహిల్స్ లోని రావినారాయణరెడ్డి ఆడిటోరి యంలో ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభ లను ఘనంగా నిర్వహించారు. మహాసభలో జిల్లా కోశాధికారిగా కేతరాజు నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఏఐటీయూసీ జిల్లా నాయకత్వానికి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తు న్నానన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత ను అప్పగించినందుకు కార్మికుల పక్షాన శక్తి వంచన లేకుండా పని చేస్తూ భవనం నిర్మాణ కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టిఅన్నారం గ్రామ రెవిన్యూ సర్వేనెం. 127/1లోని ప్రభుత్వ భూమిని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, రాజకీయ నాయ కులు ఆక్రమించి కుమ్మక్కై ప్లాట్లు చేసుకొని అమ్ముకుం టున్నారని వారిపైన చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక నాయకులు, మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్ సోమవారం పిర్యాదు చేశారు. అలాగే అదే గ్రామ రెవిన్యూ సర్వేనెం. 127/3 లోని ప్రభుత్వ భూమిని (ప్రొహిబిటెడ్) ఆక్రమించి భూ కబ్జాకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇట్టి ఆక్రమణలపై గత 5 సంవత్సరాల నుంచి గ్రామస్తులు, ప్రజాసంఘాలు, సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో వివిధ దఫాలుగా గత కలెక్టర్, ఆర్డీఓ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి రెవిన్యూ అధికారులు కంటిచూపు చర్యగా వచ్చి చూసిపోవడం తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆక్రమణ భూమిలో కబ్జాదారులు స్వేచ్ఛగా ఇండ్లు నిర్మిస్తున్నారని, దానికి మాజీ కౌన్సిలర్ భర్త సహకరి స్తున్నారని ఆరోపించారు. పైగా రూ.34 లక్షల మున్సిపల్ నిధులతో రోడ్లు కూడా వేశారన్నారు. అక్కడ ఎలాంటి నివాసాలు లేవని, కేవలం సిమెంట్ బ్రిక్స్ తయారీ కంపెనీ, స్క్రాబ్ దుకాణం, గోదాంలు మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జాచేయడమే కాక నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అధికారులు, స్థానిక మాజీ కౌన్సిలర్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సుమారు 40 సంవత్సరాల క్రితం సర్వేనెం. 127/1లో తవ్విన పురాతనమైన మంచినీళ్ళ బావిని పూడ్చివేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం ఆస్తులు కాపాడాలని కోరారు.

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

- ఎవరి పనులను వారే బాధ్యతగా చేయాలి
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి
- జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 139 అర్జీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించరాదని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి అక్రమ నిర్మాణాలపై సర్కిళ్లలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారహితంగా ప్రవర్తించడం సరికాదని, ఎవరి పనులు వారు బాధ్యతగా చేయాలన్నారు. నిబంధనల మేరకు అధికారులు పనిచేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు స్పీకింగ్ ఆర్డర్స్ జారీ అయిన తర్వాత వెంటనే అనుసరించాల్సిన తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నిబంధనల మేరకు అక్రమ నిర్మాణాలు తొలగించడంలో వెనకడుగు వేయరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 57 విన్నపాలు రాగా, జీహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 82 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, సీపీపీ శ్రీనివాస్, గీతా రాధిక, పంకజ, సుభద్ర దేవి, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, సీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, యూబీడీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, అడిషనల్ సీసీపీ గంగాధర్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, డిప్యూటీ సీఈ పనసారెడ్డి, హౌసింగ్ ఈఈలు పీవీ రమణ, రాజేశ్వర్ రావు. వాటర్ వర్క్స్ సాయి రమణ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

మహనీయుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి యువతకు పిలుపునిచ్చారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ కమలనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే, అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రాం విగ్రహాలను మాజీ కార్పొరేటర్ మాదరి సురేఖ రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు మహనీయులు ఎంతో కష్టపడడంతో ఇంత ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నామన్నారు. మహనీయుల కలలు సాకారం చేసినప్పుడు ప్రజలు, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులుగా ఎదిగినప్పుడే మహనీయుల ఆశయాలు సాకారం అవుతా యాని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడే సమాజంలో సామజిక న్యాయం, సమానత్వం, విలువలు పెంపొందు తాయాని పేర్కొన్నారు. కేవలం విగ్రహాలు ఏర్పాటు చేయగానే సరిపోదు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళినప్పుడే వారికీ నిజమైన నివాళులు అని అన్నారు. మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ-తుర్కయంజాల్

లక్ష్మీ నగర్, సుందరయ్య కాలనీల దగ్గర వదిలేసిన డ్రయినేజీ పైప్ లైన్ ను తొర్రూర్ రోడ్డు వరకు వేయాలని కోరుతూ సోమవారం తుర్కయంజాల్ మున్సిపల్ డీఈకి సీపీఐ(ఎం) ఇంజపూర్ బాధ్యులు మండల సత్యనారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కమ్మగూడ మస్కత్ డైరీ, ప్రగతి నగర్, రాజ రంజిత్ కాలనీ, టీచర్స్ కాలనీ, సాయి ప్రియ కాలనీ, వెంకటేశ్వర కాలనీ చుట్టుపక్కల ఉన్న ఇంకా అనేక కాలనీల డ్రయినేజీ వాటర్‌ను తీసుకొచ్చి వీకర్ సెక్షన్ కాలనీలైన లక్ష్మీ నగర్ సుందరయ్య నగర్ కాలనీ దగ్గర వదిలివేశారని పేర్కొన్నారు. దీనివల్ల దోమలు, పందులు, డ్రయినేజీ కంపువాసనతో కాలనీ వాసులు అనేకమంది రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుందరయ్య కాలనీకి ఆనుకొని హెచ్ఎండీఏ ఫారెస్ట్ ఉండడంవల్ల ఆ వాటర్ ను అక్కడ వదిలేయడం జరుగుతుందన్నారు. ఈ పైప్ లైన్ సైజుపెంచి తొర్రూర్ చెరువు వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. సుందరయ్య కాలనీతో పాటు ఆపిల్ అవెన్యూ కాలనీ, శ్రీరంగాపురం, శ్రీ శ్రీనివాస కాలనీ, లక్ష్మీనగర్ కాలనీలు ఈ డ్రయినేజీ వలన తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. గతంలో ఈ పైప్ లైన్‌ను పొడిగించాలని అధికారులను కోరినట్టు చెప్పారు. పొడిగించని యెడల పై కాలనీల ప్రజలను సమీకరించి భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ కార్యదర్శి డి. కిషన్, ఇల్లూరి భాస్కర్, పార్టీ సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శులు పోడేండ్ల శ్రీనివాసులు, ఐతరాజు కష్ణ, మెతుకుల నరసింహ, సాయి, కే సత్యం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధి లో గల శ్రీ రమణ కాలనీ ఫేస్-1 రోడ్ నెంబర్ 3లో గత కొంతకాలంగా డ్రయినేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సంగతి విదితమే. ఆయా సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారి నిధులు సుమారు రూ 10.50 లక్షలతో పనులకు సోమవారం స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో శ్రీ రమణ కాలనీ ఫేస్ 1లో ఓపెన్ జిమ్ మంజూరు చేసి, ఎక్కడైతే సీసీ రోడ్డు అవసరం ఉందో వాటికి నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-తుర్కయంజాల్

లయన్స్ క్లబ్ ఆఫ్ రగన్నగూడ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో కామిని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ లయన్ ఎల్మటి వెంకటరెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 383మంది విద్యార్థినీ, విద్యార్థులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఎముకలు, కండ్ల డాక్టర్లు, గైనకాలజిస్టులు, జనరల్ ఫిజీషియన్లు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. త్వరలోనే ఎస్ఎస్ఆర్ నగర్ కాలనీలోని స్కూల్‌లో వైద్య శిబిరం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాగన్నగూడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సామ భీంరెడ్డి, నాయకులు పూజారి శంకరయ్య గౌడ్, రాజబాబు వెంకటేశ్వరరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి, కామినేని హాస్పిటల్ పీఆర్వో యాదగిరి, పలువురు డాక్టర్లు నికిత, కావ్య, పుష్పలత, నవ్య, నర్సులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బీసీసీ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులుగా వెంకట్

నవతెలంగాణ -హయత్ నగర్



బీసీసీ రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహణ అధ్యక్షులుగా వెంకట్, జిల్లా సహాయ కార్యదర్శిగా మందుల కృష్ణ, కవిత, రమేష్, శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలు సందర్భంగా హయత్‌నగర్ మండలానికి చెందిన వారిని నియమించారు.నూతనంగా నియమితులైన వారిని సోమవారం పార్టీ మండల కార్యాలయంలో కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి శాలువతో సత్కరించారు. తదనంతరం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకట్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలు మరింత పెరిగాయని, సంఘం బోలోపేతంతో పాటు జిల్లాలో ఉన్న కార్మికుల అడ్డాలో మౌలిక వసతుల కోసం ఉద్యమిస్తానని, కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు సంక్షేమ బోర్డు నుంచి కార్మిక గురించి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి రామావత్ సక్రు నాయక్, అరుణ, సుశీల, యమునా, అలివేలు,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 18వ డివిజన్ హయత్ కౌంటి కాలనీలో జరిగిన వాటర్ ప్లాంట్ ప్రారంభ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి,నాయకులు కోలన్ తిరుపతి రెడ్డి, గిరి ముదిరాజ్, మైనార్టీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బడంగ్ పేట్

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కేసీఆర్ ఫ్లెక్సీలను చించొచ్చు కానీ.. ప్రజల గుండెల్లోంచి తొలగించలేరు..

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కేసీఆర్ జన్మదినం సందర్బంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - మీర్ పేట్

మాజీ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీ చించినంత మాత్రాన ప్రజల గుండెల్లోంచి కేసీఆర్ ముద్రను ఎవరూ తొలగించలేరని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు కట్టపై ఎమ్మెల్యే మొక్కలు నాటి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్‌కు ఆ భగవంతుడు నిండు నూరేండ్లు ప్రసాదించాలని, మళ్లీ రాజ్యాధికారంలోకి రావాలని మనస్ఫూర్తిగా ప్రార్థించానన్నారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు, రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి 10 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన అందించిన మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాలను ఒకతాటిపై తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఇది ఎవరు అవునన్నా కాదన్నా అక్షర సత్యం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ ఫోటో చూస్తేనే భయమేస్తుందని, అందుకే కేసిఆర్ ఫ్లెక్సీలను చించి వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి, రామిడి రామిరెడ్డి, దీప్ లాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, సోషల్ మీడియా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-దిల్ సుఖ్ నగర్

మాజీ సీఎం కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఆర్‌కేపురం డివిజన్ యువజన నేత నవీన్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి మాజీ సీఎం కేసీఆర్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసారు. రాష్ట్ర సాధన కోసం తెగించి కొట్లాడిన కేసీఆర్‌ను నేరుగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఆనందంగా ఉందని నవీన్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్సీ కవితకు నవీన్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



హస్తినాపురం : కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి ఆధ్వర్యంలో నందనవనం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు నారగోని శ్రీనివాస్ యాదవ్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ అంటే తెలంగాణ..

దిల్ సుఖ్ నగర్ : కేసీఆర్ అంటే తెలంగాణ, తెలంగాణ అంటే కేసీఆర్ అని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. బీఆర్ఎస్ ఆర్‌కే పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అధ్వర్యంలో సోమవారం డివిజన్‌లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ రాజీలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ సాధించిన కేసీఆర్ పదేండ్ల పాటు తెలంగాణ ప్రాంతాన్ని పచ్చగా ఉంచారన్నారు. ప్రపంచ చరిత్రలో తెలంగాణకు ఒక సువర్ణ అక్షరాలతో లిఖించదగిన పోరాటాన్ని కేసీఆర్ అందించారని కొనియాడారు. పెండ్యాల నగేష్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా రాష్ట్ర సాధన కోసం రాష్ట్ర ప్రజలందరినీ ఒక్క తాటిపైకి తెచ్చిన ఘనత కేసీఆర్‌దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడతారని ఆయన జోస్యం చెప్పారు. డివిజన్ పరిధిలోని హరిపురి కాలనీలో కేసీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మొక్కలు నాటారు. అనంతరం అల్కాపురి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గం ఉద్యమ కారుల సంఘం కన్వీనర్ న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమ కారులు మారోజు రామాచారి, కొండ్రు శ్రీనివాస్, పార్టీ నేతలు సాజిద్, సిద్దగౌని వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, రమేష్ కురుమ, మహేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, బండారు మల్లేష్, శివ నాయక్, మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళ రెడ్డి, అనురాధ, యాదమ్మ, బుజ్జిబాయి, పుణ్యవతి, కల్పన, రేవతి, హైమవతి, మనీషా, అరుణ, కీర్తన, హరిపురి కాలనీ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ : కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ మామిడిపల్లి 12వ డివిజన్ రంగనాయకుల కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసినట్టు మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాతం బాలరాజు యాదవ్, మహేష్ ,గుడి అనిల్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే పి సబిత ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు బీఆర్ఎస్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ పాత గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. అనంతరం పలు కాలనీల లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు అనేక



కొత్తపేట : చైతన్యపురిలోని ఆదర్శ అనాధ పిల్లల ఫౌండేషన్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ పనిగిరి కాలనీలోని ఆదర్శ ఫౌండేషన్‌లో నిర్వహించారు. అనాథ పిల్లలతో కేక్ కట్ చేయించి పిల్లలకు అల్పాహారము, పండ్లు, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, అజయ్ కుమార్, రవి యాదవ్, ప్రవీణ్ చారి, సాయి యాదవ్, సూర్య సుబ్బు, ఉదర రాజేష్, గణేష్, కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు సురార్పు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ యాకుత్ పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి నాయకులతో కలిసి బీఆర్ఎస్ కార్యాలయం ముందు 2021 సంవత్సరంలో నాటిన చెట్లు మొక్కల గుర్తు చేసుకుంటూ ఆ చెట్టు పెద్దగా అయిందని స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పేదలకు పంచారు. ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివద్ధి మాజీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేండ్లు జీవించాలని ఆ భగవంతున్ని కోరారని అధ్యక్షులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ - చంపాపేట్

తెలంగాణ స్ఫూర్తి ప్రదాత కేసీఆర్

▸ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్ర సాధనలో అహర్నిశలు పోరాడి సాధించిన తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన స్ఫూర్తి ప్రదాత కేసీఆర్ అని బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను సోమవారం బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ గండి చెరువులో ఒకరి మృతదేహం లభ్యం, మరో మృతదేహం కోసం గాలింపు



నవతెలంగాణ -శామీర్ పేట

ఈ నెల 16న పొన్నాల చిత్తరమ్మ గండి చెరువులో గల్లంతైన పాలసంతుల బాలు, అలలికంటి సందీప్ సాగర్‌ల ఆచూకీ కోసం శామీర్ పేట పోలీసులు, ఫైర్ సిబ్బంది గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చేపట్టగా సోమవారం సందీప్ సాగర్ మృతదేహం చెరువులో తేలగా, బయటకి తీసి శవ పంచనామా నిర్వహించారు. అనంతరం శవ పరీక్ష కొరకు గాంధీ ఆస్పత్రి తరలించారు. శవపరీక్ష అనంతరం మృతుడి రక్త సంబంధికులకు మృతదేహన్ని అప్పగించారు. మరో వ్యక్తి పాలసంతుల బాలు ఆచూకీ కోసం శామీర్ పేట పోలీసులు, ఫైర్ సిబ్బంది గజ ఈతగాళ్ల సహాయంతో చెరువులో వెతుకుతున్నారు.

స్ఫూర్తి గ్రూప్‌లో జోర్డాన్ బ్రూనో 425వ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో జోర్డాన్ బ్రూనో 425వ వర్ధంతి సందర్భం గా నివాళి కార్యక్రమం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షతన నిర్వహించారు. ప్రారంభ సూచికగా సామాజిక ఉద్యమ నాయకులు జయరాజు, విఠల్ రావులు బ్రూనో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ జోర్డాన్ బ్రూనో 1548 సంవత్సరంలో ఇటలీలో జన్మించారని తెలిపారు. ఆయన క్రైస్తవ మత బోధకుడిగా పనిచేస్తున్న సందర్భంలోనే అనేక గ్రంథాలు చదివి బైబిల్‌లో చెప్పిన భూమి కేంద్ర సిద్ధాంతం తప్పని తెలుసుకున్నారని చెప్పారు. పరిశోధన చేసి భూమి సూర్యకేంద్రంగా పనిచేస్తుందని కనుగొన్నారని తెలిపారు. అయితే బైబిల్‌కు వ్యతిరేకంగా ఈ వాదన ఉన్నదని ఆనాటి క్రైస్తవ మత పెద్దలు బ్రూనోను చిత్రహింసలు గురిచేసి తన సిద్ధాంతం తప్పని బైబిల్ చెప్పిన భూమి కేంద్ర సిద్ధాంతం సరైనదని ప్రచారం చేయాలని నిర్బంధించారని తెలిపారు. చివరకు మంటలు పెట్టి ఒప్పుకోవాలని బలవంతం చేసినా తన జీవితం కన్నా సత్యం కోసం నేనెప్పుడూ తలవంచనని బదులిచ్చారని చెప్పారు. చివరకు మత పెద్దలు 1600 సంవత్సరంలో ఫిబ్రవరి 17వ తేదీన సజీవ దహనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జోర్డాన్ బ్రూనో చెప్పినది సత్యమని తెలిసి ప్రపంచమంతా ఆయన నివాళులర్పించారని అన్నారు. అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు, జి శివరామకృష్ణ, శ్రీనివాసరావు, శారద ప్రసంగించారు. అనంతరం సభికులందరూ బ్రూనో చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విఠల్‌రావు, జి.శివరామకృష్ణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రయినేజీ, బీటీ రోడ్ల ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని ఏఎస్‌రావు నగర్ కాలనీలో 600ఎంఎం డయా నూతన భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ పైపు లైన్లు, బీటీ రోడ్ల ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాగేందర్‌కు కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ మల్కాజిగి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ విఠల్ నాయక్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ.. ఏఎస్‌రావు నగర్ కాలనీ లో 600ఎంఎం డయా నూతన భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ పైపులైన్లు, బీటీ రోడ్ల ఏర్పాటు కోసం కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లితే ఆయన కాప్రా ఎగ్జిక్యూటివ్‌ను కలవమని చెప్పారని తెలిపారు. ఆయన సూచన మేరకు కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి సమస్యలను కాప్రా ఎగ్జిక్యూటివ్ దృష్టికి తీసుకెళ్లాని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీరు బాలకృష్ణ, కోఆపరేటివ్ హౌస్ కన్స్ట్రక్షన్ సొసైటీ సెక్రటరీ సోమయ్య చారి, కాంగ్రెస్ నాయకులు అజీజ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షం



▸ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ముందుకెళ్లిందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్టింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్కాజిగిరి ప్రభుత్వ ఆస్పత్రిలోని పేషెంట్లకు పండ్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పదేండ్ల సుదీర్ఘ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా వర్ధిల్లి, అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అలాంటి అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి మరలా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు నడిచే సమయం త్వరలోనే రానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత యాదవ్, బీఆర్ఎస్ నాయకులు రాము యాదవ్, రావుల అంజయ్య, జగదీష్ గౌడ్, జేఏసీ వెంకన్న, మూరుగేశ్, జీ కే హనుమంతు రావు, మధుసూదన్ రెడ్డి, అమీనుద్దీన్, శేఖర్ గౌడ్, భైరు అనిల్, సాయి, రాజేష్, వంశీ తదితరులున్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను సోమవారం ప్రతాపసింగారం పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కె.సుభాష్ నాయక్, భీంరెడ్డి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపల్‌లో సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



పోచారంలో..

పోచారం మున్సిపల్ పరిధిలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయనకు గుత్తాసుఖేందం రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, మహేష్, ఉపాధ్యక్షులు నాగరాజుస, కీసరగుట్ట ఆలయ కమిటీ ధర్మకర్త సగ్గు అనిత దివాకర్, శ్యామల అమరేందం, టీపీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, జీవరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఇత్తడి రవీందర్, బర్ల దేవేందర్ ముదిరాజ్ గౌడ్ వినోద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ కూతాడి సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి సతీష్ గౌడ్‌లు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. -నవతెలంగాణ,జవహర్ నగర్



మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.
-నవ తెలంగాణ,జవహర్ నగర్

విద్యార్థులు బంగారు భవిష్యత్తు కోసం కష్టపడాలి

▸ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం





నవతెలంగాణ- మేడ్చల్

విద్యార్థులకు అనుకూల పరిస్థితులు లేకునా కష్టపడి చదివి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదో తరగతి విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు. సోమవారం మేడ్చల్ మండలంలోని కిష్టాపూర్‌లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని (బాలికలు) తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది మొదటి మెట్టు అని, పరిస్థితులు ఎలా ఉన్నా కష్టపడి చదువుకోవాలని సూచించారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదో తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం కావాలో లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. సిలబస్ పూర్తైందా..అని, రివిజన్ ఎలా జరుగుతుందని, స్కూల్లో వసతులు ఎలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనశాలలో టేబుళ్ల, కుర్చీలు సరిపడా ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని తెలుసుకొని, మెనూ చార్టును పరిశీలించారు. ఏం వంట చేశారని వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్‌లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ లలిత, జోనల్ ఆఫీసర్ రజిత స్కూలులో ఉన్న మేజర్, మైనర్ రిపేర్లకు నిధులు కావాలని కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టరు పరిశీలించి కొత్త డ్రయినేజీ పైప్ లైన్, కూలిపోయిన ప్రహరీ నిర్మాణం, వసతి గృహం, స్కూలులోని ఫ్యాన్లు, లైట్లు, వైరింగ్ వంటి ఎలక్ట్రిసిటి మరమ్మతులు, టాయిలెట్ల రిపేర్లు, దోమల నివారణకు మెష్, ఫ్లోరింగ్ వంటి పనులకు అయ్యే ఖర్చుల అంచానాల ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఖాళీ స్థలంలో మొక్కలను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శైలజ, టీచర్లు, తదితరులున్నారు.

లక్ష్యాలను ఏర్పర్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలి



▸ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

▸ తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల కళాశాల తనిఖీ

నవతెలంగాణ - శామీర్‌పేట

ప్రభుత్వం నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తుందని, విద్యార్థులు వాటిని అందిపుచ్చుకొని లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మహిళా విద్యార్థులకు సూచించారు. నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే సంబరాల్లో సందర్భంగా సోమవారం శామీర్ పేట మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పీజీ మహిళా కళాశాల (జగద్గిరిగుట్ట)లో నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమకంటూ లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా ప్రయత్నించి లక్ష్యాలను సాధించాలన్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీని తనిఖీ చేసి విద్యార్థులు చేసిన పరిశోధనలను పరిశీలిం చారు. కాలేజీలో మౌలిక వసతు లు సరిగా ఉన్నా యా అని విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు. అదేవిధంగా విద్యార్థుల కు సరిపడా కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌లు ఉన్నాయా అని ప్రిన్సిపాల్‌ను అడిగితెలు సుకు న్నారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగారు. అనంతరం మెనూ చార్ట్, కాలేజీలోని వంటశాల, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఇష్రత్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై హత్య కేసులో ఐదుగురు అరెస్ట్



నవతెలంగాణ - మేడ్చల్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేడ్చల్ జాతీయ రహదారి 44పై ఆదివారం పట్ట పగలు జరిగిన హత్య ఘటనలో ఐదుగురిని అరెస్టు చేసినట్టు మేడ్చల్ జోన్ డీసీపీ ఎస్.కోటిరెడ్డి తెలిపారు. మేడ్చల్ ఆర్టీసీ బస్సు డిపో వద్ద సొంత అన్నను తమ్ముళ్లు ఇద్దరు పొడిచి హత్య చేసిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన 24గంటలు గడవక ముందే నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అరెస్టు వివరాలను డీసీపీ కోటిరెడ్డి సోమవారం మీడియాకు వివరించారు. కామారెడ్డి జిల్లా మచ్చారెడ్డి మండలం సోమవారం పేటకు చెందిన గుగులోతు ఉమేష్ మేడ్చల్ ఆర్టీసీ కాలనీలో ఉంటూ ప్రయివేట్ ఉద్యోగం చేసుకుంటున్నాడు. తాగుడుకు బానిసైన ఉమేష్ (23) తాగి కుటుంబ సభ్యులను వేధించే వాడని, ఆయన వేధింపులను తాళలేక మృతుడి సొంత తమ్ముడు రాకేష్, తన బంధువులైన గుగులోతు లక్ష్మణ్, భూక్య నవీన్, భూక్య సురేష్, భూక్య నరేష్‌ల సహకారంతో గుగులోతు ఉమేష్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా కత్తులను తీసుకొని ఉమేష్ ఇంటికి వెళ్లారు. అప్పటికే మద్యం మత్తులో ఉండి ఇంట్లో కుటుంబ సభ్యులను వేధిస్తుండడం చూసి భూక్య నవీన్, భూక్యా సురేష్‌సలు గూగులోతు ఉమేష్‌ను పట్టుకోగా గుగులోతు రాకేష్, గూగులోతు లక్ష్మణ్ కత్తులతో పొడిచేందుకు ప్రయత్నం చేయగా ఉమేష్ తప్పించుకొని పారిపోతుండగా వెంటపడి మేడ్చల్ బస్ స్టాండ్ సమీపంలోని ఎన్‌హెచ్ 44 జాతీయ రహదారి పై రాకేష్, గుగులోతు లక్ష్మణులు విచక్షణ రహితంగా కత్తులతో పొడవడంతో ఉమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయడంతో పాటు రెండు మోటార్ సైకిళ్లను, నిందితులు ఉపయోగించిన కత్తులను, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ తెలిపారు.

మేడ్చల్‌లో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



▸ పాల్గొన్న మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ - మేడ్చల్

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు గుడ్లపోచంపల్లి మున్సిపాలిటీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు హాజరై గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని సాకేత్ వెంచర్‌లో మొక్కలు నాటారు. అనంతరం గౌడవెల్లిలోని కృషి హెూమ్స్ అనాధాశ్రమంలో విద్యార్థుల మధ్య కేసీఆర్ బర్త్ డే వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. సంతోష్ కుమార్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దారన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మెట్టు శ్రీకాంత్ రెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ ఎంపీపీ జగన్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్ యాదవ్, పీఏసీఎస్ చైర్మెన్లు సద్ది సురేష్ రెడ్డి, రణదీప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి



▸ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమండ్ల చారి

▸ ఉప్పల్ భగాయత్‌లో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం కార్యాలయానికి శంకుస్థాపన

నవతెలంగాణ-ఉప్పల్

హక్కుల సాధన కోసం విశ్వబ్రాహ్మణులు, విశ్వకర్మలు ఐక్యంగా ఉద్యమించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హనుమండ్లచారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ భగాయత్‌లో కుల సంఘాల భవనాల నిర్మాణానికి కేటాయించిన స్థలంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యాలయానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమండ్ల చారి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అన్నోజు కృష్టాచారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కుల సంఘాల భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతో సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన వారు వినియోగించుకోని ఆర్థికంగా ఎదగాలని కోరారు. సంఘం సభ్యులకు నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పుల్లయ్య చారి, మహంకాళి నర్సింహ చారి, బుజ్జోజు శ్రీనివాస చారి, సోమయ్య చారి, నర్సింహచారి తదితరులున్నారు.

ఫ్లెక్సీల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్‌పై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం



▸ కమిషనర్ స్వామి నాయక్ కాంగ్రెస్‌కు తొత్తుగా వ్యవహరిస్తున్నారని విమర్శ

▸ కమిషనర్‌పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక

నవతెలంగాణ - మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ సిబ్బందితో తొలగింపజేయడంతో బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మాజీ సీఎం కేసీఆర్ బర్త్ డే సందర్భంగా అయోధ్య చౌరస్తా, గౌడవెల్లి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నేతలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నెలల తరబడి కాంగ్రెస్ ఫ్లెక్సీలు ఉన్నా పట్టించుకోని కమిషనర్ బీఆర్ఎస్ ఫ్లెక్సీలను గంటల వ్యవధిలోనే తొలగించడం పట్ల మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్ యాదవ్ మండిపడ్డారు. కమిషనర్ స్వామి నాయక్ కాంగ్రెస్‌కు తొత్తుగా మారారని, మరో మూడేండ్ల తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ ఎస్ పార్టీనే అని, అధికారులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ కో న్యాయం బీఆర్ఎస్‌కో న్యాయం చేస్తే అధికారంలోకి వచ్చాక మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. మున్సిపల్ కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

గౌడవెల్లి కార్యదర్శి పై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

గౌడవెల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని మున్సిపల్ సిబ్బంది తొలగించడం పట్ల బీఆర్ఎస్ నేతలు భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్‌లు గౌడవెల్లి కార్యదర్శికి ఫోన్ చేసి సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. కేసీఆర్ బర్త్ డే కు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు 24గంటలు గడవక ముందే ఎట్ల తొలగిస్తారని ప్రశ్నించారు.

చిల్కానగర్ చౌరస్తాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ చౌరస్తాలో కేసీఆర్ జన్మదినాన్ని డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. బాణాసంచార కాల్చి, మొక్కలను నాటి , మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్, చిల్కానగర్ డివిజన్ నాయకులు తదితరులు హాజరై కేక్ కట్ చేశారు.

మూడుచింతలపల్లి నూతన ఎంపీడీఓగా గీతారెడ్డి



నవతెలంగాణ -శామీర్‌పేట

మూడు చింతలపల్లి నూతన ఎంపీడీఓగా గీతారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఘట్కేసర్ మండల ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించానని తెలిపారు. ఈ నెల 11న మూడు చింతలపల్లి మండల ఎంపీడీఓగా బదిలీపై వచ్చానని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించి సోమరవారం పూర్తిస్థాయి విధుల్లో చేరానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

▸ బాలాజీ నగర్ ఏఈ సాంబశివ రావు

నవతెలంగాణ - జవాహర్ నగర్

33/11కేవీ బాలాజీ నగర్ సబ్-స్టేషన్ నుండి వెలువడే 11కేవీ సాయి బాబా ఫీడర్‌లో వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు బాలాజీ నగర్ మెయిన్ రోడ్డు, మోహన్ రావు కాలనీ, ఆనంద్ నగర్ కాలనీ, మార్కెట్ రోడ్డు, శాంతి నగర్, ముత్తు స్వామి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చంద్రగిరి కాలనీ, ఫైరింగ్ రేంజ్, సిటిజెన్ కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బాలాజీ నగర్ ఏఈ సాంబశివ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కవితతో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ వంజరి కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను కేసీఆర్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
-నవతెలంగాణ, కాప్రా



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల కాలం చేయడంతో సైనిక్ పురిలోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డిని, నీలం రెడ్డి కుటుంబ సభ్యులను మీడియా మిత్రులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శించారు. -నవతెలంగాణ,కాప్రా



జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్నికకు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ అధిష్టానం ఆదేశాలతో ఆర్వో సత్యనారాయణకు స్టాండింగ్ కమిటీ పదవికి సోమవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. -నవతెలంగాణ,చర్లపల్లి



గాంధీభవన్‌లో ఏఐసీసీ ఆలిండియా ఓబీసీ సెల్ చైర్మెన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్‌ను నాచారం డివిజన్ కాంగ్రెస్ నాయకుడు బాలు యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఓబీసీకి సంబంధించిన విషయాలను, పార్టీకి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. -నవతెలంగాణ,చర్లపల్లి

9
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

స్నేహ మోడల్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్, ఇంద్రహిల్స్‌లోని స్నేహ మోడల్ స్కూల్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరయ్యారు. ఫుడ్ ఫెస్టివల్‌లో హాజరైన విద్యార్థులను అభినందిస్తూ వారు చేసిన వంటకాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులే షెఫ్‌లుగా మారి ఎవరికి వారు వివిధ రకాలైన వంటకాలు, పెరుగన్నం మొదలుకుని చికెన్ బిర్యాని, ఫిష్ కర్రీ, పలు రకాల స్వీట్స్ తయారీ చేసుకుని వచ్చి పాఠశాలలోనే స్టాల్‌లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

నేడు సెయింట్ ఆంథోనీ ఇన్‌స్టిట్యూషన్స్‌లో సిల్వర్ జూబ్లీ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్ర కొంపల్లి, గుండ్ల పోచంపల్లిలో నెలకొల్పిన సెయింట్ ఆంథోనీ గ్రూప్ ఎడ్యు కేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలను కొంపల్లిలోని జీబీఆర్ కల్చరల్ క్లబ్‌లో నేడు, రేపు నిర్వహిస్తున్నట్లుత గ్రూప్ చైర్మెన్ ఎన్ పీ.సుందర రాజు తెలిపారు. ఈ వేడుకలకి ఇండియన్ బ్యాడ్మింటన్ టీం నేషనల్ కోచ్ పద్మభూషన్ పుల్లెల గోపీచంద్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మెన్ వి.బాల కిష్ట రెడ్డి హాజరవుతారని తెలిపారు.

నల్ల చెరువు పనులు ప్రారంభం

- మోటార్లతో నీటిని తొలగిస్తున్న సిబ్బంది
- మరో ట్యాంక్ బండ్‌లా మారనున్న కూకట్ పల్లి నల్ల చెరువు





నవతెలంగాణ-కూకట్‌పల్లి

చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులపై దృష్టి సారించి సుందరీకరణ పనులను హైడ్రా, వేగవంతం చేసింది. హైడ్రా అంటే కేవలం అక్రమ నిర్మాణాలను కూల్చడం మాత్రమే కాదు, అన్యాక్రాంతమైన చెరువులను పరిరక్షించి, వాటికి పూర్వ వైభవం తెచ్చి చెరువులను సుందరంగా తీర్చిదిద్దడం. ఆహ్లాదకరంగా మార్చడం కొరకు, హైడ్రా అడుగులు వేగ వంతంచేస్తుంది. అందు లో భాగంగానే కూకట్‌పల్లిలో ఏడు ఎకరాలపై చిలుకు ఉన్న నల్ల చెరువు సుందరీకరణ పనులు ప్రారంభించింది.

చెరువు సుందరీకరణలో భాగంగా నీటి తొలగింపు..

- నల్ల చెరువు అభివృద్ధి పనులపై ఇరిగేషన్ ఏ.ఈ లక్ష్మి నారాయణను వివరణ కోరాగా..

హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల అభివృద్ధిలో భాగంగా కూకట్‌పల్లి నల్ల చెరు వు మరో ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చెంది.. కూకట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలకు ఆహ్లాద కరమైన వాతావరణం అందించనుంది. చెరువుల సుంద రీకరణలో భాగంగా గత రెండురో జులుగా చెరువులో నిలువ ఉన్న నీటిని పూర్తిగా తొలగించడం జరుగుతుంది. అనంతరం చెరువులోని పూడిక తీసి, చెరువు చుట్టూ కట్ట నిర్మాణం చేపట్టి హైడ్రా ఆధ్వర్యంలో మరో ట్యాంక్ బండ్‌లా రూపాంతరం చెండబోతుందని తెలిపారు.

ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న పట్టదారులను గుర్తించి.. వారికి అన్యాయం జరగకుండా,వారందరికీ నష్టపరిహారం సైతం అందించడం బీజేరుగుతుందని రేవెన్యూ అధికారులు తెలిపారు.

అర్హులకు ఇందిరమ్మ, ఇండ్లు ఇవ్వాలి



- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్

నవతెలంగాణ-దుండిగల్

అర్హులైన పేద, బలహీనవర్గాలైన మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లుచెందే విధంగా చర్యలు చేపట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల బిందెల శ్రీనివాస్ అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ.షాబీర్ అలీకి వినతిపత్రం తో పాటు అర్హులైన మున్సిపల్ కార్మికుల లిస్టు ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్ర జెండా పేద, బల హీన వర్గాల వైపు ఉంటుందని కనుక ఏ ప్రభుత్వం అధికారంలో వున్న పేదలకు అన్యాయం చేస్తే ముందుగా ఉండేది ఎర్ర జెండానే అని గుర్తు చేశారు. గతంలో నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో అనేక అవకతవకలు వున్నాయన్నారు. పేద ప్రజలకు కాకుండా.. పెద్ద భవనాలు వున్నా వారికే లిస్టులో పేరు వచ్చింది అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. పేద ప్రజల అపోహలు తొలగించి వెంటనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ తెలిపారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్లో ఒక గ్రూప్ లీడరును మార్చడం వల్ల ఆ గ్రూపులో పనిచేసే కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదు. వారికీ వెంటనే జీతాలు వచ్చే విధంగా కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను గండికోటే అనుమతిలేని అక్రమ భవనాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో పాలకవర్గానికి బయపడి కొంత వెనకడుగు వేసిన ఇప్పుడు వున్నా అధికారులకు పూర్తి అధికారం ఉంటుంది. కావున వెంటనే అటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒక మంచి పనికి భారత కమ్యూనిస్ట్ పార్టీ బాచుపల్లి మండల పక్షాన పూర్తి మద్దతు ఇస్తామన్నారు. అని లేని పక్షంలో పెద్ద ఎత్తున అర్హులైన పేద, బలహీన వర్గాలను సమీకరించి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వీ ట్రావెల్స్ విజేతలకు ఉచిత టూర్‌లు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

దేశంలోనే టాప్ ట్రావెల్ సంస్థల్లో ఒక్కటిగా పేరు గాంచిన ఆర్‌వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ గత కొద్దీ రోజులుగా, హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ప్రొద్దుటూరు, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కర్నూల్, సిద్దిపేట, కరీంనగర్‌లో నిర్వహించిన ట్రావెల్ ఎక్స్పో 2025కు అనూహ్య స్పందన లభించింది. వేలాదిమంది యాత్రికులు ఈ ఎక్స్పో ద్వారా తమకు నచ్చిన టూర్ ప్యాకేజీలను బుక్ చేసుకుని భారీ డిస్కౌంట్లను పొందడమే కాకుండా.. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డిప్‌లో పదిమంది విజేతలుగా గెలుపొంది ఉచిత టూర్లను బహుమతులుగా దక్కించుకున్నారు. సోమవారం కూకట్‌పల్లిలో గల హెడ్ ఆఫీసులో సంస్థ చైర్మెన్ ఆర్.వి రమణ మీడియా మిత్రులు పలువురు ముఖ్య అతిథులు, కష్టమర్ల సమక్షంలో నిర్వహించిన లక్కీ డిప్ లైవ్ కార్యక్రమంలో విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి యూరప్ టూర్‌ను-పి.లత (కూపన్-నెంబర్-0680),రెండవ బహుమతి : దుబాయ్ టూర్‌ను - కుర్రే, నారాయణ (కూపన్-నెంబర్ - 1630), మూడవ బహుమతి, శ్రీలంక టూర్‌ను- పి.మాధవి (కూపన్-నెంబర్-3588)నాల్గవ బహుమతి, బ్యాంకాక్ టూర్‌ను- ఆళ్ళ.శివకుమారి (కూపన్-నెంబర్ - 1141), ఐదవ బహుమతి, శ్రీనగర్ టూర్‌ను - ఎన్.స్వరూప (కూపన్-నెంబర్-3326), ఆరవ బహుమతి,చార్ ధామ్ టూర్‌ను-దోమ.గాయత్రి (కూపన్-నెంబర్-2682) ఏడవ.బహుమతి, తమిళనాడు టూర్‌ను కాంతల.మాధవి (కూపన్-నెంబర్ - 3366), ఎనిమిదవ బహుమతి, కర్ణాటక టూర్‌ను - చీడల్ల.నరసింహ రావు (కూపన్-నెంబర్- 2165)తొమ్మిదవ బహుమతి, ఒడిస్సా టూర్‌ను- పారిపల్లి.శ్వేత (కూపన్-నెంబర్-4870) దక్కించుకోగా.. పదవ బహుమతి, కాశీ -అయోధ్య టూర్‌ను -సబ్బెళ్ల..సోమిరెడ్డి (కూపన్-నెంబర్-2266)దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విజేతలు మాట్లాడుతూ ఆర్.వి సంస్థ ద్వారా చక్కటి సౌకర్యాలను సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే కాకుండా భారీ డిస్కౌంట్లతో పాటు ఇటువంటి టూర్లను ఫ్రీగా అందిచండం చాలా హర్షించదగ్గ విషయమని ఆనందాన్ని వ్యక్తం చేసారు. అలాగే సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ మాట్లాడుతూ ఎంతో ఆధ్యాత్మికత గల భారత దేశంలో గల పుణ్య ప్రదేశాలను చూసే భాగ్యాన్ని ప్రజలకు కలిగించాలన్న సదుద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామన్నారు. తమ సేవలను ఆదరిస్తూ.. ఆనందిస్తూ.. తమను ప్రోత్సహిస్తున్న తమ కష్టమర్లు శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృత్షతలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మెన్ ఆర్.వి రమణతో పాటు పలువురు ప్రముఖులు, కష్టమర్లు కార్యలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే



- కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సోమవారం ఎస్-ఎస్ఆర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శేరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన యువతకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే 50 వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ వేసింద న్నారు. సీఎం రేవంత్ రెడ్డి దావోస్‌కు వెళ్లి లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో శేరి భువన్ రెడ్డి,పీటర్ వీరా, జీఆర్పీ నాయక్, సాయి, గణేష్,లోకేష్, అరవింద్, అశోక్, వెంకీ, దినేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌లు, కూకట్‌పల్లి చిత్తారమ్మ దేవాలయంలో, ప్రత్యేక పూజ కార్యక్రమము నిర్వహించారు. మొక్కలు నాటారు. అనంతరం రిక్షా పుల్లర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధ వరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పెద్ద భాస్కర్, భద్రయ్య, ఆంజనేయులు, విజయ లక్ష్మి అనిత, రాధికా తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: 129 - సూరారం డివిజన్ పరిధిలో...తెలంగాణ సాధకులు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం సూరారం డివిజన్ పరిధి టీఎస్ఐఐసీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కార్యాలయంలో కేకును కట్ చేశారు. అనంతరం సీనియర్ సిటిజన్ సభ్యులకు, మహిళలకు శాలువాలు కప్పి పండ్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, కాలనీ అధ్యక్షులు చెక్క సురేష్, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు భాస్కర్ రాజు, సీనియర్ నాయకులు ఫిరోజ్, బషీర్, ముకుందరావు పాల్గొన్నారు.



బాలానగర్: తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా.. కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మహిళలు, కార్యకర్తలు అభిమానులు సీట్లు పంచి పెద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెలం గాణ తొలి ముఖ్యమంత్రి మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు, పుస్తకాలు, పెన్సిల్, పెన్నులు, రబ్బర్లు , బిస్కెట్లు, చాకోలెట్లను పంపిణిచేశారు.



కూకట్‌పల్లి: ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో.. స్థానిక గోదా కృష్ణ ఫంక్షన్ హాల్ లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు చేతుల మీదుగా జీహెచ్ఎంసీ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. తెగించి పోరాడి తెలంగాణ సాధించిన ఉద్యమ నాయకుడు, తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం శుభ సందర్భంగా కేక్ కట్ చేసారు. అనంతరం పురోహిత బృందంతో ఆశీర్వాదాలు, పాస్టర్ బృందం మరియు ఇమామ్ బృందం వారు కేసీఆర్ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు, సుమారు 50 మంది వరకు రక్తదానం చేశారు. తర్వాత హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ మహిళా సిబ్బందికి సుమారు 100 మందికి చీరలు పంపిణీ చేశారు.



కేపీహెచ్‌బీ : రాష్ట్రం కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి, ఆత్మగౌరవ పతాకాన్ని ఎగరేసిన ధీశాలి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే.చంద్ర శేఖర్ రావు అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నా రు. భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించు కుని సోమవారం బాలాజీనగర్ డివిజన్ కెపిహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ వన్‌లో గల శివాజీ మహారాజ్ విగ్రహానికి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు పూలమాల వేశారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమ కాలమైనా, పరిపాలనా ప్రస్థానమైనా నిత్యం తెలంగాణనే శ్వాసించిన నేత అని అన్నారు. ప్రజల కోసం పోరుగళమై గర్జించే బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, అధ్యక్షురాలు అనితా శ్రీపాద, అశోక్ భూమండ్ల, సప్పిడి శ్రీనివాస్ రావు, అంజి గౌడ్, యాదుల్, తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

నేడు బాలాజీ ఎన్క్లేవ్ ఫీడర్, మల్లంపేట్ ఫీడర్, వెంకట ప్రణీత్ ఫీడర్ ల పరిధిలో మధ్యాహ్నం 02.00 నుండి సాయంత్రం 5.00గం లవరకు బాలాజీ ఎన్క్లేవ్, ఖాజీపల్లి రోడ్, ప్రణీత్ జెమ్స్, ఆంధ్రా బ్యాంక్ వెనుక వైపు, మల్లంపేట్ విలేజ్, డ్రీమ్ వ్యాలీ కాలనీ, గ్రీన్ పార్క్ కాలనీ, ఏపిఆర్ విల్లాస్, జీఎల్ సి విల్లాస్, హై రైస్ విల్లాస్, వెంకట ప్రణీత్ లీఫ్ మొదలైన ప్రాంతాలలో విద్యుత్ లైన్ నిర్వహణ పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని, ఈ అంత:రాయానికి ప్రజలు సహకరించాల ని బౌరంపేట్ విద్యుత్ శాఖ ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- ప్రజావాణిలో జీపీ కార్మికుల వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులకు 3 నెలలుగా జీతాలు పెండిం గ్‌లో ఉన్నాయనీ, వెంటనే చెల్లించాలని కోరుతూ జీపీ కార్మికులు సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతాలు రాకపోవడంతో కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారిందన్నారు. వెంటనే పెండింగ్ జీతాలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, అధ్యాపకుల కోసం 'లైవ్ సంవద్ సెషన్'



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైపర్‌కనెక్ట్ చేయబడిన ఈ ఆధునిక ప్రపంచంలో పిల్లల అభివృద్ధి, సంబంధాలపై అవగాహనను కల్పించేందుకు గ్యాంజెస్ వ్యాలీ స్కూల్ 'సంవద్' పేరుతో తల్లిదండ్రులు, అధ్యాపకుల కోసం సోమవారం హైటెక్ సిటీలోని ఆవాస హోటల్‌లో లైవ్ సెషన్‌ను నిర్వహించింది. ఇది పిల్లల అభివృద్ధి, న్యూరోసైన్స్, సైకాలజీపై అవగాహనతో ప్రాక్టికల్ పేరెంటింగ్ వ్యూహాలతో తల్లిదండ్రులు, అధ్యాపకులను శక్తివంతం చేయడానికి రూపొందించబడిన ఒక వినూత్న ప్లాట్ ఫారమ్. ఈ కార్యక్రమంలో వక్తలుగా గ్యాంజెస్ వ్యాలీ స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాణి రాజు, ప్రఖ్యాత సైకాలజిస్ట్, బెస్ట్ సెల్లింగ్ రచయిత్రి ఆర్తి సి.రాజరత్నం పాల్గొన్నారు. నేటి డిజిటల్ యుగంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సవాళ్లు, అవకాశాలను హైలైట్ చేస్తూ, "హైపర్‌కనెక్ట్ ఇంకా డిస్‌కనెక్ట్" అనే ఆలోచనను రేకెత్తించే థీమ్‌ను వారు కలిసి నిర్వహించారు. సెషన్‌లో హాజరైనవారు నిపుణులతో నేరుగా నిమగ్నమవ్వాలనీ, ప్రశ్నలు అడగడానికి, పిల్లలతో సంబంధాలను బలోపేతం చేయడానికి, వ్యూహాలను చర్చించడానికి సహకార వాతావరణాన్ని పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వాణి రాజు మాట్లాడుతూ "ఈ వేగవంతమైన డిజిటల్ ప్రపంచంలో సాంకేతికత తరచుగా తీసుకువచ్చే దృష్టి మళ్లించే విషయాల నుంచి పిల్లలను దూరంగా ఉంచుతూ, తల్లిదండ్రులు, అధ్యాపకులు పిల్లలతో అర్థవంతమైన సంబంధాలను పెంపొందించడం చాలా ముఖ్యం. సంవద్ వంటి ఈవెంట్‌లు ఈ సవాళ్లను మార్గనిర్దేశం చేయడానికి మనకు శక్తినిచ్చే అంతర్దృష్టులను పంచుకోవడం ద్వారా మంచి ప్రభావాన్ని చూపిస్తాయి" అని అన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నా కుటుంబం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు నా కుటుంబ సభ్యులు వారికి ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, రోజువారి కార్యాచరణలో భాగంగా సోమవారం తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతిపథం, సకలజన హితం, మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఆపదలో నా తలుపు తడితే అండగా ఉండే తత్వం నాది అన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యలు మరియు మీ అందరి సంక్షేమమే నా సంకల్పం అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 71 ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డీఆర్ఓ హరిప్రియతో కలిసి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్వీకరించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 77 ఫిర్యాదులు అందినట్టు తెలిపారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల్లో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

యువనేత పర్వేజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయ కుడు పర్వేజ్ పుట్టినరోజును కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ సమ క్షంలో బాలానగర్ పార్టీ కార్యాలయంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా బండి రమేష్ పర్వేజ్ ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్వేజ్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో బండి రమేష్ నాయకత్వంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారిని కలుపుకుని పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరిని కలుపుకుని తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అధిష్టానం మేరకు డివిజన్లలో ఏ కార్య క్రమాలు నిర్వహించినా తూచా తప్పకుండా అభివృద్ధికి అని అన్నివిధాలా నా వంతు పాత్ర పోషిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పుష్పారెడ్డి, సీనియర్ యువనేత పులి శ్రీకాంత్ పటేల్, ప్రకాష్, సుధాకర్, అరుణ్, రాము, అజాజ్, అస్లాం, జమీర్, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, మహాత్మాగాంధీ నగర్‌లో పదిహేడు లక్షల రూపాయల నిధులతో, మూడు గల్లీలలో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను, నాణ్యత ప్రమాణాల విషయంలో, రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, నాగభూషణం, మురళి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నెలైనా సిలిండర్లు ఇవ్వడం లేదు



గ్యాస్ ఏజెన్సీ వినియోగదారుల నిరసన

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్‌లోని మాధవి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్ ముందు సోమవారం అనేకమంది వినియోగదారులు నెల రోజులుగా సిలిండర్లు సప్లై చేయట్లేదని వినిమోగదారులు మీడీయాకు తెలిపారు. ఏజెన్సీ వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, మా ముందే లారీలు అన్లోడ్ చేసి ఆటోలకు సిలిండర్లు వేసి పంపుతున్నారని, మాకు ఓటీపీలు వచ్చి 15 రోజులైనా కూడా సిలిండర్లు ఎందుకు ఇవ్వటం లేదని ఏజెన్సీ వారిని నిలదీస్తే, సరైన సమాధానం ఎవరు చెప్పటం లేదని వాపోయారు. వెంటనే మాధవి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకొని, వినియోగదారులకు సిలిండర్లు వెంటనే ఇచ్చునట్టు సివిల్ సప్లై అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

మనోభావాలు దెబ్బతీసే వారితో ఉండలేం



- కొండూరు రవిచరణ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఒకే కులంలో ఉంటూ వృత్తులు వేరువేరు అయినా వర్గం జాతి కొరకు ఏండ్ల తరబడి పోరాడుతున్న అందరి హక్కుల సాధన కోసం ప్రయత్నించిన తరుణంలో మనోభావాలను దెబ్బతీసే వాక్యాలు చేసిన ఎస్సీ 57 ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం. అతని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ 57 ఉపకులాల ఉపాధ్యక్షుడు కొండూరు రవిచరణ్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమాజంలో పంబాల కుల ఉపాధ్యక్షుడు ఉమ్మకి ఎల్లయ్య, నాయిని సుదర్శన్, ఉమకి ప్రకాష్‌తో కలిసి మాట్లాడారు.తంబాల కులస్తులు అభివృద్ధి చెందారని వారిని ఈ గ్రూప్ నుంచి మరో గ్రూపుకి తరలించాలని వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని పూజలు చేస్తూ బిక్షాటన చేస్తూ జీవిస్తున్న తమ జీవితం అద్భుతంగా ఉందని వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అన్నారు.

డ్రయినేజీ పనులకు శంకుస్థాపన



- కంటోన్మెంట్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టి
- ఎమ్మెల్యే శ్రీ గణేష్

సతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గం 6వ వార్డు టెంపుల్ రాక్ ఎన్‌క్లేవ్ కాలనీలో రూ.37.6 లక్షల నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పైపులైన్ పనులకు సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఈ ప్రాంతానికి ఎంపీగా పని చేసినందు వల్ల ఆయనకు నియోజకవర్గంపై అవగాహన ఉందని అన్నారు. అందుకే నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని చెప్పారు. తను అన్ని శాఖల మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నిధులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. కంటోన్మెంట్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం సేకరిస్తున్న రక్షణ శాఖ భూములకు ప్రత్యామ్నాయంగా ఇస్తున్న రూ.303 కోట్లను కూడా సెంట్రల్ పూల్‌కి కాకుండా కంటోన్మెంట్‌కి కేటాయించేలా ముఖ్యమంత్రి రక్షణ శాఖతో మాట్లాడారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలో ఆరోపణలు చేసుకున్నా ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వేణుగోపాల చారి, కాలనీ ప్రెసిడెంట్ మురుగేషన్, రాష్ట్ర మాజీ మంత్రి, కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ, బీజేపీ నాయకులు భానుక మల్లికార్జున్, నర్మదా, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అధ్యక్షుడి ఎన్నికకు సుజేంద్ర శెట్టి నామినేషన్



నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుని ఎన్నికలలో భాగంగా సోమవారం హైదారాబాద్‌లోని ఆర్యవైశ్య మహాసభ భవనంలో నారాయణపేట జిల్లా ఆర్య వైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు కె సుజేంద్ర శెట్టి ఎన్నికల అధికారి తొడుపునూరీ చంద్రపల్, కమిటీ సభ్యులకు అధ్యక్షుడి పోటీకి నామినేషన్ పత్రాలను అందజేశారు. సుజేంద్ర శెట్టి ఆర్యవైశ్య సంఘము తోపాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగనికి జాతీయ కార్యదర్శిగా ఉండి కర్ణాటక రాష్ట్రానికి ఇన్‌చార్జిగా వేవహరిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ ఆలోచన విభాగంనకు జాతీయ సమన్వయ కర్తగా ఉన్నాడు. రాష్ట్ర అధ్యక్షుడికి పోటీ చేసి ప్రభుత్వం, ఆర్యవైశ్య పెద్దల సహకారంతో ఘన విజయం సాధించి సమస్త ఆర్యవైశ్య సమాజానికి మేలు చేసే విధంగా శక్తివంచన లేకుండ కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మన జిల్లానాయకులు కల్వ శ్రీనివాసులు, పూరి వెంకటేష్, కె. రవీందర్, పీ.రమేష్. పీ బస్వరాజ్, పొగాకు సింహచలం పాల్గొన్నారు.

11మీటర్ల లోతైన టన్నెలింగ్ వర్క్





- జోన్-3 సివర్ నెట్ వర్క్ప్రాజెక్టు పనుల పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో

కోర్ సిటీలో మురుగు నీటి వ్యవస్థ ఆధునీకరణ కోసం చేపట్టిన జోన్-3 సీవర్ నెట్ వర్క్ ప్రాజెక్టు పనుల్ని ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌తో కలిసి సమస్యాత్మకమైన ప్రాంతాల్లో నిర్మాణ దశలో ఉన్న పనుల్ని పరిశీలించారు. మొదటగా టోలిచౌకి ఫ్లై ఓవర్ ప్రధాన రహదారిలో చేపట్టే జంక్షన్ పనులను ఆటంకాలు కాకుండా ఎలా చేపట్టాలో చర్చించారు. ఇక్కడ ప్రధాన రహదారి వివిధ మతాల ఆలయాలు, లేబర్ అడ్డా కావడంతో పనులు చేపట్టడం అంత సులువు కాదని అంచనా వేశారు. దాదాపు 8 నుంచి 11 మీటర్లు లోతులో జరిగే టన్నెలింగ్ పనులను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రద్దీ లేని సమయాల్లో, సెలవు రోజుల్లో నిర్వహించాలని తెలిపారు. టన్నెలింగ్ పనులు చేపట్టేటప్పుడు జీహెచ్ఎంసీ, ట్రాన్స్‌కో, జలమండలి ట్రాన్స్ మిషన్, ఓ అండ్ ఎం అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలన్నారు. అలాగే అక్కడక్కడ ట్రయల్ పిట్ ఏర్పాటు చేసుకుని భూగర్భంలో ఉన్న ఏమైనా పైపు లైన్లు, కేబుళ్లకు ఆటంకం కల్గకుండా పనులు నిర్వహించాలని సూచించారు. పనులు చేపట్టే సమయంలో సరైన బారికేడ్లు, రక్షణ పరికరాలను ధరించి భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. అక్కడి నుంచి సమీపంలోని 7 టూంబ్స్ వెళ్లే రహదారిలో అండర్ గ్రౌండ్ టన్నెలింగ్ పనులను ఎండీ పరిశీలించారు. మార్చి మొదటి వారం వరకు ఈ స్ట్రెచ్ పూర్తయ్యేలా రెండు షిఫ్టుల్లో పనులు చేపట్టి వేగంగా చేయాలని ఆదేశించారు. అనంతరం ఎండీ లైన్స్, గుడిమల్కాపూర్, గిరకపల్లి తదితర ప్రాంతాల్లో పురోగతిలో ఉన్న పైపులైన్ విస్తరణ పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే.. రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టి మే వరకు పూర్తి చేయాలని ఎండీ అశోక్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సీజీఎం రాజేందర్, జీఎం కుమార్, ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్ సాధించడంపై జీఎన్ఐటీఎస్‌లో సదస్సు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

"మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా " అనే సదస్సును జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో విజయవంతంగా నిర్వహించారు. వింగ్స్ మీడియా అండ్ జీ5 మీడియా గ్రూప్ సంయుక్తంగా 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూపీఎస్సీ మాజీ చైర్మెన్ డా. డి.పి. అగర్వాల్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు దృఢ సంకల్పం, పట్టుదల ఎంతగానో అవసరమని వివరించారు. ప్రతిదీ పెద్దగా ఆలోచించే మంత్రాన్ని పాటిస్తూ కెరీర్‌లో మంచి నాయకులుగా ఎదగాలనే లక్ష్యాన్ని మదిలో పెట్టుకోవాలన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని, ప్రతి సంవత్సరం దాదాపు మూడు లక్షల మంది ఇంజినీర్లు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ పి. కృష్ణప్రదీప్ మాట్లాడుతూ సివిల్ సర్వెంట్స్‌కు ఉన్న అధికారాన్ని వివరించారు. 2008లో కేరళలో వచ్చిన మహా వరదల్లో 2.5 లక్షల మంది ప్రజలను కేవలం 48 గంటల్లోనే సురక్షిత ప్రాంతాలకు తరలించిన ఐఏఎస్ అధికారి శ్రీ కృష్ణ తేజ ఉదాహరణను ప్రస్తావిస్తూ, సమాజ సేవలో ఒక అధికారి ఎలాంటి ప్రభావాన్ని చూపగలడో వివరించారు. 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటార్ డా. భవాని శంకర్ యూపీఎస్సీ పరీక్షపై పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా అవగాహనా ఇచ్చారు. యూపీఎస్సీ పరీక్షలో విజయం సాధించాలంటే క్రమశిక్షణ చాలా అవసరం అని అన్నారు జీఎన్ఐటీఎస్ అల్యూమ్ని రిలేషన్స్ అండ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీన్ డా. బి. వెంకటేశులు, కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ "సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్" ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. యూపీఎస్సీకి సిద్ధమయ్యే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. రమేశ్ రెడ్డి, డీన్ (అడ్మినిస్ట్రేషన్) జి.వి. అవధాని, వింగ్స్ మీడియా ఎడిటర్ శ్రీ గణేశ్, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

ప్రజలు విలాసవంతాన్ని కోరుకుంటున్నారు



- నగరంలో ఎత్తైన ఆకాశహర్మ్యం ఇంకొకటి రానుంది
- మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్‌లో నివాసయగ్యమైన ప్రాంతంతోపాటు విలాసవంతమైన జీవితాన్ని కోరుకునే ప్రజల నివాసించే ప్రదేశమని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం సోమాజిగూడలోని నగరంలో ఎత్తైన ఆకాశహర్మ్యం ప్రణవ వన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన సంస్థ ప్రణవ గ్రూప్ చైర్మెన్ రవి కుమార్ గుప్తాతో కలిసి హైదరాబాద్ ఫేజ్-2కు భూమిపూజ, వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన, క్లబ్ హౌస్‌లనూ ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో ఎత్తైన ఆకాశహర్మ్యం ఇంకొకటి రానుంది. గతంలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో ఎత్తైన ఆకాశహర్మ్యం కట్టిన ప్రణవ గ్రూప్ వాళ్లే ఈ భవన నిర్మాణానికి కూడా పూనుకున్నారు. అందులో భాగంగా ఎత్తైన ఆకాశహర్మ్యం ప్రణవ వన్ హైదరాబాద్ ఫేజ్-2కు సోమాజిగూడలో భూమి పూజ చేయడం శుభప్రదం అన్నారు. ఎకరం విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లో 95 సూపర్ లగ్జరీ నివాసాలతో పాటు ప్రత్యేక వీళ్లాలని నిర్మించడం పట్టణ జీవనానికి సరికొత్త నిర్వచనంగా నిలుస్తాయన్నారు. ఈ ప్రాజెక్ట్ హరిత, పర్యావరణ అనుకూలంగా నిర్మాణం జరుగుతుందన్నారు. ఆకర్షణీయమైన రూపకల్పనతో పాటు సుస్థిరతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా దీనిని డిజైన్ చేశామన్నారు. ప్రత్యేకంగా ప్రపంచ స్థాయి క్లబ్ హౌస్‌ను రూపొందించామన్నారు. ఇది అమెరికా, యూరప్ దేశాల్లోని అత్యుత్తమ జీవనశైలికి అనుగుణంగా అద్భుతమైన సౌకర్యాలతో ఉంటుందనీ చైర్మెన్ రవి కుమార్ గుప్తా తెలిపారు. ప్రసిద్ధ షాపింగ్ మాల్, వినోద కేంద్రాలు, ప్రీమియం ఆరోగ్య సేవలు, ప్రముఖ ప్రదేశాలకు సులభంగా చేరుకునే విధంగా కనెక్టివిటీని కలిగి ఉందన్నారు. విశిష్ట నిర్మాణ శైలితో అత్యుత్తమ సౌకర్యాలతో నగరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారనుందన్నారు. ఈ సందర్భంగా ప్రణవ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ.. మా ప్రత్యేకమైన టవర్లు పర్యావరణ హిత నిర్మాణ వస్తువులు, ఆధునిక గ్రీన్ టెక్నాలజీతో రూపుదిద్దుకుంటున్నాయని చెప్పారు. పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ జీవన సౌలభ్యాన్ని, ఆధునికతను పెంచేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి, ప్రణవ గ్రూప్ డైరెక్టర్ బండారు అశోక్ కుమార్, ప్రణవ గ్రూప్ కుటుంబ సభ్యులు వారి శ్రేయోభిలాషులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ ఆత్మహత్య



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

లారీ డ్రైవర్ సూర్యనారాయణ(45) యూసుఫ్ గూడా యాదగిరినగర్ లో నివసిస్తున్న దుర్గాప్రసాద్ వరలక్ష్మి ఇంటికి వచ్చి ,వారి ఇంటి ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని చనిపోయిన సంఘటన పంజాగుట్ట డివిజన్, మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మధుర నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విశాఖపట్నం జిల్లా ఆనందపురానికి చెందిన ఇద్దరు దంపతులు నలుగెండ్ల క్రితం హైదరాబాదు వచ్చి, జూనియర్ ఆర్టిస్టులుగా పనిచేస్తు యాదగిరి నగర్‌లో నివసిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సూర్యనారాయణ కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ వచ్చి నాన్నకురామ్ గూడాం హాస్టల్లో ఉంటూ లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అయితే యాదగిరి నగర్‌లో ఉంటున్న దుర్గాప్రసాద్, వరలక్ష్మి దంపతుల ఇంటి అడ్రస్ తెలుసుకొని తరచూ వారి ఇంటికి వస్తూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో అప్పుడప్పుడు దుర్గాప్రసాద్‌తో కలిసి మద్యం సేవించడం, యాదిగిరి నగర్‌లో వారితో కలిసి ఉండటం జరుగుతుంది. ఈ క్రమంలో శనివారం రాత్రి దుర్గాప్రసాద్, సూర్యనారాయణ మద్యం సేవించి ఇద్దరు గొడవపడ్డారు. అనంతరం సూర్యనారాయణను దుర్గాప్రసాద్ కొట్టి బయటికి గెంటి వేసి ఇంటి లోపల ఉన్నారు. మద్యం మత్తులో ఉన్న సూర్యనారాయణ శనివారం రాత్రి దుర్గాప్రసాద్ ఇంటి బయట నిద్రించి, ఉదయం 6 గంటలకు యూసఫ్ గూడ లోని పెట్రోల్ పంపుకు వెళ్లి పెట్రోల్ కొనుగోలు చేసుకుని వచ్చి దుర్గాప్రసాద్ ఇంటి ముందు పెట్రోల్ ఒంటిపై పోసుకొని నిప్పు పట్టించుకున్నాడు. గమనించిన స్థానికులు వెంటనే మధుర నగర్ పోలీసులకు, 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి తెలపడం జరిగింది. అక్కడ చేరుకున్న పోలీసులు వెంటనే సూర్యనారాయణను గాంధీ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు.

అయితే ఆదివారం అతడు చనిపోయాడు. వెంటనే పోలీసులు మృతుడి బంధువులకు తెలియపరచి, వారి వద్ద నుండి ఫిర్యాదు తీసుకొని సెక్షన్ 174 పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు మధుర నగర్ పోలీసులు తెలిపారు. దర్యాప్తు చేసి అన్ని విషయాలు తెలుసుకుంటామని, ఆర్థిక లావాదేవీలు, దుర్గాప్రసాద్ భార్యతో అక్రమ సంబంధం గొడవకు కారణం అయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకులు



బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్



బహుమతులు అందజేస్తున్న నరేష్, బాలు



విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ పంపిణీ



పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ



చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్



పలు కార్యక్రమాలు నిర్వహించిన గజల నాగేష్

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో సోమవారం ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జన్మదిన సందర్భంగా నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో ఓయ్ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో కేసీఆర్ కప్ టోర్నమెంట్‌లో గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.25 వేలు అందజేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, మొక్కలు నాటి, కేక్ కట్ చేసి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కంపెల్లి నరేష్ ఆధ్వర్యంలో...

బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ యోధులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నరేష్ ఆధ్వర్యములో నిర్వహించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు, ఓయూ ఆర్ట్స్ కాలేజీ వేదికగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు చేతుల మీదుగా, మొదటి బహుమతి రూ.30 వేలు ట్రోఫి, రెండవ బహుమతి రూ.10,000 అందించారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్వీ నాయకులు మంతెన మధు, ప్రభాకర్, సురేష్, మల్లేష్, యుగేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ పంపిణీ...

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఉస్మానియా యూనివర్సిటీ బీఆర్ఎస్వీ యువ విద్యార్థి నాయకుడు, నాగేందర్ కోదాటి ఆధ్వర్యంలో ఓయూ పరిధిలోని జెడ్‌పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ, తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరం అయిన ఎగ్జామ్ కిట్ (ప్యాడ్, పెన్స్, పెన్సిల్, స్కేల్, చాక్సర్, ఎరసైర్)తో వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి మార్చ్ 21 నుంచి జరగబోయే పరీక్షలకు బాగా చదవాలని, మీ పాఠశాల, గురువులకు, తల్లితండ్రులకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా ఓయూ నేత నాగేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్ల నుండి వెలుగుల్లోకి తీసుకొచ్చిన మహానుభావుడు కేసీఆర్ అన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ...

బీఆర్ఎస్ అధినేత రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. ఓయూ విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలు పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పిడికెడు మందితో పార్టీని స్థాపించి 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కేవలం తొమ్మిదిన్నర సంవత్సరాలలోనే అన్ని రంగాలలో దేశానికే దిక్సూచిగా మార్చిన గొప్ప పాలకుడు కేసీఆర్. అలాంటి కేసీఆర్ పుట్టినరోజు అంటే మాకు పండుగ రోజు అని అన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కి ఆ భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. త్వరలోనే ఈ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ఆకాంక్షిస్తూ ఓయూ విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్వీ పక్షాన మరొకసారి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, రమణారావు, తుంగ బాలు, రామ్ నర్సింహా గౌడ్, ఏల్చాల దత్తాత్రేయ, జంగం అవినాష్, భూక్యా రవి పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు పరిష్కరించుకొని సోమవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పలు కార్యక్రమాలు డివిజన్‌లో నిర్వహించారు. మల్లికార్జున్ నగర్ కాలనీతో పాటు పలు కాలనీలలో చెట్లను నాటారు. అంతకుముందు డివిజన్‌లో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవనం కృష్టారావు ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ టీఆర్ఎస్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. కేసీఆర్‌ను ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో కేసీఆర్ అధికారంలోకి వస్తారని అన్నారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని ఆలయాలలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు కూడా చేశారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలు నిర్వహించిన గజ్జెల నాగేష్

తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పుర్కరించుకొని సోమవారం కంటోన్మెంట్‌లో తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ గజ్జెల నాగేష్ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని మరల ముఖ్యమంత్రి కావాలని కోరుతూ తాడ్బంద్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో మొక్కలను నాటారు. నాలోని మథర్ థెరిసా అనాధాశ్రమంలో మెడికల్ కిట్స్, దుప్పట్లు, పండ్లు, విటమిన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. 7 వార్డ్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ గాడ్, రావుల సతీష్, నిత్య విశ్వనాథం, గంగారాం, శివ యాదవ్, నరహరి, శ్రీనివాస్ యాదగిరి, అశోక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తెలంగాణ సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఫిల్మ్‌నగర్ సాయిబాబా గుడిలో కేసీఆర్‌కు ప్రత్యేక పూజలు చేశాడు. అనంతరం ఎన్‌బీటీ నగర్‌లో జరిగిన కేసీఆర్ పుట్టినరోజు వేడుకలో కార్పొరేటర్ ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేతలు జేజోల్లా రాజు ముదిరాజ్, భస్వ గౌడ్, కొమ్ము విజయ్ కుమార్, కరుపటి అజయ్ కుమార్, జెట్టి విజయకుమార్, పుట్టల విజయ కృష్ణ, నాగరాజు, ముర్తుజ్జా, యూసఫ్ జాయ్, నాయకులూ, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని సంబురాలు జరుపుకున్నారు.

పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-బేగంపేట

కేసీఆర్ జన్మదినం సందర్భంగా పద్మారావు నగర్‌లో అయన జన్మదిన వేడుకలు లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంలో పాల్గొన్నారు. మహేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ముక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలోలో పద్మారావు నగర్ పార్కులో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును గుర్రం పవన్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. అంతేకాకుండా వేదిక కన్వెన్షన్ అధినేత కేసీఆర్ జన్మదిన సందర్భంగా వేసవి కాలం నిమిత్తం ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బాలిరెడ్డి, హరినాథ్ రెడ్డిలతో కలిసి పవన్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయంలో జరుగుతున్న జన్మదిన వేడుకల్లో పాల్గొనేదుకు పద్మారావు నగర్ నుండి బీఆర్ఎస్ భవన్‌కు బైక్ ర్యాలీని డివిజన్ అధ్యక్షులు రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ కాలనీ అధ్యక్షులు బాలిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జీఎస్ మహేందర్, అంబులెన్సు సురేష్, వెంకట రమణ, నాగలక్ష్మి, కౌసల్య, అమృత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆధ్వర్యంలో



పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం బ్యాంకు చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి పాలక వర్గం 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి పూల మాలలు వేసి బొకేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ చిగిరింత పెద్ద నర్సింహారెడ్డి, (శ్రీరాం రెడ్డి)నాయకులు కష్ణ తదితరులు పాల్గొన్నారు.బ్యాంకు కాల పరిమితిని ఇంకా 6 నెలలు ప్రభుత్వం పొడగించటంతో సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నవతెలంగాణ-బడంగ్ పేట్

మారం జగదీష్‌కు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఎన్జీవోస్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల్లో కే.స్వామి గౌడ్, ఆయన ప్యానెల్ విజయం సాధించినందుకు, సహకరించినందుకు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉద్యోగల జేఏసీ చైర్మెన్ బి.రవిప్రకాశ్ మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురిని సన్మానించారు. అసోసియేట్ అధ్యక్షుడు శామ్యూల్ పాల్, కార్యదర్శి బి.భరత్ కుమార్, కోశాధికారి శేష సాయి గిరికాంత్, టీఎన్జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ ఈసీ సభ్యుడు పలుభాయి ఈశ్వర్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

నాలాలు కబ్జా చేసి....

వరదనీరు వెళ్లడానికి వీలు లేకుండా చేస్తున్నారు సార్...

- ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలి
- అధికారులకు ఆదేశించిన హైడ్రా కమిషనర్
- హైడ్రా ప్రజావాణికి 64 ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తమ కాలనీలకు వెళ్లేందుకు వీలు లేకుండా కొంతమంది కాలనీ వాసులు చుట్టూ ప్రహరీలు నిర్మించుకుంటున్నారని, నాలాలు కబ్జా చేసి వరదనీరు వెళ్లడానికి వీలు లేకుండా చేస్తున్నారన్న ఫిర్యాదలు అధిక సంఖ్యలో హైడ్రాకు అందాయి. సోమవారం హైడ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 64 ఫిర్యాదులు అందాయి. రహదారులకు అడ్డంగా నిర్మాణాలు, ప్రహరీలు నిర్మించి ప్రజలకు ఇబ్బంది కలిగించిన వాటిని ప్రాధాన్యాంశాలుగా పరిగణించాలని హైడ్రా అధికారులకు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. ప్రహరీ నిర్మించడానికి అనుమతులున్నాయా లేదా అనేది చూసి వెంటనే వాటిని తొలగించాలన్నారు. రహదారులన్నీ అందరూ వినియోగించుకునేలా చూడాలని ఎవరికీ ఆటంకాలు కలిగించకుండా చేయాలన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, ఆన్‌లైన్లో గూగుల్ మ్యాప్స్ ద్వారా ఫిర్యాదుదారులతో చర్చించాలని, తగిన చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులకు కమిషనర్ ఆదేశించారు.

భాగ్యనగర్ నందనవనం పార్కు కబ్జా..!

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని కాచవని సింగారం గ్రామంలోని సర్వే నంబరు 54లో ఉన్న లేఔట్‌లోని భాగ్యనగర్ నందనవనం పార్కును కబ్జా చేశారంటూ ఫిర్యాదు అందింది. 1977లో 340 ప్లాట్లతో లే ఔట్ వేయగా 2007లో 110 ప్లాట్లతో గ్రామపంచాయతీ లే ఔట్‌గా తీర్మానం జరిగిందని, ఇదే లే ఔట్‌ను 2006లో కొన్నట్టు చూపించి 2010లో హెచ్ఎండీఏ అనుమతి కోసం కబ్జాదారులు దరఖాస్తు చేసుకున్నారు. హెచ్ఎండీఏ అనుమతి మంజూరు చేయకపోయినా దివ్య నగర్ ప్లాట్ ఓనర్ల సంక్షేమ సంఘం ఆ ప్లాట్లను అమ్ముకున్నారని అందులో పార్కు స్థలం కూడా ఉందని పలువురు ఫిర్యాదు చేశారు. ఇదిలావుండగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం, దేవరయాంజల్ గ్రామంలోని సర్వే నంబరు 452, 453లో 3.39 ఎకరాలలో లే ఔట్ వేసి ప్రహరీ నిర్మించడంతో తమకు దారి లేకుండా పోయిందని ఆ ప్రాంత నివాసితులు ఫిర్యాదు చేశారు.

లే ఔట్‌లో రాక్‌గార్డెన్స్... క్లబ్ పేరిట వ్యాపారం

జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్‌లోని రాక్‌గార్డెన్స్ పేరిట లే ఔట్‌లో చూపించి, ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఫిల్మ్‌నగర్ కల్చరల్ క్లబ్ పేరిట వ్యాపారం చేస్తున్నారని స్థానికుడు ఫిర్యాదు చేశారు.

అక్కడ కల్లు కాంపౌండ్ ఏర్పాటు చేశారు....

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కాప్రా మున్సిపాలిటీలోని కుషాయిగూడ విలేజ్‌లో సర్వే నంబరు 177లో ఉన్న పార్కు స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లుగా అమ్మేశారని, ఆ పార్కు స్థలాన్ని పక్కన ఉన్న తమ లే ఔట్‌లో చూపిస్తున్నారని పలువురు వాపోయారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా అక్కడ కల్లు కాంపౌండ్ ఏర్పాటు చేశారంటూ పేర్కొన్నారు.

ఫార్మ్ ప్లాట్లు పేరిట అనుమతి లేని లే ఔట్లు..

- అనుమతి లేని లే ఔట్లలో ప్లాట్లు కొని ఇబ్బందులు పడొద్దు
- హైడ్రా కమిషనర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర శివార్లలో ఫార్మ్ ప్లాట్ల పేరిట అమ్మకాలు జరుగుతున్నాయని, వాటిని కొన్న వారు తర్వాత ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అభిప్రాయపడ్డారు. ఫార్మ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నాయని హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం, లక్ష్మిగూడ విలేజ్ సర్వే నంబరు 50లోని 1.02 ఎకరాల్లో ఫార్మ్ ప్లాట్ల పేరిట లే ఔట్ వేసి అమ్మేస్తున్నారని సోమవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ నగర ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019, తెలంగాణ పంచాయత్ రాజ్ యాక్ట్ 2018లో పొందు పరిచిన విధంగా ఎక్కడా ఫార్మ్ ప్లాట్లు అమ్మడానికి లేదనిపేర్కొన్నారు. ఫార్మ్ ల్యాండ్ అంటే 2 వేల చదరపు మీటర్లు, లేదా 20 గుంటల స్థలం ఉండాలని ప్రభుత్వం గతంలోనే నిర్దేశించిందని చెప్పారు. ఈ మేరకు ఫార్మ్ ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయరాదని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు ఆదేశాలు కూడా ప్రభుత్వం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. జీవో నంబరు 131 ప్రకారం 31.8.2020 తర్వాత వెలసిన అనాథరైజ్డ్ లే ఔట్లలో ప్లాట్లలో ఇల్లు నిర్మించ డానికి ఎలాంటి అనుముతులు ఇచ్చేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయాన్ని అందరూ గమనించాల న్నారు. నగర పరిధిలో హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం 10 శాతం పార్కులకోసం, 30 శాతం రహదారుల కోసం స్థలాలను కేటాయించాల్సి ఉన్నా ఎక్కడా ఆ నిబంధనలను కూడా పాటించడంలేదని ఫిర్యాదుదారులు హైడ్రాకు నివేదించారు.



అందుబాటులో ఉండి సేవలందించాలి

- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి జె.వెంకట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య ఆశా కార్యకర్తలు నిరంతరం గృహాలను సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించి, అవసరమైతే సమీప ఆరోగ్య కేంద్రాలకు తరలించి ప్రాథమిక వైద్య చికిత్సలందించాలని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి జె.వెంకట్ సూచించారు. సోమవారం పురానపూల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, పానీపూర క్లస్టర్ పరిధిలోని ఆరోగ్య సిబ్బందికి, సూపర్‌వైజర్లకు మెడికల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధులను బాధ్యతగా నెరవేర్చాలన్నారు. అందరికీ ఆరోగ్య సేవలందించాలన్నారు. గర్భిణులందరినీ 12 వారాల్లోపే నమోదు చేయాలనీ, వారికి గర్భిణీ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు జరిగేందుకు ప్రోత్సహించి కృషి చేయాలన్నారు. పుట్టిన వెంటనే, సమయానుకూలంగా అవసరమైన టీకాలు ఇవ్వాలన్నారు. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని ప్రతి గృహాన్ని సందర్శించి మాతా శిశు సంరక్షణ సేవలు, 30 ఏండ్లు పైబడిన వారందరికీ రక్త పోటు, మధుమేహం, క్యాన్సర్ వ్యాధులను గుర్తించుటకు స్క్రీనింగ్ నిర్వహించి, అనుమానితులను ఆరోగ్య కేంద్రాలకు తరలించి, వైద్యాధికారితో నిర్ధారించి తగు చికిత్స అందించాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి, కుష్టి వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అందరూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవఖానాల మెడికల్ ఆఫీసర్లు ప్రభుత్వ నిర్దేశిత పని వేళల్లో విధులు నిర్వహించాలన్నారు. రోగులకు అవసరమగు వైద్య చికిత్సలు అందించాలనీ, తమ పరిధిలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాల నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ, పానీపూర క్లస్టర్ పరిధిలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు...

నవతెలంగాణ- హయత్ నగర్

విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఎల్బీనగర్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని సరూర్ నగర్ విద్యుత్ డి ఈ రామకష్ణ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం మధ్యాహ్నం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు11 కేవీ డెంటల్ కాలేజ్ ఫీడర్. కమలానగర్,కమల నగర్ 1, నేతాజీ నగర్, న్యూ కమల నగర్, స్ట్రీట్ లైట్, సిండికేట్ బ్యాంక్.11 కెవి హుడా కాంప్లెక్స్ ఫీడర్. అంబేద్కర్ నగర్,బాలాజీ కాలనీ, బాపునగర్, చెరుకు తోట కాలనీ,సిటి మీటర్స్,హుడా కాలనీ, హుడా కాంప్లెక్స్,హుడా కాంప్లెక్స్ 2, కామేశ్వర కాలనీ పోచమ్మ భాగ్,స్ట్రీట్ లైట్ త్యాగరాయ నగర్.11కేవీ కమలా నగర్ ఫీడర్.బాలాజీ కాలనీ, బాపునగర్, చెరుకు తోట కాలనీ,సిటి మీటర్స్,హుడా కాలనీ,కమల నగర్ 1,కష్ణ నగర్, నెట్ మీటర్స్ నేతాజీ నగర్, న్యూ కమలానగర్, న్యూ వివేకానంద, పోచమ్మ బాగ్,శారద నగర్, సరస్వతి నగర్, శ్రీనగర్ కాలనీ, స్ట్రీట్ లైట్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, తిరుమూర్తి కాలనీ, ఉదయ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, వివేకానంద నగర్ కాలనీ.11కేవీ నరసింహపురి కాలనీ ఫీ డర్. డాక్టర్స్ కాలనీ, నరసింహపూర్ కాలనీ, న్యూ హుడా కాలనీ.11కేవీ నేతాజీ నగర్ ఫీడర్. అంబేద్కర్ నగర్ కమల నగర్,కమల నగర్ ఫేజ్ 1,కా మేశ్వరరావు కాలనీ, నేతాజీ నగర్,త్యాగరాయ నగర్.11కేవీ పుష్ప గార్డెన్ ఫీడర్. అన్నపూర్ణ కాంప్లెక్స్, సిటీ మీటర్స్,హుడా కాలనీ, హుడా కాంప్లెక్స్,కమలానగర్, న్యూ హుడా కాలనీ, న్యూ కమలానగర్, ఓల్డ్ సరూర్నగర్, శ్రీనగర్ కాలనీ, స్ట్రీట్ లైట్స్ త్యాగరాయ నగర్.11కేవీ సరూర్నగర్ ఫీడర్. చెరుకు తోట కాలనీ, హుడా కాలనీ ,కమలానగర్,కా మేశ్వర్ కాలనీ క్రాంతి నగర్, నేతాజీ నగర్ కాలనీ,న్యూ హుడా కాలనీ, న్యూ శ్రీనివాస్ కాలనీ, ఓల్డ్ సరూర్నగర్, పోచమ్మ బాగ్, స్ట్రీట్ లైట్, త్యాగరాయ నగర్, వివేకానంద కాలనీ2, వెంకటేశ్వర కాలనీ. 11కేవీ శారదా నగర్. బాపునగర్, చెరుకు తోట కాలనీ, సీటీ మీటర్స్, కష్టానగర్ కాలనీ, నెట్ మీటర్స్,నేతాజీ నగర్,కష్టా నగర్,పోచమ్మ బాగ్, శారద నగర్, సరస్వతి నగర్,శారదా నగర్ ఫేస్ టు, స్ట్రీట్ లైట్, సిండికేట్ నగర్ కాలనీ,వెంకటేశ్వర కాలనీ ఫేజ్ 2లలో సరఫరా నిలిచిపోతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE JUDGE; ADDITIONAL FAMILY COURT AT VISAKHAPTNAM
F.C.O.P. 1397/2023

Between:
Smt Banki (Yeluri) Asha Latha ...Petitioner
And
1.Yeluri Shankar Rao
2.Yeluri Lalitha
3.Chidurala (Yeluri) Deepika ...Respondents

NOTICE

To
Respondent No-3
Chidurala (Yeluri) Deepika,
W/o Chidurala Vishnu,
D/o Yeluri Shankar Rao,
D.No 18-1/10, Plot No 21/A,
Adarsh Nagar, Road No-2,
Peerzadiguda, Uppal,
Hyderabad-500 098

Please take notice that the above OP, which is filed against you and other respondents for return of dowry, etc., stands posted to 06-03-2025for your appearance. If you have any objections you may attend either personally or through an advocate before the above said Court at 10.30 A.M. on 06-03-2025 failing which the matter will be decided exparte in your absence.

(By order of the Commission)
KANDREGULA LEELA HARI PRASADVisakhapatnam, Advocate
Visakhapatnam-26
Cell: 81432 72790

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION RANGAREDDY DISTRICT, AT:L.B.NAGAR, HYDERABAD.
C.C.NO: 285 OF 2024

Between:
Mrs.P.Dhana Lakshmi. and another ...Complainants
And
1.M/s.VISWATEJA HOMES & DEVELOPERS, Rep.by: Mr. Sagar & Mr. Mohan Rayalu and 2 others ...Opposite Parties

To.
M/s.GBX TECHNOKART LLP..
Represented by It's Managing Partner #50,V Square Building, Sainagar colony. Hi-Tech city Road, Madhapur, Hyderabad-500081
(The Opposite party No.3)

NOTICE

Please take notice that, the C.C.No. 285 OF 2024 on the file of the Hon'ble District Consumer Disputes Redressal Commission, Ranga Reddy stands posted to 21.03.2025 for your (Opposite Party No.3) appearance. Therefore, you are hereby informed to appear before the Hon'ble District Consumer Disputes Redressal Commission, Ranga Reddy District, in the premises of Ranga Reddy Court complex, NTR Nagar, L.B. Nagar, Hyderabad on 21.03.2025 at 10.30 a.m., failing which, the Hon'ble District Consumer Disputes Redressal Commission, Rangareddy District may proceed to settle the dispute in your absence.

//By the orders of the Hon'ble District Consumer Disputes Redressal Commission, Ranga Reddy District//
K. VISWESWARA RAO
Advocate.
H.No: 2-3-103/1,
Adarsh Nagar Colony Road No. 1/C, Behind Amaravati Restaurant, Nagole, Hyderabad-68. Ph.No: 9440455188.

IN THE COURT OF HONOURABLE PRINCIPLE SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
O.S.No: 512 OF 2024

Between:
Mrs.Gyara Anuradha ......Plaintiffs
AND
M/s Piramal Capital Housing Finance Ltd & All Concerned ...Defendants

NOTICE

Please take notice that the above named Plaintiff filed Suit for Declaration, Declaring the plaintiff is the legal heir and Successor of as legal heir of Late G.Sai Kumar, who died on 04-04-2024 regarding property i.e. house bearing no.1-148/3, admeasuring 181.5 sq. yards, plinth area of the house is admeasuring 1050.sq. feet with RCC Roof Situated in Narapally village Village and Gramakantam, Under Pocharam Municipality, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist., from its original owners namely Slugurthi Pradeep Kumar S/o.Alugurthi Ramulu, under Registered Sale Deed bearing document No.9071/2023, Dated 15-09-2023., NORTH :: House of Anantha Laxmi, SOUTH :: 12 feet wide Road, EAST :: 30 feet road, WEST :: House of Abdul Aleem, The above case is posted on 12-03-2025 at 10:30 A.M., for your appearance. If you fail to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
Y. PRABHU RAJU
Advocate
H.No. 2-26/1, Sapthagiri Colony, Narapally, Pocharam Municipality-500088, Mobile No. : 9542994413.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-ADDL MM, R.R.DISTRICT. AT: MAHESHWARAM.
O.S.No. 23 OF 2025

Between:
P.V.R.Anjaneyulu & Anr ...Petitioners
AND
1.The Tahsildar
2.All Concerned ...Respondents

NOTICE

To.
All Concerned
The Subject case is filed under Section 26 & Order 7 Rule 1 & 2 of C.P.C to for declaring the plaintiffs as the legal heirs of Late. Pinnamaneni Nagar Padmaja. The Hon'ble Court Ordered Notice to General Public by way of Publication. The above petition is posted on 24-02-2025. If any person is having any sort of objections in above mentioned Petition, they may file objection before the Hon'ble Court of law on 24-02-2025 at 10.30 AM. failing which the court shall proceed with the next step in the matter.

//ISSUED UNDER ORDER OF THE COURT//
SRAVYA KATTA
Advocate

ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన డీఎంఅండ్‌హెచ్ఓ





నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమా గౌరి సోమవారం జిల్లా వ్యాప్తంగా పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. మొదట ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మల్లాపూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, రికార్డులు, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. బీబీ నగర్ ఎయిమ్స్ హాస్పిటల్ అధికారులతో సమావేశమై కేటాయించిన స్థలం ఏర్పాటు జరిగేలా సమీక్షించారు. అనంతరం "కాయకల్ప" జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల అంచనాలో భాగంగా మరికొన్ని ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాపూర్‌నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుత్బుల్లాపూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్లు, బయటి రోగుల ఓపీ, హాస్పిటల్‌లో చేరిన రోగుల రికార్డులు పరిశీలించడంతోపాటు జనని శిశు సురక్షా కార్యక్రమం, జనని సురక్ష యోజన, గర్భిణీ సంరక్షణ, టీకాల నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతీ కేంద్రంలో పరిశుభ్రత ప్రమాణాలను స్వయంగా పరిశీలించి, ఆపరేషన్ థియేటర్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి..

- ఆవాజ్ సౌత్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్

నవతెలంగాణ - ధూల్ పేట్

యాకుత్‌పురా లోని ఖలందర్ నగర్, కుర్మాగుడ బస్తీ దవాఖానాలలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆవాజ్ సౌత్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అన్నారు. ఆవాజ్ సౌత్ జిల్లా కమిటీ నాయకత్వం లో యాకుత్‌పురా జోన్ కమిటీ ఖలందర్ నగర్, కుర్మాగుడ బస్తీ దవాఖానాలు సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జులు డాక్టర్. బిరిజసున్నిసా, డాక్టర్ సన లతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలోనే రోగులు వచ్చి దవాఖానాలో అసహనం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. దవాఖానాలో మందులు, పరిశుభ్రతను పాటించాలన్నారు. రోగులకి అవసరమైన మందులు, టాబ్లెట్లు, సిరప్‌లు గత ఏడాది నుంచి అందుబాటులో లేకపోవడం ఆశ్చర్యంగా ఉందాన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటే ఎందుకు నిర్లక్ష్యం జరుగుతుందని ప్రశ్నించారు. సిట్రోజిన్ టాబ్లెట్స్ వాడుతున్నందున వ్యాధులు తగ్గడం లేదని పేషెంట్లు వాపోతున్నారన్నారు. పేషంట్ల పట్ల అటెండర్లు, సిస్టర్లు దురుసుగా ప్రవర్తించడం సరికాదని చెప్పారు. ఈ రెండు దవాఖానాల్లో అపరిశుభ్రత కి



కారణం అటెండర్స్ అని, వారు పనులు వారు నిర్వర్తించాలన్నారు. రోగులకి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, రక్త పరీక్షలు చేసి అదే రోజు రోగులకు రిపోర్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోగికి సంబంధించిన అన్ని మందులు ఇక్కడే ఇవ్వాలని, మందులు ఇచ్చేటప్పుడు, ఇచ్చిన మందులు సరైన సమయానికి వాడాలని సూచించాలని తెలిపారు. రోగుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా పేషెంట్ల పట్ల ప్రేమ, సానుభూతి ఆప్యాయతగా ఉండాలని ఇన్‌చార్జిలను కోరారు. అపరిశుభ్రత కారణంగా కురుమ గుడా బస్తీ దవాఖానాలో అటెండర్ రవి, ఇన్‌చార్జి డాక్టర్ మురళి లు శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ అలీ, హఫీస్ ఇఫ్తేఖారుద్దీన్, స్వామినాథన్, గులాం నసీర్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ -హయత్ నగర్

కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ వీరన్న గుట్టలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలకు కేకులు తినిపించి పది సంవత్సరాల కాలంలో తెలంగాణకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA AT: CHEVELLA
O.S.No.549 OF 2022

Between:
Smt.Shahjahan Begum & others ...Plaintiffs
And
Smt.Soghra Bee & others ...Defendants

To
D1.Smt.Soghra Bee W/o. late Abdul Hameed, Aged 75 years, Occ: House Wise, R/o. H.No.2-65, Kondakal (V), Shankarpally (M). R.R.Dist.
D2.Smt.Shameem Sulthana W/o. Rasool D/o. Abdul Hamed, Aged 56 years, Occ: Business. R/o.H.No.5-28, Donthanpally (V), Shankerpally (M). R.R.Dist.
D3.Smt.Saleema Begum W/o. Mohammed Abdul Kaleem Aged 54 years, Occ: House Wife,R/o.H.No. 226-6-7/228, Bansilalpet, Secunderabad.
D4.Sri.Abdul Shaik Ghani S/o.late Abdul Hameed Aged 52 years, Occ: Private Employee, R/o.H.No.2-65/1, Kondakal (V), Shankarpally (M). R.R.Dist.
D5.Sri.Abdul Mujeeb S/o. late Abdul Hameed Aged 49 years, Occ. Private Employee, R/o.H.No.2-65, Kondakal (V), Shankarpally (M). R.R.Dist.
D6.Green City Samarth Estates, Proprietor, LPP, represented by designated partners H.No.8-2-624, # 302, 3rd Floor, Sridmaga Towers, Road No.10,Banjara Hills,Hyderabad
D7.A.A.Enterprises rep.by designated partner R/o.Regd. Office 5-28, Kondakal (v),Shankarpally (m), R.R.Dist.
D9.Sheelam Ramesh S/o.Sheelam Ramulu aged about 24 years, Occ: Agriculture R/o. H.No.5-21, Kondakal (v), Shankarpally (m), R.R.Dist.
D16.Batta Satyanarayana S/o. Beeraiah aged about not known, Occ: Agriculture H.No.6-81, Kondakal (v), Shankarpally (m) R.R.Dist. T.S.
D17.Bobba Nagamani W/o. Venkateshwar Rao aged about 50yrs, Occ: Housewife R/o.H.No.2-28, Kondakal (v), Shankarpally (m), R.R.Dist. T.S.

Please take notice that above named plaintiffs filed a suit for partition and separate possession vide OS No.549 of 2022 on the file of Hon'ble Senior Civil Judge, Chevella, and the above Hon'ble Court was pleased to issue service of summons on you through paper publication in Newspaper and posted the above case on 20.02.2025 at 10.30 a.m. for your appearance. Hence, appear before the above said court on 20.02.2025 at 10.30 a.m. either in person or through Advocate failing which you shall be set exparte.

//By Order of Court//
S.SATYANARAYANA REDDY
Advocate
H.No.3-5-32/C, Keshavanagar Colony, Hyderguda, Attapur, Rajendranagar, R.R.Dist. 500048. T.G. Cell: 9849955217

SUMMONS IN A SUMMARY SUIT
(Order 37 Rule 2 of CPC)
IN THE COURT OF THE HON'BLE 5 TH ADDL. DISTRICT JUDGE; RANGA REDDY-DISTRICT, AT: L. B. NAGAR.
O.S.NO.768 OF 2023

BETWEEN:
M/s. Mokshada Infra Developers and others ...Plaintiffs
AND
M/s.Rohit Infra and 5 others ...Defendants

To, D-4 to D-6
1.Nikhileshwar Kambhalapadu Eediga, S/o.Pratap Kambhalapadu Eediga, Resident of # N.R. Peta, Kurnool, AP. (D-4);
2.Smt. Aarthi Jain, W/o.Sri.Shailesh Jain, Resident of # 5-8-352, Flat No. 1111, 11th Floor, Raghava Ratna Towers, Chiragalli Lane, Abids, Hyderabad. (D-5);
3.Smt.Preksha Jain, W/o.Sri.Visha Jain, Resident of # 5-8-352, Flat No.1111, 11th Floor, Raghava Ratna Towers, Chiragalli Lane, Abids, Hyd.(D-6);

Whereas the Plaintiff named above has instituted a Suit against you under Order 37 of the Code of Civil Procedure 1908 for recovery of Rs. 1,33,24,500/- plus costs and interest, you are hereby summoned to cause an appearance to be entered for you, within 10 days from the service; in default whereof, the Plaintiff will be entitled to obtain a decree for any sum not exceeding the sum of Rs. 1,33,24,500/- and the sum of Rs. 3,00,000/- for costs together with such interest, if any as the court may order.

The next date of hearing of the Suit is 05/03/2025

If you cause an appearance to be entered for you the Plaintiff will thereafter serve upon you a summons for Judgment at the hearing of which you will be entitled to move the court for leave to defend the Suit. Leave to defend may be obtained if you satisfy the court by affidavit or otherwise if there is a defence to the suit or if it is reasonable, you should be allowed to defend.

// By order of the Court //
PUNNA RAVI,
ADVOCATE
H.No.11-9-101, Laxmi Nagar Colony, Road No.1, Kothapet, Hyderabad.
Cell: 9959910949

IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR.
O.S.No.833 OF 2024

BETWEEN:
Madhusudhan Kumatha and two other ...Plaintiffs
And
Tahasildar, Rajendranagar Mandal and All Concerned ...Defendants

To
All concerned ...Defendant No.4

NOTICE

Please take notice that the Plaintiffs filed the above suit to deciare the Plaintiffs and Defendant No 3 as absolute legal heirs and successors of late Brahmapurum Devakaj MadhuSudhan for

"A-SCHEDULE OF PROPERTY"

All that the part and parcel of the finished flat No 42034 in Block No. IV, Second floor with super built up area 1490 Sq feet, in Janapriya Utopia in Survey No.2, 193/A, 193/AA, 194/8, 194/AA, 195/1, 195/2, 196/A, 196/AA, 196/E, 197, 198, 203 & 207 situated at Hyderguda village, Rajendranagar Mandal, Ranga Reddy District vide document No.3667/2008 dated 30-06-2008 and is bounded as follows: North Flat No. 42033, South Open to sky, East Passage to Staircase, West: Open to Sky.

B SCHEDULE OF PROPERTY"

All that the residential Flat No.201, bearing separate Municipal No.10-3-56/1/201, on second floor, having built up area of 1575.00 Sq feet including all common areas, and car parking measuring 100.00 sq ft together UDS of land 62 Sq yards out of 622 Sq yards or 520 sq metres in "Rangas Fort" complex, constructed in premises No 10-3-56/1 plot no.6, situated at East Maredpally, Secunderabad Telangana state (Doc No. 1523 of 2007) dated 19th May of 2007 at SRO Marredpally and is bounded by: North: Open to sky, South Lift, Lobby & Flat No. 202, East Open to sky, West Open to sky. by declaring the successors of deceased Brahmapuram DevaRaj MadhuSudhan and also to declare the Plaintiff No. 1 as successor/legal heir of late Brahmapuram DevaRaj MadhuSudhan in view of undertaking and declaration given by the Plaintiff Nos 2 and 3 The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted **to 05-03-2025 at 10.30 am.** and therefore you may appear before this Hon'ble IV ADDL DIST JUDGE, RANGA REDDY DISTRICT AT LB. NAGAR, either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice

//BY ORDER OF THE COURT//
Sd/-
V.Jaya Pradha
Advocate,
Plot No. 6/w, Road No.9, Balaji Nagar colony, Mohan Nagar, Kothapet, Saroornagar, Ranga Reddy District.
Call No: 9290830722

'పది' పరీక్షలు టర్నింగ్ పాయింట్

- గత 5,6 సంవత్సరాల క్వశ్చన్ పేపర్‌లను తీసుకొని ప్రాక్టీస్ చేయాలి
- చదువులో వెనుక ఉన్న విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-బేగంపేట

జీవితంలో ఉన్నత స్థానం లో నిలబడేందుకు పదో తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సికింద్రాబాద్ నల్లగుట్ట(ఓల్డ్) ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనకి చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా గ్రీనరీ ఉండేలా చూడాలన్నారు. క్రీడల కోసం పాఠశాల పరిసరాల్లో భూమి చదును చేయాలన్నారు. పాఠశాల కిచెన్ రూమ్ ను, మధ్యాహ్న భోజనం కోసం వండిన అన్నం, కూర ను పరిశీలించారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ ని సందర్శించి పిల్లలతో మాట్లాడి పదవ తరగతి పరీక్షలపై అవగాహనా కల్పించారు. పరీక్షలు అంటే భయం వీడి ప్రణాళిక బద్ధంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. గత 5,6 సంవత్సరాల పదవ తరగతి క్వశ్చన్ పేపర్లను తీసుకోని బాగా ప్రాక్టీస్ చేయాలన్నారు. బాగా చదవడంతోపాటు స్లిప్ టెస్ట్ లు రాయాలన్నారు. జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ లాంటిదని అందువల్ల విద్యార్థులు తమ సమయాన్ని పెండ్లి ల కోసం, బంధువుల కోసం, పండగల కోసం వృధా చేయకుండా చదువు పైనే ధ్యాస పెట్టాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీధర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ గుండప్ప, స్వరూప, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిలో విద్యార్థులకు కంటి పరీక్షలు..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో దృష్టి లోప నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కంటి పరీక్షలు నిర్వహిస్తోంది. బాల్య దశ నుంచే పిల్లల్లో అంధత్వ నివారణకు చర్యలు చేపట్టాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యశాఖ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్ బీఎస్‌కే) ఆధ్వర్యంలో సోమవారం నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కంటి వైద్య శిబిరాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ నజియా నౌషీన్ సిద్ధిఖా ప్రారంభించి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ బి.రత్నమాల, డాక్టర్ ప్రియాంక, ఆపోటో మెట్రిస్ట్ జీ. వనజ, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజ్రనుజాత్, డీఈ ఓజీజే సందీప్, ఫార్మసిస్ట్ శ్రీలత. ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

'పెట్రోల్ ఉత్పత్తులను కేంద్రం జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలి'

- ఇండియన్ నేషనల్ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ లను కేంద్ర ప్రభుత్వం వెంటనే జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ఇండియన్ నేషనల్ లోక్ దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒకే దేశం, ఒకే విధానం అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్ ఉత్పత్తులు వేర్వేరు రాష్ట్రాలలో వేర్వేరు విధానాన్ని కొనసాగిం చడం దారుణమన్నారు. జీఎస్టీ పరిధిలోకి తీసుకువస్తే ధరలు తగ్గే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్. కృష్ణయ్య
- ఇందిరా పార్క్ వద్ద వీఆర్‌ఏల భారీ ధర్నా



నవతెలంగాణ-ముషీరాబాద్

జీవో నెంబర్ 81 ప్రకారం వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్, వీఆర్‌ఏ వారసుల జేఏసీ అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద వీఆర్‌ఏలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే 70వేల ఉద్యోగాలు ఇచ్చారు. ఇవి కేవలం 3797 మందికి ఇవ్వడం ఏమాత్రం పెద్ద కష్టం కాదన్నారు. వీఆర్‌ఏ వారసులు కూడా నిరుద్యోగులే కదా! వీరికి ఇవ్వడం వలన నిరుద్యోగుల భారం తగ్గుతుందన్నారు. జీఓ నెం. 81, 85 ప్రకారం వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 15 నెలలుగా వేయి కండ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను, రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి మా సమస్యలు విన్నవించిన ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదన్నారు. గత 15 నెలలుగా గతంలో 20,555 మంది చేసే రెవిన్యూ పనులను ప్రస్తుతం 3,797 మంది వీఆర్ఏలు చేస్తున్నారు. వయస్సు పైబడి అనారోగ్యం పాలైనా, తండ్రుల స్థానంలో వారి వారసులు కొందరు వీఆర్వోలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ధర్నాలో నీల వెంకటేష్, ఆంజనేయులు, జిల్లాపల్లి అంజి, వేముల రామకృష్ణ, అనంతయ్య, రాజేందర్, రాజశేఖర్, అనిల్, మోదీ రామ్ దేవ్, గంగ మలు, సతీశ్, రామ్ సాగర్, హరీష్, శ్రీను, మహమూద్, చందు రజనీకాంత్, ఇబ్రాహిం, హనుమనులు, కదీర్, లింగ స్వామి, రవి యాదవ్, బాలయ్య తదితరులున్నారు.

ఏకగ్రీవమా.. ఎన్నికనా

- ఉత్కంఠ భరితంగా మారిన జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు
- కావాల్సింది 15, దాఖలైనవి 17 నామినేషన్లు
- బీజేపీ దూరం, బీఆర్ఎస్ నుంచి ఇద్దరే



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఉత్కంఠ బరితంగా మారాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గడువు సోమవారంతో ముగిసింది. కాంగ్రెస్ నుంచి ఏడుగురు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. ఎంఐఎమ్ నుంచి ఎనిమిది మంది కార్పొరేటర్లు నామినేషన్ వేయగా, బీఆర్ ఎస్ నుంచి ఇద్దరు నామినేషన్ వేశారు. అయితే బీజేపీ నుంచి ఒక్కరుకూడా నామినేషన్ దాఖలు చేయపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఆశక్తిగా మారాయి. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకుంటారు. అయితే ఈ సారీ 17 మంది నామినేషన్లను దాఖలు చేశారు. అందులో ఇద్దరు విత్‌డ్రా అయితే ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. లేకపోతే ఎన్నిలు జరుగనున్నాయి. (నేడు) మంగళవారం విత్‌డ్రాకు ఛాన్స్ ఉంది.

ఒప్పందం ప్రకారమేనా...

15 మంది ఉండనున్న స్టాండింగ్ కమిటీలో ఇరు పార్టీల ఒప్పందం ప్రకారమే కాంగ్రెస్ నుంచి ఏడుగురు, ఎమ్ఐఎమ్ నుంచి ఎనిమిది మంది పోటీకి దిగినట్టు విశ్వసనీయ సమాచారం. బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. బీజేపీకి 41 మంది కార్పొరేటర్లున్నప్పటికీ స్టాండింగ్ కమిటీకి కావాల్సి సంఖ్యాబలం లేకపోవడంతో పోటీకి దూరంగా ఉన్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా వుండగా నామినేషన్లు వేసిన ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం నామినేషన్లు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే జరిగితే ఎన్నికలు లేకుండానే జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం కానుంది.

పదేండ్ల నుంచి ఏకగ్రీవమే...

జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్ట్‌లతోపాటు కీలక నిర్ణయాలు చేయాలన్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం, 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులే కీలకం. గడిచిన పదేండ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూ వస్తున్నాయి. అయితే ఈ సారి బీజేపీ, బీఆర్ఎస్ సంఖ్యాబలం కొంత ఎక్కువగా ఉండటం, కొంతమంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి రావడం, మేయర్, డిప్యూటీ మేయర్ పార్టీ మారడం ఈ పరిణామాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జోరుగా ఉంటాయని భావించినప్పటికీ ఆశించిన తీరులో నామినేషన్లు రాలేదు. ఇద్దరు విత్‌డ్రా అయితే చాలు ఎన్నిక లేకుండానే జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుంది.

యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్, చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ సమీపంలో "ఫ్రెండ్స్ అడ్డ" పేరుతో ఏర్పాటు చేసిన నూతన ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో చిన్న చిన్న వ్యాపారాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, పి.నర్సింగ్ రావు, సురేష్,నర్సింహ ఫాస్ట్ ఫుడ్ యజమానులు సత్యేందర్, పవన్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రజకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

రజకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ అన్నారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రజక ఫిషర్‌మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ హాజరై మాట్లాడుతూ రజకులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రజకులకు ఉపాధి కల్పన కోసం ఫిషర్‌మెన్ సొసైటీలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతి అని ఏ ప్రభుత్వం కూడా చేయలేని పనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తన గొప్పతనం చాటుకున్నారన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగంటి సైదులు రజక ఫిషర్మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ వ్యవస్థాపక చైర్మెన్, చాకలి రాజీవ్ రాష్ట్ర అధ్యక్షుడు, చాకలి రామస్వామి రాష్ట్ర కార్యదర్శి, నేర్నాకంటి రాజశేఖర్ రాష్ట్ర కార్యదర్శి, కాశీరాం, రాజీవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'చర్మకారుల అభివృద్ధికి లీడ్ క్యాప్‌ను బలోపేతం చేయాలి'

తెలంగాణ సమగర (మోచీ) కుల సంఘం రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ సి.హెచ్.రాజమౌళి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలోని లక్షలాది మంది చర్మకారుల అభివృద్ధి, ఉపాధి కోసం లీడ్ క్యాప్ సంస్థను బలోపేతం చేయాలని తెలంగాణ సమగర (మోచీ) కుల సంఘం రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ సి.హెచ్.రాజమౌళి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ జాబితాలోని మాదిగ, మాదిగ ఉపకులాలకు 9 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు, మోచీ కులాన్ని వర్గీకరణలోని 'బి' కేటగిరిలో చేర్చినందుకుగాను రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జస్టిస్ షమీర్ అక్తర్ కమిషన్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మోచీ కులస్తుల ఆరాధ్యదైవమైన గురు సంత్ రవిదాస్ మహారాజ్ 'ధామం'ను హైదరాబాద్ నగరంలో నెలకోల్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్.దశరథ్, వైస్-చైర్మెన్ వాగ్మరి, కార్యనిర్వాహక అధ్యక్షులు హెచ్.రవీందర్, అధ్యక్షులు ఎం.భాస్కర్, ప్రధాన కార్యదర్శి డి.సోమురాజు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించాలని డివిజన్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్ వాటర్ వర్క్ ఎండి అశోక్ రెడ్డి తన కార్యాలయంలో కలిసి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లెటర్ ప్యాడ్‌ను అందజేశారు. వెంటనే స్పందించిన ఎండి అశోక్ రెడ్డి జీఎంకి చెప్పి త్వర లో టెండర్ల సబ్మిట్ చేయమని చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ భవన్‌లో ఏఐసీసీఓ బీసీ విభాగం చైర్మెన్ కెప్టెన్ శ్రీ అజయ్ యాదవ్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను మర్యాద పూర్వకంగా కలిసిన పీసీసీ కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

'26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత కేసీఆర్ ప్రభుత్వంలో అక్రమంగా, దారుణంగా తొలగించబడ్డ 26 బీసీ కులాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితాలో చేర్చాలని తొలగించబడిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు, ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ గత కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం విధ్వంసానికి గురైందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 20 శాతానికి తగ్గించిన ఘనుడు కేసీఆర్ అని, 26 బీసీ కులాలను తెలంగాణలోని బీసీ జాబితా నుంచి తొలగించి లక్షలాది మంది బీసీలను రోడ్డు పాలు చేశారని ఆరోపించారు. అప్పు చేసి పప్పుకూడు అనే విధంగా విద్యుత్ సంస్థల కరెంట్ కొనుగోలులో తీవ్రమైన అవినీతికి పాల్పడి, ఆ సంస్థలను లక్ష కోట్ల అప్పుల్లో ముంచిన వ్యక్తి కేసీఆర్ అని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో కులగణన జరిగిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించారని, ప్రధాని నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా కులగణనను వెంటనే చేపట్టి బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో ఇద్దరూ ప్రముఖ న్యాయవాద దంపతులు వామన్ రావు, ఆయన సతీమణి అతిదారుణంగా హత్యకు గురయ్యారని, అదే రోజు కేసీఆర్ జన్మదినం అయిన ఫిబ్రవరి 17ను దుర్దినంగా ఆయన ప్రకటించారు. ఆ రోజును న్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సమితి నాయకులు చిత్తూరు వేణు, చొల్లంగి ప్రసాద్, కండ్రింగుల కృష్ణప్రసాద్, బొందరి రమణమూర్తి, మల్లుల చంద్రశేఖర్, ఉమాపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

- డాక్టర్ ఎస్.శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

విలువలతో కూడిన విద్యను పిల్లలకు అందించినప్పుడే వారు సమాజానికి సేవలు అందించగలుగుతారని న్యూఎరా జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నాలెడ్జ్ హైస్కూల్ అంబర్‌పేట 35వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు పిల్లల మధ్య స్నేహ భావం ఉండాలని అలాంటప్పుడే విద్యార్థులు చదువులో రాణించగలుగుతారన్నారు. విదేశీ సాంస్కృతి పట్ల మక్కువ చూపుతున్న విద్యార్థులకు స్వదేశీ సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని కోరారు. పీఎల్‌ఏ అధ్యక్షులు బి.దీపక్ కుమార్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ పట్టుదల ఉన్న ప్రతి విద్యార్థి ఉన్నతంగా రాణిస్తున్నారని దేశం గర్వించే ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ హైస్కూల్ కరస్పాండెంట్ పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త బి. శ్రీధర్ రెడ్డి కార్పొరేటర్ డి.లావణ్య శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్సుల రెన్యువల్ ద్వారా రూ.2.35 లక్షల ఆదాయం

- ఏఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్‌లో ట్రేడ్ లైసెన్సులు 24 వేలు ఉన్నాయని వాటిలో 7 వేల ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ ద్వారా జీహెచ్ఎంసీకి రూ.2.35 లక్షల ఆదాయం వచ్చిందని ఏఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ తెలిపారు. సోమవారం అబిడ్స్‌లో సర్కిల్-14కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్-14 పరిధిలోని ట్రేడ్ లైసెన్స్ ఉన్నవారు తమ లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. తమ సర్కిల్ పరిధిలో 845 మంది శానిటేషన్ వర్కర్స్ ఉన్నారన్నారు. శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు 42 మంది, జవాన్లు ఏడుగురు ఒక ఎస్ఎస్ ఉన్నారని తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్‌లలో శానిటేషన్ సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తున్నామన్నారు. 6 డివిజన్‌లలో 122 చెత్త ట్రాలీలు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త సేకరించి గౌలిగూడ ఎంజీబీఎస్ వద్దనున్న చెత్త డంపింగ్ యార్డ్ తరలిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. జనన, మరణ సర్టిఫికెట్లను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా జారీ చేస్తున్నామన్నారు.

ప్రమాదంలో మరణించిన వికలాంగుల కుటుంబాలకు నిధులు మంజూరు చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రమాదంలో మరణించిన వికలాంగుల కుటుంబాలకు రూ. 10 కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలని గీత గౌడ కులస్తుల సంఘం నాయకులు కాటమోని వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారాన్ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కమిషనర్ కేబికే శాస్త్రిని విజ్ఞప్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో గౌడ కులస్తులు 16 లక్షలకు పైగా జనాభా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలు వారికి అందడం లేదన్నారు. ప్రమాదంలో మరణించిన వికలాం గులకు వారి కుటుంబాలకు రూ.10 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు.

డా.భాస్కర్‌కు సిటీ కాలేజ్ మఖ్దూమ్ మోహియుద్దీన్ జాతీయ పురస్కారం



నవతెలంగాణ-ధూల్‌పేట్

సుప్రసిద్ధ సాహితీ వేత్త, ప్రముఖ అనువాదకులు, పరిశోధకులు, కవి, బహుభాషా వేత్త డాక్టర్ నలిమెల భాస్కర్‌ను సిటీ కాలేజ్ మఖ్దూమ్ మొహియుద్దీన్ జాతీయ పురస్కారానికి (2025) ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ నేడు ప్రకటనలో తెలియజేశారు. కవిత్వం, భాష, అనువాదం, పరిశో ధన, విమర్శ తదితర రంగాల్లో డాక్టర్ నలిమెల భాస్కర్ చేసిన విశేషమైన కృషికి గాను వారిని ఈ పుర స్కారానికి ఎంపిక చేసిన ట్లు అవార్డు కమిటీ సభ్యులు వివరిం చారు. కేంద్ర సాహిత్య అకాడ మీ అనువాద పురస్కారం, తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వ వారి కాళోజీ పురస్కారంతో పాటు అనేక పురస్కారాలను డాక్టర్ నలిమెల భాస్కర్ అందుకున్నారు. అవార్డు కమిటీ కన్వీనర్ డాక్టర్ విప్లవదత్ శుక్ల, సభ్యులు డాక్టర్ ఏలూరి యాదయ్య డాక్టర్ కోయి కోటేశ్వ రరావు నలిమెల భాస్కర్‌కు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులకు పాదరక్షలు అందజేత



నవతెలంగాణ-ముషీరాబాద్

కుమ్మర సంఘం గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని పాదరక్షలు లేని పిల్లలకు వీ ఫర్ ఆర్ఫన్స్ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో ఉచితంగా పాదరక్షలను ఫౌండర్ రాకేష్ చేర్యాల అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్ ఫ్లెక్సీల తొలగింపు.. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో బీఆర్ఎస్ ధర్నా

- కేసీఆర్ జన్మదిన ఫ్లెక్సీలు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- యువ నాయకులు ముఠా జై సింహ



నవతెలంగాణ-ముషీరాబాద్

కేసిఆర్ జన్మదిన ఫ్లెక్సీలు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ, బ్యానర్లను తొలగించడంతో ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద సోమవారం ధర్నా చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి.. దేశంలోనే అగ్ర బాగాన నిలబెట్టిన కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రజా పాలన విడిచి.. బీఆర్ఎస్‌ని అణిచివేయాలని కుట్రలు చేస్తుందనిఎన్ని కుట్రలు చేసినా తమ పార్టీ ఇంకా బలోపేతం అవుతుందన్నారు. ఇతర పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు ఉన్నప్పటికీ కేవలం తమ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మధ్య రాత్రి నుంచి తమ సిబ్బంది ద్వారా ఫ్లెక్సీలను తొలగించారని రేవంత్ సర్కార్ కేవలం బిఆర్ఎస్‌కు సంబంధించిన ఫ్లెక్సీలు మాత్రమే తొలగించారని కాంగ్రెస్ ఫ్లెక్సీలు యధావిధిగా విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్, రాంనగర్, భోలక్‌పూర్, అడిక్ మెట్ , కవాడిగూడ, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ కుమార్, శంకర్ ముదిరాజ్, వై శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, నాయకులు శివ ముదిరాజ్, పాశం రవి, పున్న సత్యనారాయణ, నవీన్, రవిశంకర్ గుప్త, దీన్ దయాల్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, వెంకటేష్, గోరక్, ముఠా శివ సింహ, పద్మ, లక్ష్మి, అరుణ శ్రీ, దేవయ్య, జహంగీర్, హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

టీయుసీఐ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



నవతెలంగాణ-ముషీరాబాద్

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) ప్రథమ మహాసభ విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో టీయుసీఐ ఆధ్వర్యంలో ప్రథమ మహాసభ జరిగింది. మహాసభ భవిష్యత్ కార్మిక ఉద్యమానికి హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ, వి.ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా లింగం గౌడ్, కే.నల్లన్న సహాయ కార్యదర్శులుగా ఎస్.శ్రీనివాస్, కే.ఎస్.ప్రదీప్, కోశాధికారిగా డి.లక్ష్మిలతోపాటు 15 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఎం.హన్మేశ్, ఎస్.రవీందర్, ప్రభాకర్, అఫ్జల్, టి.నారాయణ, ఖాజామియా, మెహర్, శివరంజని, సత్యనారాయణ, విష్ణు, విజయ్‌కుమార్, శ్రీనివాస్, జే.వెంకటేష్ జోగినాథ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ తీర్మానాలను ఆమోదించారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని, రాష్ట్రంలో కేంద్రంలో కార్మికులకు కనీస వేతనాలను నేటి పరిస్థితులు కనుగుణంగా పెంచాలని కనీస వేతనాలు అమలు చేయాలని యాజమాన్యంపై చర్య తీసుకోవాలని, ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, ఉపాధి కార్మిక వర్గానికి కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి రెగ్యులర్ చేయాలని, ఈఎస్ఐపీఎఫ్ తదితర సౌకర్యాలను కల్పించాలని కోరారు.

'గ్రామీణ వైద్యులు నిత్యం సేవలందించాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సమాజ ఆరోగ్య పరిరక్షణ కోసం గ్రామీణ వైద్యులు నిత్యం సేవలు అందించాలని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ సంఘాల ఉమ్మడి వేదిక సూచించింది. రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు (మంగళవారం) ఇందిరా పార్క్ వద్ద 'గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభ' నిర్వహిస్తున్నట్లు వేదిక తెలిపింది. సోమవారం హైదర్ గూడలోని వేదిక కార్యాలయంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదిక నేతలు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, రమేష్, వెంకట్ రెడ్డి, చోలేటి బాల బ్రహ్మాచారి, పులగం మోహన్ మాట్లాడుతూ శిక్షణ పొందిన 13 వేల మంది కమ్యూనిటీ పారా మెడిక్స్ కు సర్టిఫికెట్లు జారీ చేయడంతో పాటు మిగిలిన వారికి ఆరు నెలల శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలపై టీజీఎంసీ పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సభకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ ఎం.కోదండరాం, జన విజ్ఞాన వేదిక జాతీయ నేత డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి, ప్రతినిధి డాక్టర్ గోవిందరెడ్డిలు హాజరు కానున్నట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు భాస్కర్, రవిశంకర్, నాగేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అసలైన స్వరాలు

నర్సమ్మ, అల్గోల్... గ్రామీణ మహిళల స్వరాలుగా మారారు. సాంప్రదాయ పాటల నుండి ఆరోగ్య చిట్కాల వరకు వినిపిస్తున్నారు. మీడియాలో అధికారిక శిక్షణ లేకపోయినా వీరిద్దరూ డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ మద్దతుతో వారి సమాజానికి మూలస్తంభంగా మారిన 'సంఘం రేడియో'ను నిర్మించారు. మైకులను ఆయుధాలుగా మలుచుకున్నారు. 2008లో హైదరాబాద్‌కు 115 కి.మీ దూరంలో ఉన్న మచ్నూర్ అనే గ్రామంలో భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా మహిళా కమ్యూనిటీ రేడియో స్టేషన్ స్థాపించబడింది. అంతకు మించి ఇది పూర్తిగా దళిత మహిళలచే నిర్వహించబడుతున్న దాని వివరాలు...





'వ్యవసాయ పద్ధతుల నుండి మహిళల హక్కుల వరకు, స్థానిక జానపద కథల నుండి ఆరోగ్య చిట్కాల వరకు ప్రతిదాని గురించి మాట్లాడుతాం' అని అల్గోల్ చెప్పారు. నర్సమ్మ మాట్లాడుతూ 'మా వాళ్ల జీవితాలు మాకు తెలుసు కాబట్టి మేము మాట్లాడుతాం. మేము వారి పోరాటాలను జీవిస్తాం' అంటున్నారు. 'సంఘం రేడియో' అవసరం నుండి పుట్టిన ఆలోచనగా ప్రారంభమైంది. ఏండ్లుగా కొంతమంది జర్నలిస్టులు, చిత్రనిర్మాతలు వారి జీవితాలను అరుదుగా రికార్డ్ చేసేవారు. 'ఎవరూ మా నిజమైన కథలను బయటకు చెప్పడం లేదు. అందుకుఏ మేము దీన్ని ప్రారంభించాం. బయటి వ్యక్తులే మా కథల్ని ఎందుకు రూపొందించాలి? మాకు మా సొంత స్వరం ఉంది' అంటున్నారు నర్సమ్మ.

ఏదైనా చేయగలం...

బయటి నుండి చూస్తే రేడియో స్టేషన్ నిరాడంబరంగా కనిపిస్తుంది. చెట్ల మధ్య దాగి ఉన్న ఒక నిరాడంబరమైన నిర్మాణం.. దాని ఎత్తైన టవర్ ఆకాశం వైపు విస్తరించి ఉంది. లోపల గాలి ఉద్దేశ్యంతో మ్రోగుతుంది. 'మేము కార్యక్రమాలను రూపొందిస్తాం, ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం, సవరిస్తాము, యాంకరింగ్ చేస్తాము.. ఇలా ప్రతిదీ' అని నర్సమ్మ మరికొన్ని విషయాలు జత చేశారు. 'మా దగ్గర చెప్పుకునేందుకు పెద్దగా ఏమీ లేదు, కానీ మేము ఒకరికొకరు ఉన్నాము. మాకు ఇది చాలు' అని అల్గోల్ అంటున్నారు. ఈ పరికరాలు ప్రాథమికమైనవి కావచ్చు. కానీ ఇద్దరు మహిళలకు ఈ చిన్న గది పవిత్రమైనది. 'ఈ ప్రదేశం మన ప్రజల కథలతో సజీవంగా ఉంది' అని అల్గోల్ చెప్పారు.

సాంస్కృతిక సంరక్షణగా

నర్సమ్మ సౌండ్‌బోర్డ్‌ను కంట్రోల్ చేస్తూ, తన జీవితాంతం విత్తనాలను సంరక్షించిన గ్రామ పెద్ద రత్నమ్మ కంబాలపల్లి స్వరం వినిపించింది. ఆమె చాలా కాలం కిందట మరణించినప్పటికీ ఏండ్ల అనుభవం ద్వారా ఆమె పొందిన జ్ఞానం, ఆమె రికార్డ్ చేసిన మాటలలో జీవించే వుంది. వారసత్వ విత్తనాల సంరక్షణ, సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు మార్గనిర్దేశం చేస్తుంది. 'మనం విత్తనాన్ని కాపాడితే, మన భవిష్యత్తును కాపాడుకుంటాం' అని రత్నమ్మ తన చివరి రికార్డింగ్‌లో చెప్పింది.



స్టేషన్‌లోని అత్యంత ముఖ్యమైన విభాగాలలో ఒకటి వృద్ధ గ్రామస్తులు జానపద కథలను చెప్పడం, సాంప్రదాయ పాటలు పాడటం. ఈ ప్రసారాలు కేవలం వినోదం కంటే కూడా అవి ఒక రకమైన సాంస్కృతిక సంరక్షణగా చెప్పుకోవచ్చు.

సామాజిక మార్పుకు వేదికగా

రేడియో విన్నప్పుడు నా మూలాలతో అనుసంధానించబడినట్లు అనిపిస్తుంది. మన పూర్వీకుల గొంతు విన్నట్లుగా ఉంటుంది' అని 70 ఏండ్ల గ్రామస్థురాలు చంద్రమ్మ చెప్పారు. దాదాపు 40 గ్రామాలకు చేరుకునే సంఘం రేడియో సామాజిక మార్పుకు వేదికగా కూడా పనిచేస్తుంది. దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ మద్దతుతో నర్సమ్మ, అల్గోల్ కలిసి గృహ హింస వంటి అంశాలపై చర్చించడానికి న్యాయ నిపుణులను కూడా ఆహ్వానిస్తున్నారు. 'గతంలో కుటుంబ వివాదాలను భూస్వాములు పరిష్కరించుకునేవారు. వారు పితృస్వామ్య విశ్వాసాలను కలిగి ఉండేవారు. కానీ ఇప్పుడు మహిళలు తమ హక్కులను అర్థం చేసుకోవడంతో పాటు చట్టపరమైన సహాయం కోరుతున్నారు' అని అల్గోల్ చెప్పారు.



మార్పును తెచ్చాయి

ఒకప్పుడు మహిళల ఋతు స్రావం, రుతువిరతి గురించి మాట్లాడడం నిషిద్ధం. ఇప్పుడు మార్పును తెచ్చాయి. మహిళలకు అవసరమైన ఆరోగ్య చిట్కాలను కూడా వీరు అందిస్తున్నారు. సంఘం రేడియో తప్పిపోయిన పశువుల కోసం వెతుకుతున్న ప్రజలకు కేంద్రంగా కూడా మారింది. అయితే ఈ రేడియోను ప్రత్యేకంగా ఉంచేది ఏమిటంటే, మహిళలు తమ స్వరాల శక్తిని గుర్తించడంలో ఇది సహాయపడింది. సమ్మమ్మ అనే ఒక మహిళ విత్తన సంరక్షణపై తన సలహా ఎలా ప్రసారం చేయబడిందో, వందలాది మంది ఇతర రైతులను ఎలా చేరుకుందో వివరిస్తుంది. 'సంఘం రేడియోకు ముందు నేను పొలాల్లో ఒక మహిళను మాత్రమే. కానీ రేడియోలో ప్రసారం చేయబడిన నా ఆలోచనలు విన్నప్పుడు నా మాటలు ముఖ్యమైనవని నాకు అర్థమైంది' అంటారు ఆమె.



మొదట్లో గుర్తించలేదు

సమీప గ్రామాల నుండి ప్రతి వారం మహిళలు తమ పోరాటాల గురించి పంచుకోవడానికి, రాబోయే ప్రసారాలను చర్చించడానికి, స్టేషన్‌కు బలమైన మద్దతును పెంపొందించడానికి సమావేశమవుతారు. ఎన్ని విజయాలు ఉన్నప్పటికీ సంఘం రేడియోను స్థాపించే మార్గం సవాళ్లతో నిండి ఉంది. 'మేము అనుమతి పొందడానికి ఎన్నో ఏండ్లు కష్టపడ్డాం. అధికారులు మొదట్లో మమ్మల్ని గుర్తించలేదు. దాంతో ప్రతి అడుగులోనూ మమ్మల్ని మేము నిరూపించుకోవాల్సి వచ్చింది' అని అల్గోల్ గుర్తుచేసుకున్నారు. చివరకు 2008లో ప్రసారం చేయడానికి వారికి లైసెన్స్ మంజూరు చేయబడింది.



డిజిటలైజ్ చేయాలని

కార్యక్రమాలను టేప్‌లో మాత్రమే రికార్డ్ చేసి, గ్రామస్తుల సమావేశాలకు వాటిని ప్లే చేయగలిగారు. అయినప్పటికీ సంఘం రేడియోను సమాజం ఎంతగానో ఇష్టపడినప్పటికీ నర్సమ్మ, అల్గోల్ ఒకప్పుడు గ్రామీణ కమ్యూనికేషన్ గుండెచప్పుడు అయిన రేడియో వేగంగా కనుమరుగుకాబోతుందనే కలవరపెట్టే వాస్తవికతతో పోరాడుతున్నారు. 'యువ తరం స్మార్ట్‌ఫోన్‌లకు అతుక్కుపోయింది, వారిని మాతో నిమగ్నం చేయడం కష్టం' అని అల్గోల్ చెప్పారు. మారుతున్న మీడియా దృశ్యానికి అనుగుణంగా వారు క్రౌడ్ ఫండింగ్ డ్రైవ్‌ను ప్రారంభించారు. వారి ప్రసారాలను డిజిటలైజ్ చేయాలని, ఇంటర్నెట్‌లో వారి కంటెంట్‌ను అందుబాటులో ఉంచడం ద్వారా యువ, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రేక్షకులతో కనెక్ట్ కావాలని ఆశతో ఉన్నారు.

సజీవంగా ఉంచడానికి

దేశంలోని కొన్ని రేడియో స్టేషన్లు ఉపయోగించే ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్‌లను కూడా వారు అన్వేషిస్తున్నారు. వీటిని శ్రోతలు ప్రాథమిక ఫోన్‌ను ఉపయోగించి ట్యూన్ చేయడానికి నంబర్‌కు డయల్ చేయడానికి వీలు కల్పిస్తాయి. నగదు కొరత ఉన్న కమ్యూనిటీ రేడియో స్టేషన్‌కు ఇటువంటి డిజిటల్ అప్‌గ్రేడ్ ప్రతిష్టాత్మకమైనప్పటికీ, నిధులను పొందేందుకు వారు డీడీఎస్‌తో కలిసి కృషి చేస్తున్నారు. 'మేము దానిని సజీవంగా ఉంచడానికి పోరాడుతున్నాం' అని నర్సమ్మ చెప్పారు. మాచ్నూర్‌లో రోజు ముగియగానే గ్రామస్తులు నర్సమ్మ, అల్గోల్‌ల స్వరాలను ఆశిస్తూ రేడియోల చుట్టూ గుమిగూడతారు. ఈ రాత్రి కార్యక్రమం స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై చర్చ. ఇది చాలా మంది శ్రోతలకు దగ్గరగా ఉండే అంశం. ప్రసారం ప్రారంభమైనప్పుడు ఒక స్పష్టమైన అనుసంధాన భావన ఉంటుంది. ఈ చిన్న స్టేషన్ సమాచార వనరు కంటే ఎక్కువ అనే భావన ఆ సమాజంలో ఉంది. అంతేకాదు గ్రామీణ మహిళల స్వరాలను పట్టించుకునే ఆశా దీపంగా వెలుగుతోంది.

ఆ టారిఫ్ సమర్థనీయం కాదు



(మొదటిపేజీ తరువాయి)

ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందంపై దిసనాయకే తన ప్రసంగంలో స్పందిస్తూ 'యాభై మెగావాట్ల పవన విద్యుత్ కోసం టెండర్ ఇచ్చాము. యూనిట్ విద్యుదుత్పత్తికి 4.65 సెంట్ల డాలర్లు ఇస్తాము. 8.26 సెంట్ల డాలర్ల అధిక టారిఫ్‌తో ఒప్పందం కుదుర్చుకొని ప్రాజెక్టులు ఇవ్వడం సమర్థనీయం కాదు' అని అన్నారు. పరిశ్రమలు, ఎగుమతిదారులు, వినియోగదారులకు పోటీ ధరతో విద్యుత్‌ను అందించడానికి తక్కువ టారిఫ్‌తో కూడిన ఇంధన పెట్టుబడులను ఆహ్వానిస్తామని చెప్పారు. అంతేతప్ప కంపెనీని బట్టి, అది ఏ దేశానికి చెందినదనే దానిని బట్టి నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. ఇదిలావుండగా ప్రభుత్వం మారిన కారణంగా విద్యుత్ ప్రాజెక్టు నుండి అదానీ గ్రీన్ వైదొలగలేదని, గత విక్రమసింఘే ప్రభుత్వంతో కుదుర్చుకున్న అధిక టారిఫే దానికి కారణమని శ్రీలంక విదేశాంగ మంత్రి విజితా హెరత్ తెలిపారు. అయితే సమీక్ష జరుగుతున్న సమయంలోనే అదానీ గ్రూప్ ఈ నిర్ణయం తీసుకోవడం శ్రీలంక ప్రభుత్వానికి ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. 'ఇప్పటి వరకూ మేము ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రాజెక్ట్ నుండి వైదొలగాలన్నది అదానీ గ్రూప్ కంపెనీ నిర్ణయమే. దాని వెనుక కారణమేమిటో నాకు తెలీదు.

వాళ్లు కేవలం మా బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్‌కు ఈ-మెయిల్ పంపారు. దానిపై మేము ఇంకా చర్చించలేదు' అని ఆయన చెప్పారు. కాగా అదానీ గ్రూప్ కంపెనీ నిర్ణయం పారదర్శకతకు విజయమని శ్రీలంకకు చెందిన ప్రముఖ వాణిజ్య పత్రిక 'డెయిలీ ఫైనాన్షియల్ టైమ్స్' సోమవారం తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది.ఇదిలావుండగా మయన్మార్, ఉత్తర శ్రీలంకలోని పూనెర్యాన్‌లోని అదానీ పవన విద్యుత్ ప్రాజెక్టుకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతున్నాయని వార్తలు వస్తున్నాయి. మానవ హక్కులు, భూ హక్కులు, పర్యావరణ అంశాలకు సంబంధించి శ్రీలంక న్యాయస్థానాలు ఈ ఏడాదిలో విచారణ జరిపే అవకాశం ఉంది.

త్రిసభ్య బెంచ్‌కి ప్రార్థనా స్థలాల చట్టం కేసు

(మొదటిపేజీ తరువాయి)

బెంచ్ తెలిపింది. చట్టం చెల్లుబాటును ప్రశ్నిస్తూ అనేక కొత్త పిటిషన్లు దాఖలవుతుండడంతో న్యాయమూర్తులు సోమవారం ఉదయం అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తగా దాఖలైన పిటిషన్‌ను విచారించాలంటూ సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ కోరగా సాధ్యం కాదని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. 'కొత్తగా అనేక పిటిషన్లు దాఖలవుతుండడంతో మేము ఈ ఆదేశాలు జారీ చేయాల్సి వస్తోంది. నోటీసులు ఇవ్వని పెండింగ్ రిట్ పిటిషన్లను తిరస్కరిస్తున్నాము. మరో కారణం ఏదైనా ఉంటే దానిని చూపించి మళ్లీ ఐఏ (ఇంటర్‌వెన్షన్ అప్లికేషన్) దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వాటిలో కొత్త విషయం కానీ, చట్టపరమైన కొత్త అంశం కానీ ఉన్నప్పుడే అనుమతించడం జరుగుతుంది. పెండింగ్ పిటిషన్లలో అయా అంశాలు ఉండకూడదు' అని బెంచ్ తెలిపింది. గతంలో త్రిసభ్య బెంచ్ విచారించిన పెండింగ్ పిటిషన్లను తాము విచారించబోమని అంటూ తమది ద్విసభ్య బెంచ్ అని గుర్తు చేసింది. కొత్త కారణాలతో తాజాగా పిటిషన్లు దాఖలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, ఇప్పటికే కోర్టు ముందున్న పిటిషన్లతో పాటు వీటిని కూడా పరిష్కరించడం అసాధ్యంగా కన్పిస్తోందని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. రిట్ పిటిషన్ల దాఖలుకు గడువు అంటూ ఒకటుండాలని, ఏదో ఒక చోట వాటికి ముగింపు పలకాల్సి వస్తుందని తెలిపారు. పిటిషన్ల దాఖలుకు పరిమితి ఉంటుందని, ఇప్పటికే అనేక ఐఏ పిటిషన్లు దాఖలయ్యాయని, వాటిని తాము విచారించలేమని ఆయన తెలిపారు.

ఒరిజినల్ పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది వాదిస్తూ అత్యున్నత న్యాయస్థానం 2021 మార్చిలో నోటీసు జారీ చేసినప్పటికీ కేంద్రం ఇప్పటి వరకూ స్పందించలేదని చెప్పారు. దీనిపై న్యాయమూర్తులు స్పందిస్తూ ప్రతిసారీ ఏదో ఒక కొత్త అంశాన్ని లేవనెత్తుతున్నారని అన్నారు.

ఇంటర్ విద్యార్థినిపై అధ్యాపకుడి అసభ్య ప్రవర్తన

కాలేజీ ఎదుట తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన

నవతెలంగాణ-సిటీబ్యూరో/ కంటోన్మెంట్

విద్యాబుద్ధులు చెప్పి.. సత్ప్రవర్తనతో ఆదర్శంగా నిలవాల్సిన అధ్యాపకులు కొందరు దారి తప్పుతున్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులను తమ సొంత పిల్లలుగా చూసుకోవాల్సిన కొంతమంది గురువులు వారిపట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నారు. ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట.. ఏదో ఒక కళాశాల, పాఠశాలల్లో జరుగుతున్నా.. వాటిని బయటకు పొక్కకుండా ఈ కీచకులు జాగ్రత్త పడుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్ వెస్ట్ మారేడుపల్లిలోని ఓ కళాశాలలో జరగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ ఘటనలో విద్యాశాఖ(ఇంటర్) అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది సదరు అధ్యాపకుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

అసలేం జరిగింది..!

సికింద్రాబాద్ వెస్ట్ మారేడుపల్లిలోని ఓ కళాశాలలో సదరు అధ్యాపకుడు ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు.. ఇంటర్ వార్షిక పరీక్షల కోసం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారిని సన్నద్ధం చేస్తున్నారు. ప్రతిరోజూ గంటపాటు స్టడీ అవర్ పేరిట క్లాసులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం(15వ తేదీన) సాయంత్రం 4 గంటలకు స్టడీ అవర్ జరుగుతుండగా.. ఆ అధ్యాపకుడు సెకండియర్ సీఈసీ ఇంగ్లీష్ మీడియం చదువుతున్న బాలికతో అసభ్యంగా ప్రవర్తించినట్టు సమాచారం. ఈ విషయాన్ని విద్యార్థిని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లింది. ఆదివారం సెలవు కావడంతో సదరు బాలిక తల్లి, బంధువులు సోమవారం ఉదయం కాలేజీ ఎదుట ఆందోళన చేశారు. ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌లో ఉన్న ప్రిన్సిపాల్ విషయం తెలుసుకుని విద్యార్థిని పేరెంట్స్‌తో మాట్లాడి



లిఖితపూర్వక ఫిర్యాదు తీసుకున్నారు. సీసీ కెమెరాలు చెక్ చేసి.. ఏం జరిగిందో తెలుసుకుని తదుపరి చర్యలకు ఉపక్రమిస్తానని, ఇందుకు మరో 24గంటల పాటు సమయం ఇవ్వాలని ప్రిన్సిపాల్ చెప్పినట్టు తెలిసింది. దాంతో వారు వెనుతిరిగి వెళ్లిపోయారు. అయితే, ప్రిన్సిపాల్ సదరు అధ్యాపకుడినే వెనకేసుకు రావడంతో కుటుంబ సభ్యులు ఆగ్రహంగా ఉన్నారు. బాలిక పేరెంట్స్‌తో ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరుపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. సమస్య పెద్దది అవుతుండటంతో సదరు అధ్యాపకుడు ఒక కీలక అధికారిని కలిసి.. డబ్బులు ఇస్తానని, తనను ఇందులో నుంచి బయట పడేయాలని ప్రాథేయపడినట్టు సమాచారం. దీంతో సదరు అధికారి రంగంలోకి దిగి అన్నీ సెట్ చేయడంతోనే ప్రిన్సిపాల్, సిబ్బంది ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు పడుతున్నట్టు తెలిసింది.

ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు, మీడియా ప్రిన్సిపాల్‌ని ప్రశ్నించగా.. ఫిర్యాదు నిజమే అని చెబుతూ.. నిజనిజాలు నిర్ధారించుకున్న తర్వాతే విషయంపై మాట్లాడతానని వివరించారు. అయితే, గతంలోనూ ఆ అధ్యాపకుడు బాలికలపై అసభ్యంగా ప్రవర్తించారని సమాచారం. రాత్రి 8, 9 గంటల వరకు కూడా ఈ అధ్యాపకుడు కళాశాలలోనే ఉండేవారని, రాత్రిపూట పార్టీలు చేసుకుంటారని తెలిసింది. క్లాస్‌రూంలో ద్వంద్వ అర్థాలతో మాట్లాడుతూ అమ్మాయిలను ఇబ్బంది పెట్టే వాడని ఫిర్యాదులు ఉన్నాయి. బాలికలపై వేధింపులకు పాల్పడుతున్న అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని తెచ్చారు

(మొదటిపేజీ తరువాయి)

వేసి నివాళులర్పించారు. అనంతరం 71 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. ఆయనే తిరిగి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని చెప్పారు. మధుసూదనా చారి మాట్లా డుతూ స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలోనే దేశం మొత్తం మనవైపు చూసేలా తెలంగాణను తీర్చిదిద్దారని కొనియాడారు. కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని హరీశ్‌రావు అన్నారు. ఆయనకు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు ఆయన వెంట నడిచారని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో కేసీఆర్‌ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ జైత్రయాత్రనో.. కేసీఆర్ శవయాత్రనో అంటూ ఆమరణ దీక్షకు దిగి ఆరు దశాబ్దాల కలను సాకారం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం, రాజకీయ నేపథ్యాన్ని వివరించేలా ఏర్పాటు చేసిన ఫొటో, వీడియో ప్రదర్శన ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ఉద్యమం, పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించే వీడియోను నేతలు ఎంతో ఆసక్తితో తిలకించారు. కళాకారుల ఆటాపాట ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, మాజీ మంత్రులు మహమూద్‌అలీ, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ప్రవీణ్ కుమార్, కాలేరు వెంకటేష్, తెలంగాణ భవన్ ఇన్‌చార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ మాజీ చైర్మెన్లు, పార్టీ నాయకులు, అభిమానులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

భారత్ ఎగుమతులు డీలా

న్యూఢిల్లీ : వరుసగా మూడో మాసంలోనూ భారత ఎగుమతులు పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత ఉత్పత్తులు పోటీపడలేకపోవడం, డిమాండ్ సన్నగిల్లడంతో ఈ ఏడాది జనవరిలో ఎగుమతులు 2.38 శాతం క్షీణించి 37.32 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు మాత్రం 10.28 శాతం పెరిగి 59.42 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. దీంతో కొత్త ఏడాది తొలి మాసంలో భారత వాణిజ్య లోటు ఏకంగా 22.29 బిలియన్ డాలర్లకు ఎగిసిందని సోమవారం వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాలు వెల్లడించాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడం వల్ల వాణిజ్య లోటు ఏర్పాడుతుంది. ఇంతక్రితం 2024 డిసెంబర్‌లో 21.94 బిలియన్లుగా, జనవరిలో 16.55 బిలియన్లుగా వాణిజ్య లోటు చేసుకుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి 10 మాసాల్లో భారత వాణిజ్య లోటు 242.99 బిలియన్ డాలర్లకు చేరింది. "ప్రపంచంలో ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ.. వస్తు సేవల రంగాల్లో భారత ఎగుమతులు మెరుగ్గా ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్, ఫార్మా, రైస్, జెమ్స్ అండ్ జువెలరీ రంగాలు ఆరోగ్యకరమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వైరుధ్యాలు, సుంకాల ప్రతీకారం ఉన్నప్పటికీ భారత్ బాగానే ఉంది." అని వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ మీడియాతో అన్నారు. 2025-26లో భారత సరుకులు, సేవల ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను చేరొచ్చని బర్త్వాల్ పేర్కొన్నారు. 2023-24లో 778 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. గడిచిన జనవరిలో బంగారం దిగుమతులు 2.68 బిలియన్ డాలర్లకు పెరిగాయి. గతేడాది ఇదే నెలలో 1.9 బిలియన్ల విలువ చేసే బంగారం దిగుమతయ్యింది. 2024 డిసెంబర్‌లో ఏకంగా 4.7 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతి జరిగింది. ఇదే సమయంలో చమురు దిగుమతులు 15.27 బిలియన్లుగా ఉండగా.. గడిచిన నెలలో 13.43 బిలియన్లకు తగ్గాయి.

నిరుద్యోగం.. అధిక ధరలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రతిపాదించిన సాంఘిక సంక్షేమ పథకం. దీని కింద పౌరులందరూ బేషరతు నగదు బదిలీ రూపంలో కనీస ఆదాయాన్ని పొందుతారు. కాగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు బడా వ్యాపారులకే అనుకూలంగా ఉన్నాయని సర్వే తేల్చి చెప్పింది. 2014 నుండి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల ద్వారా బడా వ్యాపార సంస్థలే ప్రయోజనం పొందుతున్నాయని 51 శాతం మంది తెలిపారు. ప్రభుత్వ విధానాల ద్వారా వేతన జీవులు లబ్ది పొందుతున్నారని కేవలం 9 శాతం మంది చెప్పగా దినసరి కార్మికులకు ప్రయోజనం చేకూరుతోందని 6 శాతం మంది అన్నారు. రాబోయే ఆరు నెలల కాలంలో తమ కుటుంబ ఆదాయం లేదా జీతం తగ్గిపోవడమో, ఇలాగే ఉండడమో జరుగుతుందని మరో ప్రశ్నకు జవాబుగా 65 శాతం మంది చెప్పారు. ఈ ఏడాది తమ జీతాలు పెరగవచ్చునని 27 శాతం మంది మాత్రం ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇతర ఏ ప్రభుత్వంతో పోల్చినా మోడీ సర్కార్ ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఎక్కువగానే దుర్వినియోగం చేసిందని 45 శాతం మంది కుండబద్దలు కొట్టారు. 42 శాతం మంది ఈ అభిప్రాయంతో విభేదించారు. అమెరికా కోర్టు ముడుపుల ఆరోపణలు నమోదు చేసిన నేపథ్యంలో మోడీ ప్రభుత్వం వివాదాస్పద అదానీ గ్రూపును వెనకేసుకొస్తోందా అని ప్రశ్నించగా 49 శాతం మంది అవునని, 33 శాతం మంది కాదని బదులిచ్చారు. భారత వ్యతిరేక కార్యకలాపాల కోసం కాంగ్రెస్ పార్టీ జార్జ్ సొరోస్ నుండి నిధులు తీసుకున్నదని బీజేపీ చేసిన ఆరోపణలను 47 శాతం మంది తోసిపుచ్చారు. అధికార పార్టీ వాదనలో వాస్తవం ఉన్నదని 38 శాతం మంది 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో తెలిపారు.

2061 నాటికి భారత్ జనాభా 170 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

చైనా జనాభాలో భారీ ఎత్తున తగ్గుదల నమోదవుతుందని పేర్కొంది. ప్రస్తుతం చైనా జనాభా 141 కోట్లని, 2054 నాటికి 121 కోట్లకు తగ్గుతుందని తెలిపింది. 2100 నాటికి అది 63.3 కోట్లకు పడిపోతుందని అంచనా వేసింది. అదే విధంగా జపాన్, రష్యాలోనూ జనాభా వేగంగా దిగొస్తుందని వెల్లడించింది. తాజా నివేదిక అంచనా ప్రకారం 2024-54 మధ్య చైనా జనాభా 20 కోట్లు, జపాన్ జనాభా 2 కోట్లు, రష్యా జనాభా కోటి తగ్గనుంది.

సంతాన సాఫల్యత రేటు పడిపోవడమే కారణం

2024లో 820 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా 2080ల్లో గరిష్టానికి చేరుతుందని ఐరాస నివేదిక అంచనా వేసింది. వచ్చే 50-60 ఏండ్లలో ప్రపంచ జనాభా 1030 కోట్ల వద్ద గరిష్టానికి చేరుకుని అక్కడి నుంచి దిగొస్తూ ఈ శతాబ్దం చివరకు 1020 కోట్లకు తగ్గుతుందని తెలిపింది. సంతాన సాఫల్యత రేటు గణనీయంగా పడిపోవడమే జనాభా తగ్గడానికి కారణమని ఐరాస నివేదిక వివరించింది. చైనాలో సగటున ఒక్కో మహిళ తమ జీవితకాలంలో ఒకరికి మాత్రమే జన్మనిస్తున్నట్టు తెలిపింది. సంతాన సాఫల్యత రేటు 2.1 ఉండాలని, అప్పుడే ప్రస్తుత జనాభా అలాగే కొన సాగుతుందని ఐరాసలో జనాభా విభాగాధిపతి జాన్ విల్మోత్ తెలిపారు. 1.8 లేదా 1.5 కంటే తక్కువకు చేరితే జనాభా గణనీయంగా పడిపోతుందని పేర్కొన్నారు. చైనా సహా మరికొన్ని దేశాల్లో ప్రస్తుతం అదే జరుగుతోందని వివరించారు.

భూ ప్రకంపనలు

(మొదటిపేజీ తరువాయి)

సంభవించింది. ఢిల్లీ నోయిడా, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్ పరిసర ప్రాంతాలలో 4.0 తీవ్రతతో భూమి కంపించింది. ఆ తర్వాత ఉదయం 8.02 గంటల ప్రాంతంలో బీహార్‌లో ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.0గా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. ఆ వెంటనే ఉదయం 8.15 గంటల ప్రాంతంలో ఒడిశాలోని పూరి జిల్లాలో 4.7 తీవ్రతతో భూమి కంపించింది. ఈ మూడు రాష్ట్రాల్లో కొన్ని సెకన్ల పాటు వరుస భూ ప్రకంపనలతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఆ సమయంలో భారీ శబ్దం కూడా వినిపించినట్టు కొందరు స్థానికులు చెబుతున్నారు. అపార్ట్‌మెంట్లు, విద్యుత్ స్తంభాలు ఊగిపోయాయని పేర్కొన్నారు. ఈ ఘటనలపై ప్రధాని మోడీ స్పందించారు. ఢిల్లీలో మరోసారి భూ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రతా చర్యలు పాటించాలని కోరారు.

భారత్ రాలేదని!

స్టేడియంలో జాతీయ జెండా పెట్టని పీసీబీ

లాహోర్ : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతూనే ఉంది. భద్రతా కారణాల రీత్యా పాక్‌లో అడుగుపెట్టేందుకు భారత్ నిరాకరించగా.. చాంపియన్స్ ట్రోఫీకి హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నారు. చాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియా పాకిస్థాన్‌కు రావటం లేదని అక్కడి స్టేడియాల్లో భారత జాతీయ జెండాను ఎగురవేయలేదు. బుధవారం నుంచి చాంపియన్స్ ట్రోఫీ షురూ కానుండగా.. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో టోర్నీలో పోటీపడుతున్న జట్ల జాతీయ జెండాలను ఎగురవేశారు. ఇందులో భారత మువ్వెన్నల జెండా లేదు. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా పీసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. 'చాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌కు భారత జట్టు రావటం లేదు. కరాచీ, రావల్పిండి, లాహోర్ స్టేడియాల్లో పాకిస్థాన్‌లో ఆడుతున్న జట్ల జెండాలను మాత్రమే ఉంచాం. బంగ్లాదేశ్ తొలి మ్యాచ్ దుబాయ్‌లో భారత్‌తో ఆడనుంది. ఆ జట్టు పాక్‌లో ఇంకా అడుగుపెట్టలేదు. అందుకే ఆ జట్టు జాతీయ జెండాను సైతం స్టేడియంలో పెట్టలేదు.



ఇందులో ఎటువంటి వివాదం లేదు' అని పీసీబీ వర్గాలు తెలిపాయి.



కొత్త పిచ్‌లపైనే భారత్ మ్యాచులు!

దుబాయ్ : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ మ్యాచులు దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరుగనున్నాయి. ఇటీవల దుబాయ్ వేదికగా ఐఎల్‌టీ20 లీగ్ ముగిసింది. ఐఎల్‌టీ20లో 15 మ్యాచులు దుబాయ్ స్టేడియంలో జరిగాయి. భారత్ గ్రూప్ దశలో మూడు, ఫైనల్స్‌కు చేరుకుంటే మరో రెండు మ్యాచులు దుబాయ్‌లోనే ఆడాల్సి ఉంది. దుబాయ్ స్టేడియంలో పది పిచ్‌లు ఉండగా.. వాటిని ఐఎల్‌టీ20 సమయంలో వాడినట్టు తెలుస్తోంది. దీంతో భారత మ్యాచులను కొత్త పిచ్‌లపై వాడాలనే డిమాండ్ టీమ్ మేనేజ్‌మెంట్ వ్యక్తం చేసినట్టు సమాచారం.

రెండు కొత్త పిచ్‌లు : దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో పది మ్యాచ్ పిచ్‌లు ఉండగా.. అందులో ఎనిమిది మాత్రమే ఐఎల్‌టీ20 సమయంలో వాడినట్టు గ్రౌండ్ వర్గాలు తెలిపాయి. ముందుస్తు సూచనల మేరకు రెండు పిచ్‌లను ఉద్దేశపూర్వకంగానే వినియోగించలేదు. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్, 23న పాకిస్థాన్, మార్చి 2న న్యూజిలాండ్‌తో భారత్ గ్రూప్ దశ మ్యాచులు ఆడనుంది. తొలి రెండు మ్యాచులకు కొత్త పిచ్‌లను వినియోగించి.. న్యూజిలాండ్‌తో మ్యాచ్ సమయానికి వాడిన పిచ్‌లను సరికొత్తగా సిద్ధం చేసేందుకు మైదాన సిబ్బంది ప్రణాళికలు రచించినట్టు సమాచారం. ఇదే విషయాన్ని స్టేడియం నిర్వాహకులు ఐసీసీ, భారత టీమ్ మేనేజ్‌మెంట్‌కు తెలియజేసినట్టు తెలుస్తోంది.

చాంపియన్స్ ట్రోఫీ కళ తప్పనుందా?

- మెగా ఈవెంట్‌కు స్టార్ క్రికెటర్లు దూరం
- ఎనిమిది జట్లకూ గాయాల బెడద



ప్రపంచకప్ తర్వాత ఐసీసీ ఈవెంట్లలో అత్యంత ప్రతిష్టాత్మక టోర్నమెంట్ చాంపియన్స్ ట్రోఫీ. ప్రపంచ మేటి ఎనిమిది జట్లు మాత్రమే పోటీపడే ఈ మెగా టోర్నమెంట్ బుధవారం నుంచి షురూ కానుంది. రసవత్తర చాంపియన్స్ ట్రోఫీ వేటలో ఎనిమిది జట్లకూ గాయాల సెగ తగిలింది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ సహా అన్ని జట్లు కీలక ఆటగాళ్ల సేవలను కోల్పోయాయి. పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా లేకుండానే టీమ్ ఇండియా బరిలో నిలువగా.. తొలి ప్రాధాన్య పేస్ బౌలర్లు లేకుండానే కంగారూలు ఆడనున్నారు. ప్రత్యేకించి బంతితో స్టార్ క్రికెటర్లు దూరమవగా చాంపియన్స్ ట్రోఫీ కళ తప్పనుందా అనే అనుమానం వ్యక్తమవుతోంది.



నవతెలంగాణ క్రీడావిభాగం

సమవుజ్జీలు తలపడితేనే సమరం రక్తికడుతుంది. ఉత్తమ బౌలర్‌ను ఎదుర్కొన్నప్పుడే ఉత్తమ బ్యాటర్ నైపుణ్యాలను చూడగలం. ఏ రెండు జట్లు పోటీపడినా.. కచ్చితంగా ఇటువంటి ముఖాముఖి సవాళ్లు అభిమానుల్లో ఆసక్తి రేపటంతో పాటు ఆటను మరింత ఉత్కంఠభరితంగా మారుస్తాయి. ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీ బుధవారం ఆరంభం కానుండగా.. ఈ తరహా సమవుజ్జీల సమరం ఆశించిన స్థాయిలో ఉండవనే అంచనాలు ఉన్నాయి. చాంపియన్స్ ట్రోఫీ వేటలో అగ్ర జట్లు కీలక బౌలర్ల సేవలను కోల్పోయాయి. అన్ని జట్లు బౌలింగ్ బలం కంటే బ్యాటింగ్ బలంతోనే పైచేయి సాధించాలనే ప్రణాళికతో కనిపిస్తున్నాయి.

బూమ్‌బూమ్ లేకుండానే

భారత జట్టు విజయంలో అత్యంత కీలక పాత్ర జస్‌ప్రీత్ బుమ్రా పోషిస్తాడు. అతడి చేతిలో బంతి ఉండగా టీమ్ ఇండియా ఎప్పుడూ గెలుపు వేటలో ముందంజలోనే నిలుస్తోంది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆఖరు టెస్టులో వెన్నునొప్పికి గురైన బుమ్రా.. మైదానానికి దూరం అయ్యాడు. ఐదు వారాల విశ్రాంతి అనంతరం సైతం బుమ్రా ఫిట్‌నెస్ సాధించలేదు. దీంతో చాంపియన్స్ ట్రోఫీ జట్టు నుంచి తప్పుకున్నాడు. బుమ్రా గాయంతో పేస్ దళపతి సేవలు లేకుండానే భారత్ దుబాయ్‌కి చేరుకుంది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై సైతం భారీ అంచనాలు ఉన్నాయి. నేరుగా చాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు సాధించిన యశస్వి.. విజయంలో ఎక్స్ ఫ్యాక్టర్‌గా నిలుస్తాడని అనుకున్నారు. కానీ నాగ్‌పూర్ వన్డేలో శ్రేయస్ అయ్యర్ మెరుపులు యశస్వి చోటును గల్లంతు చేశాయి. ధనాధన్ ఓపెనింగ్ హిట్టర్ పక్కనపెట్టి భారత్ చాంపియన్స్ ట్రోఫీ వేటకు సిద్ధమైంది.





పేస్ విభాగం ఖాళీ

ఆస్ట్రేలియా తొలి ప్రాధాన్య పేసర్లు అందరూ టోర్నీకి దూరమయ్యారు. కెప్టెన్ పాట్ కమిన్స్, జోశ్ హాజిల్‌వుడ్‌లు గాయాలతో ఇబ్బంది పడుతున్నారు. ఆశించిన సమయానికి ఈ ఇద్దరూ కోలుకోలేదు. మిచెల్ స్టార్క్ వ్యక్తిగత కారణాలతో తప్పుకోగా.. మార్కస్ స్టోయినిస్ వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. మిచెల్ స్టార్క్ వెన్నునొప్పితో తప్పుకున్నాడు. ప్రాథమికంగా ఎంపిక చేసిన జట్టులో ఏకంగా ఐదుగురు క్రికెటర్లు దూరం కావటంతో.. ఆసీస్ సెలక్షన్ కమిటీ మరో ఐదుగురు ఆటగాళ్లను పాకిస్థాన్‌కు పంపించింది.

కివీస్‌కు అనూహ్యంగా

చాంపియన్స్ ట్రోఫీ సన్నాహక సిరీస్ న్యూజిలాండ్‌కు కష్టాలు తీసుకొచ్చింది. ముక్కోణపు సిరీస్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా రచిన్ రవీంద్ర నుదుటికి బంతి బలంగా తగిలింది. భీకర ఫామ్‌లో ఉన్న రచిన్ రవీంద్ర పాక్ పిచ్‌లపై కివీస్‌కు ఎక్స్ ఫ్యాక్టర్. గాయంతో ఇబ్బంది పడుతున్న లాకీ ఫెర్గుసన్, బెన్ సీయర్స్‌లతో పాటు రచిన్ రవీంద్ర సైతం చాంపియన్స్ ట్రోఫీకి దూరం అయ్యాడు.

ఆతిథ్య పాకిస్థాన్‌కు సైతం గాయాల బెడద తప్పలేదు. పేసర్ హారీశ్ రవూఫ్ ఫిట్‌నెస్ కోసం ఆ జట్టు వైద్య బృందం శాయశక్తులా కష్టపడుతోంది. దక్షిణాఫ్రికా జట్టులో ఎన్రిచ్ నోకియా గాయంతో గత ఏడాది డిసెంబర్ నుంచి ఆటకు దూరమయ్యాడు. ఫిట్‌నెస్ సాధిస్తాడనే అంచనాతో ఎంపిక చేసినా.. సాధ్యపడలేదు. యువ పేసర్ గెరాల్డ్ కోయేట్జిని నోకియా స్థానంలో జట్టులోకి ఎంచుకోగా అతడూ గాయం బారిన పడ్డాడు. ఇంగ్లాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ జాకబ్ బెతెల్ భారత పర్యటనలో గాయం బారిన పడి చాంపియన్స్ ట్రోఫీ జట్టు నుంచి తప్పుకున్నాడు. అఫ్గనిస్థాన్ ఆటగాళ్లలో ఏఎం ఘజాన్‌ఫర్ గాయంతో దూరమయ్యాడు. బంగ్లాదేశ్‌ను సైతం గాయాలు వెంబడించినా.. ప్రాథమికంగా ఎంపిక చేసిన జట్టులో ఎవరూ దూరం కాలేదు.

చాంపియన్స్ ట్రోఫీ వేటలో నిలిచిన జట్లు

గ్రూప్-ఏ :	గ్రూప్-బి :
భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్	అఫ్గనిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా

విదర్భ 308/5

ముంబయితో రంజీ సెమీస్



నాగ్‌పూర్ : మహారాష్ట్ర జట్లు విదర్భ, ముంబయి రంజీ ట్రోఫీ సెమీఫైనల్ రసవత్తరంగా మొదలైంది. తొలి రోజు ఆటలో విదర్భ 308 పరుగులు చేయగా.. ముంబయి ఐదు వికెట్లు పడగొట్టింది. టాస్ నెగ్గిన విదర్భ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ ధ్రువ్ శోరె (74, 109 బంతుల్లో 9 ఫోర్లు), మిడిల్ ఆర్డర్‌లో డానిశ్ మాలెవార్ (79, 157 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు సాధించారు. కరుణ్ నాయర్ (45), యశ్ రాథోడ్ (47 నాటౌట్) రాణించారు. 88 ఓవర్లలో 5 వికెట్లకు విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులు చేసింది. ముంబయి బౌలర్లలో శివం దూబె (2/35), శామ్స్ ములాని (2/44) రెండేసి వికెట్లు పడగొట్టారు. ముంబయి తరపున అజింక్య రహానె, సూర్యకుమార్ యాదవ్, శివం దూబె, శార్దుల్ ఠాకూర్ ఆడుతున్నారు.


అహ్మదాబాద్‌లో జరుగుతున్న కేరళ, గుజరాత్ రంజీ సెమీఫైనల్ నత్తనడకన సాగుతుంది. తొలి రోజు ఆటలో కేరళ 2.31 రన్‌రేట్‌తో పరుగులు చేయగా.. గుజరాత్ 4 వికెట్లు కూల్చింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 89 ఓవర్లలో 206 పరుగులు చేసింది. సచిన్ బేబి (69 నాటౌట్, 193 బంతుల్లో 8 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీతో మెరిశాడు. అక్షయ్ (30), రోహన్ (30), వరుణ్ (10), జలజ్ సక్సేనా (30) మంచి ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేదు. మహ్మద్ అజహరుద్దీన్ (30 నాటౌట్), సచిన్ బేబి క్రీజులో నిలిచారు. గుజరాత్ బౌలర్లలో జడేజా, అర్జాన్, రవి బిష్ణోయ్‌లు వికెట్లు పడగొట్టారు.

ప్రాక్టీస్ ప్రాక్టీస్..

రెండోరోజు రోహిత్‌సేన సాధన



దుబాయ్ : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముంగిట టీమ్ ఇండియా వరుసగా రెండో రోజు ముమ్మర సాధన చేసింది. తొలిసారి భారత్ ప్రయాణం అనంతరం విశ్రాంతి రోజు లేకుండా నేరుగా ప్రాక్టీస్ మొదలెట్టడం ఇదే ప్రథమం. ఆదివారం దుబాయ్‌లో ఐసీసీ అకాడమీలో సాధన షురూ చేసిన రోహిత్‌సేన.. సోమవారం అదే జోరు కొనసాగించింది. ఫీల్డింగ్, క్యాచింగ్ ప్రాక్టీస్‌తో మొదలెట్టి.. నెట్స్‌లో దూకుడుగా బ్యాటింగ్, బౌలింగ్ సాధన సాగించారు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ సహా వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్ సాధన చేశారు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు నెట్స్‌లోనూ దూకుడుగా ఆడారు. రానున్న రెండు రోజుల్లో మ్యాచ్ సిమ్యులేషన్ ప్రాక్టీస్ సైతం చేసే అవకాశం కనిపిస్తోంది. అర్షదీప్ సింగ్, మహ్మద్ షమి బౌలింగ్ సాధన చేసినా.. పెద్దగా శ్రమ తీసుకోలేదు. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు బంతిని టర్న్ చేసేందుకు ప్రయత్నించారు.



శివకార్తికేయన్

'మదరాసి'గా శివకార్తికేయన్

శివకార్తికేయన్, ఎ.ఆర్.మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మదరాసి'. ఇటీవల 'అమరన్'తో శివకార్తికేయన్ తన కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను సొంతం చేసుకున్నారు. కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో ఉన్న దర్శకుడు మురుగదాస్ ఈ సంవత్సరం రెండు మేజర్ ఫిలిమ్స్ అందించబోతున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది.

సోమవారం శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్టైనర్ నుండి యాక్షన్-ప్యాక్డ్ గ్లింప్స్‌తో ఈ చిత్ర టైటిల్ 'మదరాసి'ని రివీల్ చేశారు మేకర్స్. శివకార్తికేయన్ పూర్తిగా పవర్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. ఈ గ్లింప్స్ సినిమాలోని ఇతర కీలక పాత్రలను కూడా పరిచయం చేసింది.

టైటిల్ గ్లింప్స్‌లో సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్ హై-క్లాస్ విజువల్స్ ఆకట్టుకున్నాయి. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ తన ఎలక్ట్రిఫైయింగ్ స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశాడు. తన ఇంటన్సీవ్ నెరేటివ్ గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్‌తో ఆకట్టుకునే ఎఆర్ మురుగదాస్ ఈ సినిమాతో సరికొత్త ఎగ్జైటింగ్ యాక్షన్-ప్యాక్డ్ కథను చూపించబోతున్నారని గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది.

హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు ఇది మొదటి బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ కాగా, విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ కొరియోగ్రఫీని కెవిన్ మాస్టర్, దిలీప్ మాస్టర్ పర్యవేక్షిస్తారు.




'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' పెద్ద హిట్ ఖాయం

- దర్శకుడు హరీష్ శంకర్

ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో 'లవ్ టుడే' వంటి బ్లాక్ బస్టర్ వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఇదే కాంబోలో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. కల్పాతి ఎస్.అఘోరం, కల్పాతి ఎస్.గణేష్, కల్పాతి ఎస్.సురేష్ నిర్మించారు. 'ఓరి దేవుడా' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఈనెల 21న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు డైరెక్టర్ హరీష్ శంకర్, సాయి రాజేష్, కిషోర్ తిరుమల తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ, 'తెలుగులో ప్రదీప్ రంగనాథన్ అద్భుతంగా మాట్లాడారు. ఒకసారి హీరోని మనం సొంతం చేసుకుంటే.. ఆ హీరో ఏం చేసినా మనకు చాలా నచ్చేస్తుంది. ఇప్పుడు ప్రదీప్ అలాంటి ఇమేజ్‌ను ఇక్కడ సొంతం చేసుకున్నారు. అశ్వత్ మారిముత్తు అద్భుతమైన దర్శకుడు. ట్రైలర్ కట్ చూస్తేనే ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందనిపిస్తోంది. తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ ఓ బ్రాండ్. ఈ సినిమాకు తెలుగు డైలాగ్స్ బాగా రాశారు' అని తెలిపారు. "లవ్ టుడే' టైంలో ఇక్కడకు వచ్చినప్పుడు అందరికీ మాట ఇచ్చా. నెక్స్ట్ టైం ఇక్కడకు వచ్చినప్పుడు తెలుగులోనే మాట్లాడతా అని చెప్పా. అందుకే ఇప్పుడు తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నాను. మాటిస్తే చేస్తామా? లేదా? అన్న దానికంటే.. అసలు ప్రయత్నించామా? లేదా? అన్నదే ముఖ్యం. అదే మా డ్రాగన్ చిత్రం. ఓ మామూలు అబ్బాయి.. జీవితంలో ముందుకు వెళ్లాలని చేసే ప్రయత్నమే మా డ్రాగన్. ప్రతీ ఒక్కరం ఏదో ఒకటి సాధించాలని ప్రయత్నిస్తూనే ఉంటారు. అలా ప్రయత్నించే ప్రతీ ఒక్కరి గుండెల్లో ఈ సినిమా నిలిచిపోతుంది. మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న మైత్రికి థాంక్స్. మైత్రి బ్యానర్లో సినిమా చేస్తుండటం ఆనందంగా ఉంది' అని హీరో ప్రదీప్ రంగనాథన్ చెప్పారు.



నాగ చైతన్య

రూ.100 కోట్ల క్లబ్‌లోకి 'తండేల్'

నాగ చైతన్య నటించిన తాజా చిత్రం 'తండేల్'. ఈచిత్రం విశేష ప్రేక్షకాదరణతో బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధించింది. రూ.100 కోట్ల క్లబ్‌లోకి ప్రవేశించిన నాగచైతన్య మొదటి చిత్రంగా నిలిచింది. చందూ మొండేటి దర్శకత్వంతో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా నాగ చైతన్యకు బిగ్గెస్ట్ హిట్.

ఫిబ్రవరి వంటి ఆఫ్-సీజన్‌లో విడుదలైనప్పటికీ ఆదివారాలు తప్ప, పెద్ద సెలవులు లేనప్పటికీ, ఈ చిత్రం ఫుట్ ఫాల్స్ అద్భుతంగా ఉన్నాయి. అలాగే ఈ చిత్రం హెచ్‌డి వెర్షన్ విడుదలైన మొదటి రోజే లీక్ అయినప్పుడు పైరసీ ఆందోళనలు పెద్ద ఎత్తున తలెత్తాయి. అయితే అలాంటి అవాంతరాలని కూడా దాటుకొని వందకోట్ల క్లబ్‌లో చేరడం మామూలు విషయం కాదు.

'తండేల్' ఇప్పుడు బిగ్ మైల్ స్టోన్‌ని దాటింది. సెకండ్ వీక్ ముగియకముందే ఓవర్సీస్ ఎర్నింగ్‌లో 1 మిలియన్ దాటింది. ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకు పైగా వసూలు సాధించింది. ఈ చిత్రం డొమెస్టిక్ మార్కెట్లో అద్భుతంగా రాణించడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల్లోని డిస్ట్రిబ్యూటర్స్‌కు లాభదాయకమైన వెంచర్‌గా నిలిచింది. ఇప్పటికే బ్రేక్ ఈవెన్ అయి లాభాలు తెచ్చిపెట్టింది. నాగ చైతన్య ఈ ప్రాజెక్ట్ కోసం అహర్నిశలు కష్టపడ్డారు. పాత్ర కోసం కంప్లీట్‌గా ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు.

ఈ చిత్ర విజయం అక్కినేని అభిమానులకు గొప్ప ఆనందాన్ని తెచ్చిపెట్టింది. తమ అభిమాన హీరో ఈ అద్భుతమైన విజయాన్ని సాధించడం చూసి వారు సంతోషిస్తున్నారు.

నిర్మాత బన్నీవాసు ఈ సినిమా వందకోట్ల క్లబ్‌లో చేరుందని ముందే నమ్మకంగా చెప్పారు. చెప్పినట్లే సినిమా వందకోట్ల క్లబ్‌లో చేరింది. చిత్ర సమర్పకుడు అల్లు అరవింద్ మొదటి నుంచి ఈ సినిమా బిగ్గెస్ట్ హిట్ అవుతుందని చెప్పారు. ఆ మాటని ప్రేక్షకులు కూడా ప్రూవ్ చేశారు. గీతా ఆర్ట్స్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ హిట్‌గా ఈ సినిమా నిలిచింది.

అలాగే అదిరిపోయే బుకింగ్స్‌తో బుక్‌మైషోలో ఈ సినిమా ట్రెండింగ్‌లో ఉంది' అని చిత్రయూనిట్ తెలిపింది.

నవచిత్రం

'మజాకా' రిలీజ్‌కి రెడీ



రీతు వర్మ, సందీప్ కిషన్

సందీప్ కిషన్ నటిస్తున్న నూతన చిత్రం 'మజాకా'. త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. దీనికి బాలాజీ గుత్తా సహ నిర్మాత. రీతు వర్మ హీరోయిన్. 'మన్మథుడు' ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శివరాత్రి కానుకగా ఈనెల 26న థియేటర్లలో గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానుంది.

ఈ సందర్భంగా మేకర్స్ క్రియేటివ్ ప్రమోషన్స్‌తో ఆడియన్స్‌ని అలరించారు. షూటింగ్‌ని లైవ్ ద్వారా ప్రేక్షకులకు చూపించారు. ఓ సినిమా షూటింగ్‌ని లైవ్‌లో ఇవ్వడం ఇదే తొలిసారి. లైవ్ షూటింగ్ ద్వారా సినీ ప్రేక్షకులు సరికొత్త అనుభూతిని అందించారు మేకర్స్.

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ,'మేము క్రియేటివ్‌గా ప్రమోషన్స్ చేయాలని భావించాం. ఇది ఫస్ట్ ఎవర్ లైవ్ షూట్ ప్రెస్ మీట్ అని చెబుతుంటే నాకు చాలా సర్‌ప్రైజ్‌గా అనిపించింది. చాలా కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇది. వన్ మంత్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేస్తున్నాం. ఈనెల 26న పెద్ద హిట్ కొడుతున్నామనే నమ్మకం ఉంది' అని అన్నారు.

'ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాం. మా డైరెక్టర్, ప్రొడ్యూసర్, రైటర్, టీం అంతా చాలా సపోర్ట్ చేశారు. సాంగ్స్‌ని ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేస్తారు. థియేటర్స్‌లో మా సినిమాని చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అని హీరోయిన్ రీతువర్మ చెప్పారు. దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, 'మజాకాలో ఇది సెకండ్ మాస్ సాంగ్. మూడు రోజుల క్రితం భారీ సెట్‌లో ఓ సాంగ్ చిత్రీకరించాం. సందీప్ కిషన్, రీతూ వర్మ బాగా చేశారు. దాదాపు డెబ్బైమంది డ్యాన్సర్స్‌తో భారీ సెట్స్‌లో శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో సాంగ్ అద్భుతంగా షూట్ చేశాం. ఇప్పుడు కంప్లీట్ అవుట్ డోర్‌లో చేస్తున్న 'రావులమ్మ..' ఇంకో మాస్ సాంగ్. ఫుల్ ఫోక్ సాంగ్. థియేటర్స్‌లో దద్దరిల్లిపోతుంది. ఈసారి మళ్ళీ సీట్లు లేస్తాయి. ఇది ఫిక్స్. సినిమా రీరికార్డింగ్ చూసేశాను. ఎక్స్‌లెంట్‌గా ఉంది' అని అన్నారు. నిర్మాతలు అనిల్ సుంకర, రాజేష్ దండా మాట్లాడుతూ,'ఇది ఫస్ట్ టైం ఎవర్ లైవ్ షూట్. అన్ని ఎలిమెంట్స్ అద్భుతంగా కుదిరిన సినిమా ఇది. ఈసారి మళ్ళీ బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం' అని తెలిపారు.



భారీ బడ్జెట్‌తో 'హే చికితా'

అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి బ్యానర్ల పై ఎస్.అశోక ఆర్ఎస్‌యస్, 'గరుడవేగ' అంజి కలిసి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న చిత్రం 'హే చికితా'. కథ, కథనం, దర్శకత్వంతో నూతన దర్శకుడుగా ధన్‌రాజ్ లెక్కల పరిచయం అవుతున్నారు. ఈ చిత్రంలో 'వైఫ్ ఆఫ్' ఫేమ్ అభినవ్ మణికంఠ, దివిజ ప్రభాకర్, తన్మయి హీరో, హీరోయిన్లగా నటిస్తుండగా, 30 ఇయర్ పృథ్వీ రాజ్, డైరెక్టర్ దేవి ప్రసాద్, ప్రభాకర్, డైరెక్టర్ వీర శంకర్, బలగం సుజాత, సాయి నాయుడు, అశోక్ వర్ధన్, నేత, సాయి కౌశిక్, క్రాంతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇతర ముఖ్యమైన పాత్రలో మై విలేజ్ షో అంజి మామ, గంగవ్వ, రాజశేఖర్ నటిస్తున్నారు.

ఈ మూవీ టైటిల్‌ని డైరెక్టర్ అజయ్ భూపతి లాంచ్ చేశారు. అనుసూయ భరద్వాజ్, సాయి రాజేష్, వశిష్ఠ ఎన్ సింహ సోషల్ మీడియా వేదికగా రివీల్ చేశారు. అందరికీ వాలెంటైన్స్ డే విషెష్ తెలుపుతూ ఈ చిత్రం షూటింగ్‌ను ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రాలోని పలు అద్భుతమైన లొకేషన్స్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకోనుంది.

'ఇదొక భిన్న కాన్సెప్ట్ ఉన్న చిత్రం. కథలోని కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా తెరకెక్కించబోతున్నాం. ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని ఆశిస్తున్నాం' అని మేకర్స్ అన్నారు.

ఈ చిత్రానికి నిర్మాతలు: ఎస్.అశోక ఆర్ఎస్‌యస్, 'గరుడవేగ' అంజి, రచన, దర్శకత్వం: ధన్‌రాజ్ లెక్కల, మ్యూజిక్: చరణ్ అర్జున్, డీవోపీ: 'గరుడవేగ' అంజి, ఎడిటర్: మధు, ఎగ్జిక్యూటీవ్ ప్రొడ్యూసర్: రవిందర్ బెక్కం.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

లాభాల స్వీకరణ కోసమే ఎఫ్ఐఐల విక్రయం

మంత్రి నిర్మలా సీతారామన్



ముంబయి : విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ)లు లాభాల స్వీకరణ కోసమే భారత ఈక్విటీలను విక్రయిస్తున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టిన వారికి మెరుగైన ప్రతిఫలం అందుతోందని సోమవారం ఆమె ముంబయిలో మీడియాతో అన్నారు. భారత్‌లో పెట్టుబడులకు మెరుగైన రాబడులు ఇచ్చే వాతావరణం ఉందన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న ఒడుదొడు కుల్లో ఎఫ్ఐఐల విక్రయం కూడా ఒక్కటని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికాకు చెందిన ఎఫ్ఐఐలు తిరిగి వారి దేశానికి వెళ్లిపోతున్నాయన్నారు. ధరలను స్థిరంగా ఉంచేందుకు సరఫరాకు సంబంధించిన చర్యలను ప్రభుత్వం చేపడుతోందని మంత్రి సీతారామన్ పేర్కొన్నారు. డిమాండ్‌కు సంబంధించి ఆర్బీఐ నిర్ణయాలు తీసుకుంటోందన్నారు.

ఎట్టకేలకు మార్కెట్లకు ఉపశమనం

ముంబయి : వరుసగా ఎనిమిది సెషన్లలో నష్టాలు చవి చూసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు ఎట్టకేలకు స్వల్ప ఉపశమనం లభించింది. సోమవారం రోజంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్న సూచీలు తుదకు స్వల్ప లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 57 పాయింట్ల లాభంతో 75,997కు చేరింది. ఇంట్రాడేలో 75,294.76 కనిష్టాన్ని తాకింది.

ఎన్ఎస్ఈ నిఫ్టీ 30 పాయింట్ల లాభంతో 22,959 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు అధిక నష్టాలు చవి చూసిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

భారీ విస్తరణపై మాజిల్లానిక్ క్లౌడ్ దృష్టి

'కార్గో మాక్స్' డ్రోన్ ఆవిష్కరణ

విదేశీ వ్యాపారాలపై కన్ను

ఆ సంస్థ గ్లోబల్ సీఈఓ జోసెఫ్ సుధీర్ తుమ్మ



నవతెలంగాణ- హైదరాబాద్

టెక్నాలజీ కంపెనీ మాజిల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ఇ-సర్వైలెన్స్, స్కానలిటిక్స్, వీడియో అనలిటిక్స్, డీప్‌టెక్ సొల్యూషన్స్ సహా డ్రోన్ టెక్నాలజీలో భారీ విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్టు తెలిపింది. ఇందుకోసం దీర్ఘకాలిక వృద్ధి కోసం ఏఐలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని నిర్దేశించుకున్నట్టు వెల్లడించింది. కొత్తగా దేశీయంగా 200కిలోల సరుకును మోసకెళ్లగలిగే కార్గో డ్రోన్‌ను ఆవిష్కరించినట్లు మాజిల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ఎండీ, గ్లోబల్ సీఈఓ జోసెఫ్ సుధీర్ తుమ్మ తెలిపారు. తమ స్కాన్‌డ్రోన్ కంపెనీ ఈ అత్యంత శక్తివంతమైన కార్గోమ్యాక్స్ 200 కెహెచ్‌సీఈ సైన్యం అవసరాలను కూడా తీర్చనుందని.. ఇప్పటికే భారత సైన్యంతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఆయన వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుధీర్ తుమ్మ మాట్లాడుతూ.. ముఖ్యంగా ఏఐ ఆధారిత ఉత్పత్తులపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. అధునాతన డ్రోన్ టెక్నాలజీలో అగ్రగామిగా తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడంతో పాటుగా అమెరికా, యూరప్, ఆసియా మార్కెట్లకు కార్యకలాపాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

వచ్చే కొద్ది నెలల్లో రూ.200 కోట్లతో కొత్త కంపెనీని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో ఉన్నామన్నారు. 2025-26కు గాను స్వాధీనాల కోసం రూ.400-500 కోట్ల నిధులు వ్యయం చేయనున్నామన్నారు. ప్రస్తుతం తమ గ్రూపులోని ఐదు సంస్థల్లో 1600 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని అన్నారు. 2027 నాటికి సిబ్బంది సంఖ్యను 5వేల సంఖ్యకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. ఆ సంస్థ సిఎఫ్ఒ సంజయ్ చౌవన్ మాట్లాడుతూ.. 2024 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 15 శాతం వృద్ధితో రూ.151 కోట్ల రెవెన్యూ.. 30 శాతం వృద్ధితో రూ.29.2 కోట్ల నికర లాభాలను సాధించామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో రెవెన్యూలో 50 శాతం వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏరియల్ లాజిస్టిక్స్‌కి సంబంధించి డ్రోన్స్ రంగంలో ఉన్న అపార అవకాశాలను అందిపుచ్చుకుంటామని స్కాన్‌డ్రోన్ సీఈఓ అర్జున్ నాయక్ తెలిపారు.

ఢిల్లీలో పెరిగిన ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ : నిన్న మొన్నటివరకు ఢిల్లీని చలి వణికించింది. ప్రస్తుతం దేశ రాజధానిలో చలితీవ్రత తగ్గి.. ఉష్ణోగ్రతలు పెరిగాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. నేడు ఢిల్లీలో 26.57 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బహుశా రేపటి (మంగళవారం)కి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపు ఢిల్లీలో 30.19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇదిలా ఉండగా మరోవైపు ఢిల్లీలో గాలి నాణ్యతలు పేలవంగా నమోదయ్యాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. ఈరోజు ఢిల్లీలో ఎక్యూఐ స్థాయి 304వద్ద నమోదైందని.. పూర్ కేటగిరీలో వర్గీకరించినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. గాలి నాణ్యతలు పేలవంగా ఉండడంతో ఇప్పటికీ ముఖ్యంగా చిన్నారులు, ఢిల్లీ ప్రజలు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తమిళనాడు పేరు కూడా లేదు : ఉదయనిధి స్టాలిన్

చెన్నై : బిజెపి నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడుపై హిందీని బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తోందని డీఎంకె నేత, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మాకు నిధులు కేటాయించలేదు. బడ్జెట్‌లో తమిళనాడు పేరు కూడా లేదు. తుఫాను విపత్తు సంభవించిన తర్వాత తమిళనాడుకి సహాయ నిధిని విడుదల చేయమని కేంద్రాన్ని అడిగాము. ఇప్పటివరకు కేంద్రం ఆ నిధుల్ని విడుదల చేయలేదు. కేవలం ఎస్‌డిఆర్ఎఫ్ నిధులను మాత్రమే విడుదల చేశారు. కేంద్రం చూపుతున్న ఇలాంటి పక్షపాత వైఖరిని తమిళనాడు ప్రజలు గమనిస్తున్నారు. కచ్చితంగా సమయం వచ్చినప్పుడు వారు సమాధానం చెబుతారు.' అని ఆయన అన్నారు. అంతకుముందు విద్య రాష్ట్ర జాబితాలో ఉండేది. ఇప్పుడు ఉమ్మడి జాబితాలో ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వం హిందీని బలవంతంగా తమిళనాడుపై రుద్దేందుకు ప్రయత్నిస్తోంది.

రామోజీ అడ్డుగోడలు కూల్చుతాం..!

ఫిల్మ్ సిటీలోని పేదల భూముల్లో గుడిసెలు వేస్తాం

రామోజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఇంటి జాగాలను పేదలకు అప్పగించాలి : సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- కలెక్టరేట్ ఎదుట బాధితులతో కలిసి ధర్నా, వినతి
- మంగళవారం చర్చలు జరుపుతామని కలెక్టర్ హామీ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రామోజీ ఫిల్మ్ సిటీలో పేదల ఇంటి జాగాలను కబ్జా పెట్టి అడ్డుగోడలు కట్టారని, వాటిని కూల్చి ఆ జాగాల్లో పేదలతో గుడిసెలు వేయిస్తామని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటి జాగాలకు సర్టిఫికెట్లు ఉన్నా వాటికి నోచుకోని బాధితులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్, పోల్కంపల్లి, నాగన్‌పల్లి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 'ప్రభుత్వం తమకు న్యాయం చేయాలి.. ఎన్నో ఏండ్లుగా ఇంటి జాగాలు లేక.. ఇబ్బందులు పడుతున్నాం.. ఆనాడు ప్రభుత్వం సర్టిఫికెట్లు ఇచ్చిన జాగాలను తమకు ఇప్పించాలి.. తమ భూములను కబ్జా పెట్టిన రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి' అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తేల్చి చెప్పారు.

ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. పేదల ఇంటి జాగాల కోసం కేటాయించిన భూములను రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యం కబ్జా పెట్టి, పేదలకు దక్కకుండా అడ్డుకుంటోందన్నారు. దీనిపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామోజీ యాజమాన్యం రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ప్రోద్బలంతో ప్రభుత్వ భూములను యథేచ్ఛగా ఆక్రమించుకుని సొమ్ము చేసుకుంటుందన్నారు. ఇదే క్రమంలో 2007లో ఆనాటి ప్రభుత్వం ఇంటి జాగాలు లేని నిరుపేద కుటుంబాలకు ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 189లో 12ఎకరాలు, 203లో 8 ఎకరాల 4 గుంటల భూమిని నాగన్‌పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాలకు చెందిన 675 మంది పేదలకు ఇచ్చిందని తెలిపారు. ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున ఇంటి స్థలం పట్టాలు ఇచ్చిందని గుర్తు చేశారు. దీనికి లేఅవుట్, నక్ష ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి లబ్దిదారులను నమ్మించి. అప్పుడున్న అధికారులు కొంతమంది లబ్దిదారుల నుంచి ఇంటి పట్టాలను కూడా తీసుకున్నారని తెలిపారు. కానీ ఇప్పటివరకు ఏమీ ఇవ్వలేదన్నారు. దాంతో 17 ఏండ్లుగా సీపీఐ(ఎం) పేదల పక్షాన పోరాడుతోందన్నారు. 2022లో ఇదే కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాతో.. రామోజీ యాజమాన్యం స్పందించి ప్రభుత్వంతో చర్చలు జరిపిందని తెలిపారు. ఈ చర్చల్లో.. సర్వే నెంబర్ 189, 203ల్లో భూమిని తమకు కేటాయిస్తే.. పేదలకు మరో ప్రాంతంలో భూములు కొనుగోలు చేసి ఇచ్చేందుకు ప్రభుత్వానికి డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. రామోజీ యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు వెంటనే లబ్దిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారని గుర్తు చేశారు. కానీ నేటి వరకు అలాంటి ప్రయత్నాలు ఏమీ జరలేదని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే లబ్దిదారులకు కేటాయించిన సర్వే నెంబర్లలోనే ఇంటి స్థలాలు ఇచ్చి.. ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన కలెక్టర్ మంగళవారం రామోజీ యాజమాన్యాన్ని పిలిపించి ఆర్డీవో సమక్షంలో లబ్దిదారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పంది జగన్, మండల కమిటీ సభ్యులు, బాధిత లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో!

ఐఏఎస్‌లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా?

కొందరు మంత్రులు ప్రతి పనికీ 15శాతం కమీషన్ తీసుకుంటుర్రు : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ముఖ్యమంత్రి స్థాయిలోనే రేవంత్‌రెడ్డి ఒక్క తప్పు చేయాలని అంటే.. ఐఏఎస్‌లు మూడు తప్పులు చేస్తున్నారని, రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో.. ఊడుతుందో? చూడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కొందరు మంత్రులు ప్రతి పనికీ 15శాతం కమీషన్ దండుకుంటున్నారని ఆరోపించారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కరీంనగర్‌లోని కొండా సత్య లక్ష్మీ గార్డెన్‌లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల బీజేపీ మండలాధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడారు. 'ఇయాళ పేపర్ల చూసిన. సివిల్ సర్వెంట్ల పనితీరు బాగోలేదు. ఒక్క తప్పు చేయాలని చెబితే.. 3 తప్పులు చేస్తున్నారు. ఏసీ రూంలను వదిలి బయటకు రావడం లేదు' అని సీఎం మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ 'మీరే ఒక్క తప్పు చేయాలని అంటే.. వాళ్లు 3 తప్పులు చేయకుండా ఎట్లా ఉంటారు?' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందన్నారు. కొందరు మంత్రులు సొంత దుకాణాలు ఓపెన్ చేసి ప్రతి పనికీ 15 శాతం చొప్పున కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాకీల కాంగ్రెస్ సర్కార్‌ను బండకేసి బాదాలన్నారు. 'ముస్లింలను బీసీల్లో కలిపి అన్యాయం చేస్తున్నారు. కొందరు క్రైస్తవులు ఎస్సీ సర్టిఫికేట్లు తీసుకుంటూ ఎస్సీలకు నష్టం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా బీసీ, ఎస్సీ సంఘాలేం చేస్తున్నాయి?' అని ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీలు రఘునందన్‌రావు, జి.నగేశ్, ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పాయల శంకర్, పాల్వాయి హరీశ్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్ పాల్గొన్నారు.



ఆసరా కోసం ఆరాటం

- ఎంపీడీవో కార్యాలయంలో ఓ అనాథ మహిళ పడిగాపులు
- అక్కున చేర్చుకున్న అంగన్‌వాడీ ఉద్యోగులు
- వికలాంగుల సర్టిఫికెట్ ఉన్నా పింఛన్ రాని వైనం
- సఖీ కేంద్రానికి తరలింపు
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఘటన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి (ఇబ్రహీంపట్నం)

ఆసరా కోసం ఎదురుచూస్తున్న ఓ అనాథ మహిళను అంగన్‌వాడీ ఉద్యోగులు అక్కున చేర్చుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓ మహిళ తనకు పింఛన్ కావాలని, ట్రై సైకిల్ ఇప్పించాలని అధికారులను వేడుకున్నా ఫలితం లేదు. దాంతో అంగన్‌వాడీలు ఆమెతో మాట్లాడి.. ఆ మహిళ అనాథగా గుర్తించారు. ఆమెను సీడీపీవో కార్యాలయానికి తీసుకెళ్లి.. అనంతరం సఖి కేంద్రానికి తరలించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఓ మహిళ.. ఎంపీడీఓ కార్యాలయానికి సోమవారం ఉదయం వచ్చింది. అక్కడున్న సిబ్బంది ఏం కావాలని ఆమెను ప్రశ్నించగా.. తనది పోచారం గ్రామమని.. తనకు ట్రై సైకిల్ కావాలని, ఆసరా పింఛన్ ఇప్పించాలని, ఎంపీడీవోను కలిసేందుకు వచ్చానని సమాధానం ఇచ్చింది.

ఎంపీడీవో ఇంకా రాలేదని, వచ్చిన తర్వాత కల్పిస్తామని సిబ్బంది చెప్పడంతో కార్యాలయ ఆవరణలోనే వేచి ఉంది. కానీ ఎంపీడీఓ సమయానికి రాకపోవడంతో అక్కడే కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోను కలవాలని సూచించారు. దాంతో ఆమె ప్రజావాణికి వెళ్ళింది. అక్కడ ఆర్డీవో అనంతరెడ్డి ఆమెను తన సమస్య ఏమిటని ప్రశ్నించగా... ఆమె నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దాంతో సిబ్బందిని పిలిపించిన ఆర్డీవో సదరు మహిళ సమస్య కనుక్కోవాలని సూచించారు. జూనియర్ అసిస్టెంట్ కృష్ణ తన సెక్షన్‌కు ఆమెను తీసుకెళ్లి వివరాలు కనుకునే ప్రయత్నం చేయగా.. పొంతనలేని సమాధానం ఇచ్చింది. తనది ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామం అని ఒకసారి చెప్పగా.. మరోసారి మహబూబ్‌నగర్ జిల్లా అని చెప్పింది. అయితే ఆమె వద్ద ఉన్న ఆధార్, ఇతర సర్టిఫికెట్లను పరిశీలించే ప్రయత్నం చేశారు. అయితే ఆమెకు 43 శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ఉంది. తుర్కయాంజల్ అడ్రస్ పేరుతో ఆధార్ కార్డు ఉంది. ఆమె సరైన సమాధానం చెప్పకపోవడంతో కృష్ణ లిఖితపూర్వకంగా ఆసరా పింఛన్ కోసం దరఖాస్తు రాయించుకొని సంతకం తీసుకున్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ ఉద్యోగులు వెంటనే ఆ మహిళ దగ్గరకు వచ్చి ఆమె కచ్చితమైన వివరాలు కనుక్కున్నారు. తాను అనాథనని, తనకు ఎవరూ లేరని.. ఎక్కడ బతకాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని, వచ్చిరాని మాటలతో సమాధానం చెప్పింది. ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహించి, అనంతరం వనస్థలిపురంలోని సఖీ కేంద్రానికి తరలించి, పునరావాసం కల్పించి.. తన ఆరోగ్యాన్ని మెరుగుపడేలా చేస్తామని ఐసీడీఎస్ ఉద్యోగులు సరళ, పల్లవి 'నవతెలంగాణ'తో చెప్పారు.

అంతకుముందు ఆమె ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళింది. తనది పోచారం గ్రామం అని చెప్పడంతో అక్కడి సిబ్బంది ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లాలని చెప్పారు. అయితే తన చిన్నతనంలోనే శరీరం కాలిపోవడంతో కొంత మతిస్థిమితం కోల్పోయినట్టుగా అనుమానిస్తున్నారు. ఆమెకు వైద్యం అందిస్తే ఆరోగ్యం మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని ఉద్యోగులు తెలిపారు.

కేసీఆర్ పాలనలోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారు

- కాంగ్రెస్ 14 నెలల పాలనలో నరకం చూస్తున్నారు
- బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- ఎర్రవల్లిలో ఆయూష్ హెూమానికి హాజరు



నవతెలంగాణ-మర్కుక్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కేసీఆర్ పాలనలోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 14 నెలల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ నరకం చూస్తున్నారని తెలిపారు. బీసీ కుల గణన దృష్టి మరల్చడానికి కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కల చర్చను పక్కదోవ పట్టించడానికి మోడీ బీసీనా కాదా అన్న చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 71వ జన్మదినాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలో గ్రామపెద్దలు, యువకులు ఆయూష్ హెూమం, సుదర్శన యాగాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై హెూమంలో పాల్గొన్నారు. అంతకుముందు పాములపర్తి వద్ద బీఆర్ఎస్ శ్రేణులు కవితకు ఘన స్వాగతం పలికారు.

అక్కడినుంచి వరదరాజపూర్‌లోని పురాతన ఆలయ వరదరాజుల స్వామిని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, లిక్కర్ కేసులో త్వరగా విడుదలై రావాలని ఎర్రవల్లి గ్రామస్తులు గతంలో వరదరాజుల స్వామికి ముడుపు కట్టారు. సోమవారం ఆలయానికి చేరుకున్న ఆమె.. ముడుపు విప్పి ఎర్రవల్లిలోని హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాహుల్ గాంధీది ఏ మతమని కేంద్ర మంత్రి బండి సంజయ్.. మోడీ బీసీనా కాదా అని రేవంత్‌రెడ్డి అనడం అర్థరహితమన్నారు. వీళ్ల వాళ్లను, వాళ్ల వీళ్లను తిడుతూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండోసారి నిర్వహించే బీసీల జనాభాను సరిగ్గా లెక్కబెట్టాలన్నదే తమ డిమాండ్ అని అన్నారు.

బీసీ కులగణనకు సంబంధించి అసెంబ్లీలో బిల్లు పెట్టాలని, వెంటనే బీజేపీ కేంద్రంలో దాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఇవి చేయకుండా మోడీ, రాహుల్ కులమతాల గురించి ప్రజలని ఎందుకు రెచ్చగొడుతున్నారని ప్రశ్నించారు. కుల గణన పేరుతో బీసీ బిడ్డలను మోసం చేయొద్దని కాంగ్రెస్, బీజేపీలను హెచ్చరిస్తుంచారు. సీఎం రేవంత్‌రెడ్డి వంకర టింకర మాటలు మాట్లాడి ప్రజలను ఆగం చేస్తున్నారని, ఏ ఒక్క అంశానికి, సమస్యకు ఇప్పటి వరకు పరిష్కారం చూపలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో బతుకులు ఆగమవుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కేసీఆర్‌ను తలవని రోజులేదని, ప్రతి ఒక్కరూ ఆయన జన్మదినం సందర్భంగా పూజలు చేస్తున్నారని, ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే కేసీఆర్‌ను ప్రజలు ఆరాధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో పెరుగుతున్న బాల కార్మికులు



విజయవాడ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి పదేళ్లు గడిచినా ఏపీకి ఇప్పటికీ శాశ్వత రాజధాని లేదు. ప్రభుత్వాలు మారుతున్నా.. ప్రజల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు రాలేదు. ఇంకా ఇంకా ఆర్థికంగా వెనకబడిపోతున్నారు. ఉపాధి లేక వలసలు పోతున్నారు. వాస్తవ పరిస్థితి ఇది కాగా, ప్రపంచంలోనూ, దేశంలోనూ ఏపీని నెంబర్ వన్ చేస్తామని పాలకులు మాత్రం వాగ్దానాల మీద వాగ్దానాలిస్తున్నారు. అయితే ఏపీలో అభివృద్ధి సంగతి పక్కనపెడితే.. పేదరికం విపరీతంగా పెరుగుతోంది. దీంతో బాల కార్మికులు పెరుగుతున్నారు. ఏయేటికాడు వేల సంఖ్యలో బాల కార్మికులు పెరుగుతున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ లెక్కలే చెబుతున్నాయి.

తాజాగా మహిళా శిశుసంక్షేమ శాఖ తెలిపిన లెక్కల ప్రకారం... 2020-2024 మధ్య 7,069 మంది బాల కార్మికుల్ని గుర్తించి.. వారు చేసే పని నుంచి అధికారులు విముక్తి కలిగించారు. ఒక్క 2024లోనే అత్యధికంగా 2,245 మంది చిన్నారులను పని చెర నుంచి రక్షించినట్లు లెక్కలు చెబుతున్నాయి. 2020లో 671, 2021లో 1,028, 2022లో 1,229, 2023లో 1,895 మందిని రక్షించడం జరిగింది. ఇక జిల్లావారీగా చూస్తే.. 2024లో చిత్తూరులో అత్యధిక బాల కార్మికులున్నారు. ఈ జిల్లాలో 258 మంది బాల కార్మికులను గుర్తించి వారు చేస్తున్న పని నుంచి విముక్తి కలిగించారు. ఆ తర్వాత నెల్లూరు 237, విజయనగరం 226, శ్రీకాకుళం 214, ఎన్టీఆర్ జిలాలో 200 మంది బాల కార్మికుల్ని రక్షించారు. కాగా, అనకాపల్లిలో అయితే ఒకరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆరుగురు, పార్వతీపురం జిల్లాలో తొమ్మిది మంది బాల కార్మికుల్ని గుర్తించారు. అయితే, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఒక్కరు కూడా కార్మికులు లేకపోవడం విశేషం.

14 ఏళ్లలోపు చిన్నారులు బాల కార్మికులుగా మారడానికి ప్రధాన కారణం పేదరికమే. కుటుంబానికి సరైన ఆదాయం లేకపోవడం వల్ల చిన్నారులు పనికెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎయుటిడి (అసోసియేషన్ ఫర్ అర్బన్ అండ్ ట్రైబల్ డెవలప్‌మెంట్) కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు.

బాల కార్మిక చట్టం..

బాల కార్మిక చట్టం (1986) సవరణ 2016ను ఉల్లంఘించిన వారిని జరిమానా విధించడంతో పాటు జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉంది. బాలకార్మిక ఊబి నుంచి రక్షించబడిన చిన్నారులకు పునరావాసం కల్పించడంతో పాటు విద్యను అందించాలని కూడా ఈ చట్టం పేర్కొంది. ఈ చట్ట ప్రకారం... మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు చిన్నారులను కుటుంబాలకు గానీ, వారికంటూ ప్రత్యేక ఎన్‌జీవోల్లోనూ పునరావాసం కల్పించడం చేశారు. గతేడాదిలో రక్షించిన 2,246 మంది చిన్నారుల్లో 677 మందికి అధికారులు పునరావాసం కల్పించారు. 1,569 మంది చిన్నారులను వారి కుటుంబాలకు అప్పగించారు. విద్యాశాఖతో సంప్రదింపులు జరిపి, ఈ చిన్నారులకు విద్యను అందించే ప్రయత్నం చేస్తున్నామని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ జి. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

డోజ్ నివేదికను తిరస్కరించిన మాజీ ఎన్నికల కమిషనర్ ఖురైషీ



న్యూఢిల్లీ : భారత్ ఎన్నికల్లో అమెరికా జోక్యం ఉంది. ఈ వార్తలకు బలపడేలా భారత్‌లో ఓటింగ్ పెంచేందుకు ఉద్దేశించిన నిధులను నిలిపివేస్తున్నట్లు అమెరికాకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసెన్సీ (డోజ్) శనివారం సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. అమెరికా వివిధ దేశాలకు, సంస్థలకు అందిస్తున్న 486 మిలియన్ డాలర్లలో భారత్‌కు 21 మిలియన్ డాలర్లను కోత విధిస్తున్నట్లు ఈ డోజ్ నివేదిక తెలిపింది. తాజాగా ఆదివారం ఈ డోజ్ నివేదికను మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్.వై ఖురేషీ తిరస్కరించారు. అమెరికా ఏజెన్సీ చెప్పింది వాస్తవం కాదని, ఆ నివేదిక ఆయన తోసిపుచ్చారు. 'వాస్తవానికి నేను చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఉన్న సమయంలో 2012లో ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్ (ఐఎఫ్ఇఎస్) అవగాహన ఒప్పందం కుదిరింది. ఇతర ఏజెన్సీలు, ఎన్నికల నిర్వహణ సంస్థలు ఇసిఐ శిక్షణను కోరుకునే దేశాలకు శిక్షణను సులభతరం చేయడానికి ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐఐడిఇఎం) ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఆర్థిక విషయాలకు సంబంధించి ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోలేదు. ఈ ఒప్పందంలో ఫైనాన్స్‌కు ఆస్కారం లేదు' అని ఆయన స్పష్టం చేశారు.